

ఆంధ్రసచిత్రవార
పత్రిక



18-6-65
౨౦ పైసలు


పద్మశ్రీ వారి
సమ్మోహనాస్త్రం
ప్రేమించి చూడు
నిర్మాత వి. వెంకటేశ్వర్లు • దర్శకుడు పి. పుల్లయ్య
మాటలు• ముళ్ళపూడి వెంకటరమణ
ప్రేమించి చూడు పిల్లా
పెళ్లాడుతాను మళ్లా
N.V.K.R.



జాగ్రత్తగా చూచి
మరీ నడవండి
'ఎవరెడి' టార్చిని
తప్పక వాడండి
ఎవరెడి
1890—1965
EVEREADY
EVEREADY
EVEREADY
ఎవరెడి
టార్చిలు • బ్యాటరీలు • బల్బులు • మ్యాంటిల్సు
UNION CARBIDE


నేడే చూడండి!
విజయరాజ్ ఫిలిమ్స్ సమర్పించు
ముగ్గురమ్మాయిలు మూడు హత్యలు
నిర్మాత: జె.యం.కృష్ణంరాజు ... దర్శకత్వం యోగానంద్
పాటలు: ఆరుద్ర .. మాటలు: మహారథి .. సంగీతం: కె.వి.మహదేవన్, పామర్తి
ఆంధ్ర: ప్రీమియర్ సీడెడ్, నైజాం: నావో

మనలో మాట

పోయినవారం ప్రకటించినట్లే, ఈవారం (మధ్య పేజీలలో) శ్రీమతి యద్దనపూడి సులోచనారాణిగారి కథ వేశాము. ఇది మామూలు కథ అన్నిటికంటె చాలా పెద్దదని వేరే చెప్పనక్కరలేదు, అందువల్లనే, మార్ల్విన్ సీరుద్దీన్, రీటా హేవర్త్ ఆత్మకథ యీ సంచికలో చోటును సంపాదించుకోలేకపోయాయి.

* * *

రెండవ సీరియల్‌ను కూడా వెంటనే ప్రారంభించాలని ఎప్పటికప్పుడు అనుకొంటూనే వున్నాము. కాని వీలుదొరకటంలేదు. కొత్త సీరియల్ ఒక రచయిత్రిదని పోయినవారమే వ్రాశాము. ఇదే పేజీలో కనిపించే ప్రకటనలో కొన్ని వివరాలున్నాయి.

* * *

ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించాలనే ఆశ మానవునికి చాలా రోజులనుంచీ వున్నది. ఆ వివరాలను తెలిపే వ్యాసం ఒకటి 7 వ పేజీలో చూడవచ్చును.

* * *

తెలుగు రచయితలంతా మొన్ననే తిరుపతిలో మూడు, నాలుగు రోజులపాటు సభలు జరిపారు. ఇందుకు సంబంధించిన వ్యాసం ఒకటి సిద్ధంగావున్నా స్థలాభావంవల్ల వచ్చే వారానికి వాయిదా వెయ్యక తప్పలేదు.

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

ప్రకాశనం : 18—6—'65
విశ్వావసునామ సం॥ జ్యేష్ఠ మాస బహుళ నవమి
సంపుటము : 57 సంచిక , 42

స్థాపితము
1908

*

ముఖ్య సంపాదకులు :
శివలెంక శంభుప్రసాద్

*

సంపాదకులు :
శివలెంక రాధాకృష్ణ

*

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీధి, మద్రాసు-1

చందా వివరాలు

ఇండియా రూ. 15.60. ఇతర దేశాలు ఓడమీద (Sea, Mail) రూ. 28.60. విమానం ద్వారా (Air Mail) బ్రిటన్, జర్మనీ ఇతర యూరోప్, ఆఫ్రికా దేశాలు: రూ. 120.00. అమెరికా రూ. 176.80. ఆస్ట్రేలియా రూ. 148.20.

విడి ప్రతి 30 పై.
సంవత్సర చందా 15.60 పై.
6 మాసాల చందా 7.80 పై.

విషయానుక్రమణిక

ముఖచిత్రం : 'అంతస్తులు'లో అక్కినేని నాగేశ్వరరావు

ఉత్తరాలు

ముఖచిత్రం

4—6—65 తేదీ ఆంధ్రసచిత్రవారపత్రిక ముఖచిత్రం సావిత్రి చాల అందంగా ఉంది.

గుండుమళ్ల వెంకటరామారావు. (శ్రీకాకుళం)

కథలు

ఒక్కొక్క కథ చదువుతుంటే ఏం జరుగుతుందో, ఏం జరుగుతుందో అనే సస్పెన్స్‌లో పడిపోతాం. ఒక్కొక్క కథ చదువుతుంటే ఇది బహుశా ఈ విధంగా జరుగవచ్చుననే ఒక ఊహ, అభిప్రాయం కలుగుతాయి. అదే విధంగా నేను 28—5—65 ఆంధ్రసచిత్ర వారపత్రికలోని శ్రీ పి. యస్. నారాయణగారు వ్రాసిన 'నాకీ జీవితం చాలు' అనే కథను చదువుతుంటే శేషగిరి హృదయం బహుశా విశాలమైనది కావచ్చునని, ఫిట్సుతో బాధపడుతున్న భార్యగా స్వీకరించిన తరువాత భారతిని ఆప్యాయంగా చూస్తాడేమోనని ఊహించాను కాని స్వార్థంకోసం ఒకరి జీవితాన్నే నాశనము చేద్దామనే ఆలోచన. అత్యధిక విద్యావంతుడైన శేషగిరి కలిగిందంటే నాకు ఆశ్చర్యమే అనిపించింది ఆశ్చర్యానికి కారణం నా ఊహకు ఏమాత్రం స్థానంలేక పోవటమే! అట్లాంటి వారు ఉండరనికాదు తప్పకుండా ఉంటారు. అందులోనూ, ఈరోజుల్లో!

కథ చాల సహజంగా ఉంది. వ్రాసిన శ్రీ నారాయణ గార్కి అటువంటి కథను ప్రచురించిన మీకు నా ధన్యవాదములు.

బి. రాధాకృష్ణమూర్తి (బెంగుళూరు)

* * *

4—6—65 తేదీ వారపత్రికలో "దయుఖరీదు" అన్న కథానిక బాగుంది. రచయిత మిక్కిలి ప్రశంసనీయంగా కథా గమనాన్ని సాగించి తమ ధ్యేయాన్ని చక్కగా తెలిపారు. దయానిధి వంటి రాతి హృదయములు ఈ ప్రపంచంలో ఉంటారు. కాని దయ ఖరీదు మూడు పైసలు అని నిరూపించుకున్న దయానిధి నిజంగా తన పేరును సార్థకం చేసుకోలేకపోయాడు. అందుకే పేరులో మహాత్మ్యం లేదు. హృదయం ఉంటే అది రాణిస్తుంది. ఏది ఏమైనా చక్కని వర్ణనలతో హృదయానికి హత్తుకున్నట్లు రచించారు. పి యస్. మూర్తి (నవర్‌పేట్)

* * *

28—5—65 పత్రికలోని "నాకీ జీవితం చాలు" కథ చాలా బాగుంది. మొదటి నుండి ఆఖరు వరకూ కూడా చాలా సస్పెన్స్‌తో నడిచింది కథ చదువుతున్నంత సేపూ నాకు ఎంతో బాధనిపించింది కథపూర్తయే సరికి హృదయం బరువెక్కిపోయింది.

సాఫల్యం (పెద్దకథ) చాలాచాలాబాగుంది ముగింపు మేము అనుకోని విధంగా చాలా గొప్పగా ఉంది భూపతి గార్కి హార్టీ థాంక్స్.

యన్ రమ (అనకాపల్లి)

* * *

విశాఖగారి "తెల్ల గులాబి" నా కెంతో నచ్చింది

షేక్ అన్వర్ బాష (ఏరాల)

* * *

ఒకనాడు విజయనగర నివాసి అయిన రంగధామ్ గారు పత్రికలో ఈమధ్య వ్రాసిన "ఇంటిలోని పోరు" కథ చదువుతున్నంత సేపూ, చదివిన తరువాత విజయనగరంలో జరిగిన కొన్ని సంఘటనలు జ్ఞప్తికి వచ్చాయి.

రంగధామ్‌గారి రచనారీతి నాకు నచ్చకపోయినా వారి కథలలో ఉండే వాస్తవికత ప్రతీ పాఠకుణ్ణీ ఆకర్షిస్తాయనటంలో సందేహంలేదు.

'యస్వీఆర్ ద్వారం' (విజయనగరం)

సీరియల్

అందరి మన్ననలనందుకొనిన "హృదయ కుసుమాలు" నవలా రచయిత హరికిషన్‌గారి "పసిడి మనసులు" క్రొత్త సీరియల్ చాల బాగుంది. ప్రారంభంలోనే వారు చూపిన రచనాచాతుర్యము, పాత్రల ప్రవేశము ప్రశంసనీయమేకాని, కథలో ఇట్లా ఉందొక చోట.

"అమ్మా, నేనే, బళ్ళోకిపోతున్నా, ఫ్యాన్ పీరిడ్‌లో వస్తానమ్మా, ఈలోగా జంతికలు, చేగోడీలు వండుతావా?" అనేది జ్యోతి కాలేజీకి వెళ్ళుతూ.

"నాకు తీరదుకానీ, ఓ అర్ధనా పెట్టి జీడీలు, ఓ అర్ధనా పెట్టి వేరుసెనక్కాయలు కొనుక్కో తల్లీ" అంటూ పది రూపాయల నోటు ఇచ్చేది తల్లి రత్న

ఇది చదువగానే నవ్వాగలేదు నాకు ఎందుకనగా తల్లి, రత్న సభ్యత సంస్కృతి గల ఒక డాక్టర్ సతీమణి. జ్యోతి ఒకర్తే వారి నోములపంట. అందువలన గారాబు కూతురైన జ్యోతికి ఫాన్‌పీరిడ్‌లో కొనుక్కొనుటకు (అర్ధణా జీడీలు, అర్ధణా వేరుసెనక్కాయలు) పది రూపాయలనోటు యిచ్చుట ఏమంత సమంజసముగాలేదు. అందులో జ్యోతి ఎంతా గారాబు కూతురైనవేమి? ఒళ్ళోబళ్ళో చదివే బుజ్జి పాపాయిగాదు కాలేజీలో బి ఏ. చదువుతుంది కదా ...

బి. కె రత్నం (హైదరాబాదు)

* * *

మానవ హృదయంలోని కరుడుగట్టిన కాఠిన్యతను తొలగించేదిగాను, మనోవికాసాన్ని, ఉత్తమ సౌశీల్యతను కలిగించేదిగాను, ప్రేమ స్వరూపాన్ని వివరించే ఉత్తమ నవలను ప్రచురించిన సంపాదకులకు, రచయిత శ్రీ అనసరాగ రామకృష్ణారావు గార్కి నా ధన్యవాదములు.

వంటెద్దు ముత్యాలరాజు (బాలానగర్)


రాజధానిలో రామారావు

"పోలీసు కుటుంబాల సంక్షేమనిధి" సహాయార్థం శ్రీ యన్ టి రామారావు ఆధ్వర్యాన మన సినిమా కళాకారులు జరిపిన వినోద కార్యక్రమాలను కళ్ళకు కట్టినట్లు వ్రాసిన శ్రీ మోహన్‌కుమార్ ప్రత్యేక వ్యాసం ఆంధ్రసచిత్రవారపత్రిక 14—5—65 సంచికకు ప్రత్యేక శోభ చేకూర్చినది మహానటుడు, ప్రజాహిత కార్యక్రమాలకు నడుంకట్టడం హర్షించదగ్గ విషయము

అల్లూరి శరత్‌బాబు (విజయవాడ)






తనకు మించిన భారం
ఆఫీసర్స్
ఇండోనేషియా
పాకిస్తాన్
ఇదీ వేగం!
కచ్ లో
విలయన్‌కి
మధ్యవర్తిత్వం
అబ్బే! చాలదు!
తనంతట తనే
బయట పడిన
నల్ల ధనం
ప్రాంతీయ భాషలన్నింటిలో
యు పి ఎస్ సి పరీక్షలు –
– వార్త
పద్దాలుగు భాషలు
యూనియన్
పబ్లిక్ సర్వీస్
కమిషన్
ఎవరి
దోవ
వారిది

ఎవరెస్టు శిఖరారోహణ గురించి...

ఒక్కొక్క దేశానికి ఒక్కొక్క చరిత్ర ఉంటే ఒక్క ఎవరెస్టు శిఖరానికే ఉంది పెద్ద చరిత్ర.

ప్రపంచంలోకెల్లా ఎత్తైన పర్వత శిఖరం ఎవరెస్టు (29028 అడుగులు)ను అధిరోహించటానికి ఎన్నో ప్రయత్నాలు జరిగాయి. వాటిలో ఎక్కువ భాగం విఫలమయ్యాయి. చివరకు ఈ శిఖరాన్ని అధిరోహించటానికి చేసిన మొదటి ప్రయత్నానికి 32 సం. తర్వాత, 1953 లో విజయం సాధించ గలిగారు.

ఈ ఖ్యాతి విజయం సాధించిన వారికేగాదు అంతకుముందు ప్రయత్నించిన వారందరికీ, ఈ మహోద్యమంలో అసువులు అర్పించినవారందరికీ చెందు తుంది. పరాజితులైనవారి అనుభవాలు తర్వాత వారి కెంతో ఉపకరించాయి.

ఎవరెస్టును జయించటానికి మొదటి ప్రయత్నం 1921 లో జరిగింది. కల్నల్ హోవార్డ్ బరి నాయకత్వాన ఒక బ్రిటిష్ దళం టిబెట్ వైపు నుంచి ఈ శిఖరారోహణకు ప్రయత్నం చేసింది, కాని 22,990 అడుగుల ఎత్తువరకుపోయి తిరిగి వచ్చింది. ఇదేవిధంగా 1922 లో ప్రయత్నం చేసిన బ్రిటిష్ దళం కూడా ప్రయత్నాన్ని విర మించుకోవలసి వచ్చింది. మూడవ ప్రయత్నం లెఫ్టి నెంట్ కల్నల్ ఇ. ఎఫ్. నార్టన్ నాయకత్వాన 1924 లో జరిగింది. ఈ దళంలోని సభ్యులంతా ఆక్సి జన్ సహాయం లేకుండానే 28,124 అడుగుల ఎత్తువరకు చేరుకోగలిగారు. ఈ దళంలోని మాలరీ, ఇర్విన్ అనే ఇద్దరు సభ్యులు తమ వారిని వదలి ముందుకు సాగారు. తర్వాత వారేమైనారో తెలియ లేదు. వారిద్దరూ శిఖరాగ్రానికి చేరుకుని ఉంటా రనే చాలామంది విశ్వాసం. శిఖరాగ్రానికి చేరుకోవక ముందే ఏ మంచు తుఫానులోనో చిక్కుకుని పత నించి ఉంటారని కొందరంటారు.

ఈ దుర్ఘటన జరిగిన తర్వాత టిబెట్ద్వారా శిఖరారోహణ ప్రయత్నాలను దలైలామా పూర్తిగా నిషేధించారు.

ఆటుతర్వాత ఎనిమిదేళ్ళు ఏ నిర్దిష్టమైన ప్రయ త్నాలు జరుగలేదు. 1933 లో ప్రయత్నించిన నాలుగవ బ్రిటిష్ దళం 28,154 అడుగుల ఎత్తువరకువెళ్ళి తిరిగి వచ్చింది.

1934 లో కెప్టెన్ మారిస్ విల్సన్ అనే అతను ఒంటరిగా ఎవరెస్టును అధిరోహించాలని ప్రయ త్నించి నార్త్ కోల్ వరకు చేరుకో గలిగాడు. తర్వాత అతడేమైనాడో తెలియలేదు.

1935 లో ప్రయత్నించిన ఐదవ దళంతో వెళ్ళిన టెన్సింగ్‌కు విల్సన్ శవం 23,000 అడు గుల ఎత్తులో కనిపించింది. ఈ దళం, 1936—37 లో ప్రయత్నించిన రెండు దళాలు ప్రకృతి శక్తులు విజృంభించిన కారణంగా తిరిగి వచ్చాయి. ఆ తర్వాత జరిగిన ఆరు ప్రయత్నాలు బ్రిటిష్ వారివే.

1947 లో ఎర్ల్ డెన్‌మాన్ అనే కెనడా దేశ స్థుడు ఒంటరిగా శిఖరారోహణకు ప్రయత్నిం చాడు కాని విజయం సాధించలేకపోయాడు.

నేపాల్ వైపునుంచి శిఖరారోహణకు ప్రథమ ప్రయత్నం 1950 లో ఒక చిన్న అమెరికన్ దళం చేసింది. వీరు ఖుంబు హిమపాతం (17,800 అడుగులు) వరకు చేరుకోగలిగారు.

ఎరిక్ షిప్టన్ నాయకత్వాన 1951 లో ఒక ప్రయత్నం జరిగింది. వీరు ఖుంబు హిమపాతం మీదుగా సౌత్ కోల్ చేరుకోడానికి ఒక కొత్త మార్గం కనిపెట్టారు. అగ్నేయ దిశనుండి శిఖరారోహణకు ప్రయత్నం చేశారు.

1952 లో మొట్టమొదటి స్విస్ దళం, ఖుంబు హిమపాతాన్ని దాటి సౌత్‌కోల్‌వద్దకు చేరుకోగలిగింది. ఈ దళంలోని సభ్యులైన టెన్‌సింగ్, రేమండ్ లాంబర్ట్, 28,210 అడుగుల ఎత్తువరకు వెళ్ళి కొత్త రికార్డును స్థాపించగలిగారు. అదే సంవత్స రాంతంలో మరొక స్విస్‌దళం ప్రయత్నించి విఫల మైంది.

ఈ సంవత్సరంలోనే ఒక రష్యన్‌దళం ఉత్తర దిశనుండి ప్రయత్నించి సర్వంతాశ నిర్మించు కొన్నది.

1953 లో కల్నల్ జాన్‌హంట్ నాయకత్వాన ప్రయత్నించిన ఒక బ్రిటిష్‌దళం చిట్ట చివరకు విజయం సాధించగలిగింది. ఈ బృందంలోని హిల్లరీ, టెన్సింగ్ ఇద్దరూ మే 29 న తొలిసా శిఖరాగ్రాన్ని చేరుకోగలిగారు.

ఈ విజయానంతరం వివిధ దేశాల వారి ప్రయత్నాలు ఉధృతమయ్యాయి. 1956 లో ఒక స్విస్‌దళం తన బృందంలోని ఇద్దరు సభ్యుల్ని మే 23 న, మరిద్దరు సభ్యుల్ని మే 24 న ఎవరెస్టు పై విజయాన్ని సాధించేలాచేసి ప్రపంచ రికార్డు స్థాపించింది.

ఎవరెస్టు అధిరోహణకు బ్రిగేడియర్ గ్యాన్ సింగ్ నాయకత్వాన ఒక బృందం 1960లో ప్రయ త్నించింది. కాని మంచు తుఫానులు ఉధృతంగా ఉండటంవల్ల 28,300 అడుగుల ఎత్తునుంచి వెళ్ళి తిరిగి వచ్చింది. చేరుకోవలసిన ఎత్తుకు (29028') ఇది 728 అడుగులే తక్కువ.


1962 లో జాన్ దయాస్ నాయకత్వాన లెఫ్టి నెంట్ మోహన్ కోహ్లీ, సోనామ్ గ్యాట్సో ప్రభృ తులతో వెళ్ళిన రెండవ భారతీయబృందం కూడా సఫలం కాలేకపోయింది.

నార్మన్ డైరెన్‌ఫర్త్ ఆధ్వర్యాన 20 మంది సభ్యులతో ఒక అమెరికన్ బృందం శిఖరారోహణకు పూనుకున్నది. ఆరుగురు సభ్యుల్ని మూడు అట్లుగా శిఖరాగ్రానికి పంపి కొత్త రికార్డును స్థాపించింది.

ఈ సంవత్సరం భారత పర్వతారోహకులు ఆధ్వర్యాన బయలు దేరిన 3 వ బృందం ఎవరెస్టు మీద పూర్ణవిజయం సాధించటం భారతీయులందరికీ గర్వకారణం, మనవారి కార్యదీక్ష, సాహసం, శక్తి సామర్థ్యాలు మరొక్కసారి ఋజువైనాయి.

ఫిబ్రవరి చివరి వారంలో ఢిల్లీనుండి బయలు దేరిన ఈ బృందం మార్చి 15 న ఖాట్మండ్ చేరింది.

55 వ పేజీ చూడండి



శిఖరారోహణ ప్రయత్నం క్లిష్టతరమే కావచ్చును. అంతమాత్రాన, మహిళలు ఇందుకు అతీతులు కాలేదు. గత సంవత్సరం సెప్టెంబరు మాసంలో మృగధునిశిఖరం, త్రిశూలశిఖరం అనే రెండు శిఖరా లను అధిరోహించటానికి ఒక మహిళా బృందం ప్రయత్నాలను చేసింది. ప్రయత్నంలో పాల్గొన్న మహిళలను చిత్రంలో చూడవచ్చును.

న్యూ ఢిల్లీ లేఖ

విదేశాలతో సంబంధాల పట్ల కేంద్రం శ్రద్ధాసక్తులు: కొన్ని సమస్యలు!

'ప్రజల్లో ప్రశాంతతని నెలకొల్పాలంటే వాళ్లకి తినటానికి తిండి, కాలక్షేపానికి "సర్కస్" లను ఏర్పాటు చేయా'లన్నది రోమన్ సామెత. భారత దేశానికి సంబంధించినంతవరకూ 'అంకుల్ శామ్' భోజన సదుపాయాన్ని కలిగించటం, కాంగ్రెస్ ప్రభుత్వాలు 'సర్కస్'లను ఏర్పాటు చేయటం జరుగుతున్నది.

అక్టోబర్, 1962 నుంచి ఇండియా అత్యవసర పరిస్థితిలోనే ఉన్నది. డిఫెన్సు చట్టం అమలులో ఉన్నది. మరో ప్రక్క మంత్రులచేత, మంత్రులను గురించి, మంత్రులకోసం ప్రచారాలు జరుగుతూనే ఉన్నాయి.

కొన్ని సంవత్సరాల క్రితం స్కాట్‌లెండ్‌లో జరిగిన హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ స్టేషన్ ప్రారంభోత్సవంలో ఈ విశేషం ఉండటం తటస్థించింది. ఆ ప్రారంభోత్సవం చేసింది బ్రిటిష్ ప్రధానికాదు, స్కాట్‌లెండ్‌కి సెక్రటరీగా ఉన్న వ్యక్తి కాదు. ఆ ప్రాంతంలో గౌరవ ప్రతిపత్తి ఉన్న పోస్ట్‌మాస్టర్ దానికి ప్రారంభోత్సవం జరిపాడు. దీనికి సరిగ్గా వ్యతిరేకంగా ఉంది ప్రస్తుతం ఇండియాలోని పరిస్థితి. ఢిల్లీలో ప్రజలు పిన్న పెద్దా అన్నాదూ అంటే మన మంత్రి వర్యులు విదేశ పర్యటనల్లో, భవనాల శంకుస్థాపనాది కార్యక్రమాల్లో తీరిక లేకుండా ఉన్నారు.


పాకిస్తాన్, భారత సరిహద్దుల్లో సేనల్ని సమీకరిస్తున్నదన్న వార్తలు వస్తూనే ఉన్నాయి. అలాంటి తరుణంలో ఉపరాష్ట్రపతి డా. జాకిర్ హుస్సేన్ ముస్లిమ్ దేశాల్లో సుహృద్భావ పర్యటన్ని చేస్తున్నారు. విదేశ వ్యవహారాల డిప్యూటీ మంత్రి జపాన్‌లో ఉన్నారు. విదేశ వ్యవహారాల మంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ ఇండియాకు సహాయం చేయమనే ప్రచార నిమిత్తం ఆసియా—ఆఫ్రికా దేశాల సమావేశానికి అవకాశాలు తయారు చేయటానికి ఆఫ్రికా వెళ్లారు.

డాక్టరు జాకిర్ హుస్సేన్‌కి సంబంధించినంత వరకూ చైనా విషయంలో భారత్‌తో ఏకీభవిస్తున్న కొన్ని దేశాల ప్రకటనని పొందటంలో ఆయన కృషి ఫలించిందని చెప్పవచ్చును. సిలోయన్‌తో ఇండియాకి ఆర్థిక సహకారం విషయమై చర్చించారు ఉపరాష్ట్రపతి. సౌదీ అరేబియాలో డా. జాకిర్ హుస్సేన్ మసీదుల్లో ప్రార్థనలు జరుపుతున్నప్పటి ఫొటోలు ఇండియాలో ప్రచురింప బడినాయి. ప్రస్తుతం ఆయన ఒక్క పర్యటన ప్రారంభించారు. [illegible]

జరిగి ఉన్నది. పాకిస్తాన్ విషయంలో ఈ దేశాల అభిప్రాయం యింత వరకూ స్పష్టంగా తెలియ లేదు. ఇండియా — పాకిస్తాన్ తగాదా విషయంలో ముస్లిమ్ దేశాల అభిప్రాయాన్ని బట్టి డా. జాకిర్ హుస్సేన్ పర్యటన ఫలాఫలాలను నిర్ణయించవచ్చు.

ఇంతకు పూర్వం ఉపరాష్ట్రపతిగా ఉన్నప్పుడు డా. రాధాకృష్ణన్ సుహృద్భావ పర్యటనల్తో ప్రపంచమంతా తిరిగి వచ్చారు. కాని ఇండియా స్నేహితుల జాబితాలో ఒక్కర్ని ఆయన చేర్చలేదు. దినేష్‌సింగ్, స్వరణ్ సింగ్‌ల సంచారాల గురించిన వార్తలు ఇండియాలోనే ప్రచురింప బడ్డాయి కాని వారికి ఆతిథ్యం యిచ్చిన విదేశాల్లో వివరాలేమీ ప్రచురింప బడలేదు. సర్దార్ స్వరణ్ సింగ్ సంచారాన్ని గురించి చాలా తక్కువగానైనా ప్రచురింప బడటం కొంతలో కొంత నయం అనుకోవాలి. స్నేహితుడైన వాడు నోరుతెరిస్తే అతని స్నేహాన్ని వదులు కుంటుంది ఇండియా మాట వరసకే అనుకుందాం. అసలు ప్రధాని శాస్త్రి గారికి ఆసియా—ఆఫ్రికా దేశాల్లో 'డిప్లమసీ'ని గురించి, సమస్యలను గురించి ఎంత తెలుసు? ప్రభుత్వ ప్రచారం శాస్త్రిగారి రష్యా పర్యటనని ఘన విజయంగా పొగిడింది. అసలు ఇండియా సాధించిందేమిటన్నదే ప్రశ్న. ప్రచారికా సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ అశోక్ మెహతా రష్యాలో జరిగిన ఒక ఇంటర్‌వ్యూలో, సహాయం కోరటంలో ఇండియా ముఖ్యోద్దేశం పబ్లిక్ రంగాన్నభివృద్ధి చేయటం కొరకేనని చెప్పాడని ప్రచురింపబడింది. శ్రీ శాస్త్రి రష్యన్లను అవసరానికి పనికొచ్చే స్నేహితులుగా అభివర్ణించారు. ఇటీవలే ఉక్కుశాఖమంత్రి శ్రీ సంజీవరెడ్డి రష్యా వెళ్లారు. '' యుకశాఖామాత్యులు డా. రావు కూడా త్వరలో రష్యా వెళ్లనున్నారు.

ముస్లిమ్ అయిన వాడు మక్కా వెళ్లక పోతే స్వర్గానికి వెళ్లడట. చైనా రంగంలోకి రానంతవరకూ కమ్యూనిస్టన్న వాడికి మాస్కో మక్కాలాంటిది ఉండేది. ప్రస్తుతం మాత్రం శ్రీ శాస్త్రి ప్రభుత్వంలోని మంత్రి వర్యులకు మాస్కో పుణ్యక్షేత్ర మయింది. అయితే ఈ విశేషం పశ్చిమ పశ్చిమ దేశాల్ని గురించి తక్కువ చెప్పటం లేదు.



శ్రీ శాస్త్రి

శ్రీ శాస్త్రి తనకు హఠాత్తుగా కలిగిన అయిష్టత కారణంగా చరిత్రను సరిగా ఉదహరించటంలేదు. అసలు ఇండియాకి అవసరం అన్నది కలిగింది చైనా దురాక్రమణ జరిపినప్పుడే. ఆపరిస్థితిలో సైన్య సహకారాన్ని హుటాహుటిని ఇండియాకి అందజేసింది శ్వేతజాతివాడే.

ఇండియా మిత్రదేశమని, చైనా అత్యంత సన్నిహితుడని నెహ్రూగారికి చెప్పి రష్యా గోడమీది పిల్లి చాటంగా ప్రవర్తించింది. అయినా అప్పటి పరిస్థితి వేరు. పండిట్ నెహ్రూ ప్రపంచ ప్రముఖ నాయకుల్లో ముఖ్యులు కాబట్టి పశ్చిమ దేశాల్ని అధిక్షేపించగల సమర్థుడు. శ్రీయుతులు శాస్త్రి, మెహతాలు కోరినట్లైతే పశ్చిమ దేశాలవారు ఇండియాలోని తమ వ్యాపారాన్ని మూసివేయ సిద్ధపడ్తారు. అయితే శ్రీ మెహతాకి నాయుగో ప్రణాళికకి కావలసిన సహాయాన్ని కమ్యూనిస్టు ప్రాంతాల్నించి పొందగల సమర్థత ఉందా? ఆయన్నే ప్రయత్నించనిద్దాం.

ఆసియా—ఆఫ్రికా దేశాల సమస్యల విషయాలని కొన్ని సమస్యలు తెలిసి నటునంటినే. కామన్‌వెల్త్‌లో ఇండియాతో బాటు మలయాకి కూడా సభ్యత్వం ఉంది దాని స్వతంత్ర ప్రతిపత్తిని భంగం కలిగించే ఇండోనేషియా అధ్యక్షుడు సుకర్నో ఆసియా—ఆఫ్రికా సమావేశానికి మలయా ప్రతినిధులని ఆహ్వానించేట్లయితే తాను అందులో చేరనని స్పష్టం చేశారు తర్వాత ఇండియా విజమైన స్నేహితుడైన రష్యాను చేర్చటానికి చైనా వ్యతిరేకించింది. ఈపరిస్థితిలో శ్రీ స్వరణ్ సింగ్ ఏంచేస్తారు? చైనా, పాకిస్తాన్, సుకర్నోలకు వ్యతిరేకంగా ఇండియాకు ఆఫ్రికన్ దేశాల అండను సాధించగల సమర్థతా, వ్యక్తిత్వమూ ఆయనలో ఉన్నాయా?

ప్రధాని తన ప్రయాణంలో కైరోలో దిగి అందరికీ సంబంధించిన విషయాలను చర్చిస్తూ మరొక మంచి స్నేహితుణ్ని తప్పుగా రూపొందించటానికి ఇంకొక మంచి అవకాశం ఆయనకు లభించింది. అది ఎల్లా జరుగుతుందనేదాన్ని' వివరిస్తాను.

పశ్చిమ జర్మనీ ఇజ్రేల్‌ని గుర్తించటం ద్వారా అరబ్ ప్రపంచానికి వ్యతిరేకమైంది. దానికి బుద్ధి చెప్పాలనే ఉద్దేశ్యంతోనే కల్నల్ నాజర్ తూర్పు జర్మనీ అధ్యక్షుణ్ణి ఈజిప్టుకి ఆహ్వానించారు. దాన్నిబట్టి శ్రీ శాస్త్రి కూడా పశ్చిమ జర్మనీని వ్యతిరేకించుకుంటున్నారన్న మాట.

ఈ ఈజిప్షియన్ పెద్ద మనిషివల్ల ఇండియాకి వొరిగేదేమిటి? ఆయన బహిరంగంగా చైనా పాకిస్తాన్‌లను ఖండించారా? దీనికి లేదు ఇంకొకటి చెప్పవచ్చు. అతని వల్లే సూయజ్ విషయంలో బ్రిటిష్ కామన్‌వెల్త్‌కి కొంచెం దూరమైనారు.

ఇండియా తున్నతి ఏమిటంటే ఇప్పటి కాంగ్రెస్ పరిపాలకులు ముఖ్యంగా శ్రీ యుతులు శాస్త్రి, స్వరణ్ సింగ్‌లు [illegible]

[illegible] ... 1959 ఒప్పందం ముందుగా [illegible] ... సర్దార్ స్వరణ్ సింగ్ [illegible]

* * *

గత వారం [illegible] జరిగింది. ఢిల్లీలోని [illegible] సంవత్సరం యొక్క [illegible] గురించి వ్రాశారు. [illegible]

ఢిల్లీ లేఖ

[illegible] 'అధికారి' [illegible]

[illegible]

గాంధీ సిద్ధాంతాలను అనుసరించే టూ మంత్రిపదవుల పురాణాల్ని అట్టబయలు చేయటానికి ప్రయాసించి చాలు. భారత ప్రజల కష్టార్జితాన్ని దుబారా చేస్తున్న తన అనుయాయుల్ని యిద్యను మహాత్మాగాంధీ బ్రతికుంటే, మానసికంగా ఆయన తప్పకుండా నిరాహారదీక్ష పూని ప్రాణత్యాగం చేసేవారు. అంతే స్వాతంత్ర్య సముపార్జనకై తాను చేసిన త్యాగాన్ని గురించి మాత్రం మహాత్మాగాంధీ లాంటి వ్యక్తులు చెప్పుకుంటూ గొప్పలు చెప్పుకోలేదు.

—శ్రీకృష్ణ

ఇ.ఐ.డి. ప్యారీ ఫెర్టిలైజర్ సేల్స్‌మెన్ పని కేవలం ఎరువులను అమ్మడమే కాదు.


అతను వ్యవసాయంలో అనుభవం వున్నవాడు. రైతు చేత పంట క్రిములవాత పడకుండా తగిన ఏర్పాట్లు చేయించి క్రిమినాశనులను, ఎరువులను సరియైన పద్ధతిలో ఉపయోగింపజేసి తద్వారా అధికాహారోత్పత్తి సాధించడమే ఉత్తమమైన దేశసేవ అని నమ్మినవాడు. అతనికి ఎల్లప్పుడూ, ఇ.ఐ.డి. ప్యారీ నిపుణుల సలహా సౌకర్యాల సంస్థ సహాయం వుంటూనే వుంటుంది.

అతను బజార్లలోనూ సంతలలోనూ కాక తిన్నగా పొలాలమీదకే వెళ్ళి వ్యవసాయ సంబంధమైన అన్ని విషయాల్లోనూ రైతుకి సలహాలిస్తాడు. యావత్తు పొలం సాధ్యమైనంత ఎక్కువ పంట పండేట్లు చూస్తాడు. తద్వారా రైతుకి అధిక ధనలాభం కలుగుతుంది.

ఆహారం నేటి ముఖ్య సమస్య. వ్యవసాయదారులు మరింత పంట పండించే విధంగా సహాయపడుతూ అధికాహారోత్పత్తి సాధించడమే ఉత్తమమైన దేశ సేవ అని ఇ.ఐ.డి. ప్యారీ లిమిటెడ్, వారి ఫెర్టిలైజర్ అండ్ పెస్టిసైడ్ సేల్స్‌మెన్. డిస్ట్రిబ్యూటర్ల దృఢనమ్మకం.

ఇ.ఐ.డి.ప్యారీ లిమిటెడ్ — డేర్ హౌస్ మద్రాసు

ఇతడే
ఇ.ఐ.డి. ప్యారీ
ఎరువుల
సేల్స్‌మన్





నన్ను క్షమించవూ!

బి. పి. కరుణాకర్

ఉదయంనుండి కుండ పోతగా కురిసిన వర్షం సాయంత్రమయ్యేసరికి చప్పబడి పోయింది. చల్లటి ఈదురు గాలి కొట్టసాగింది. నేల తడిసి అదోరకమైన వాసన వేస్తోంది.

సత్యం గదిలో కూర్చున్నాడు. తెరచివున్న కిటికీలో గుండా చల్లటి గాలి గదిలోకి వీస్తోంది. గదిలో గోడకు వున్న రాధామాధవుల క్యాలండర్ గోడకు గీసుకుంటుంది. అలా గీసుకుంటున్నప్పుడు అదోరకమైన సంగీతం వినిపిస్తోంది. ఆ క్యాలెండర్ను తాను చాలాసేపటి వరకు చూస్తూండిపోయాడు. మనసులో ఆలోచనలు ముసురుకుంటున్నాయి. నిర్మల, అమ్మ, పాప, కృష్ణుడు వీళ్లంతా గుర్తుకు వస్తున్నారు. ఆలోచనలన్నీ కృష్ణుడు మీద కేంద్రీకరించాయి. కృష్ణుడు సత్యం తమ్ముడు. 'ఏలా చదువుకుంటున్నాడోవాడు' అనుకున్నాడు ఈ సంవత్సరం కృష్ణుడు స్కూలు ఫైనల్ పాసయితే తమకుటుంబ కష్టాలు తగ్గుతాయి. కాని వాడు చదవడు. ఇంటి పరిస్థితులు అర్థంకావు వాడికి. తను ఎన్నోసార్లు విడమర్చి చెపుదా మనుకున్నాడు. చెప్పలేక పోయాడు. ఇంకా చిన్నతనం అనుకుని సరిపుచ్చాడు సత్యం

జేబులోంచి ఉత్తరం తీసాడు. అమ్మ రాసిన అక్షరాలు వంకర టింకరగా వున్నాయి. "కృష్ణుడు చదవమంటే చదవడు నేను చెప్పిన మాట వినిపించుకోడు. నీవు వీలుచూచుకుని ఒకసారి వచ్చి వాడిని మందలిస్తే బావుంటుందేమో. పాప క్షేమంగావుంది. పరీక్షలలో మార్కులు బాగానే వచ్చాయి. దానికి. నా దగ్గు ఇంకా తగ్గలేదు. ఆచార్యుల మందు రాసుకొను

పీళ్ళ కన్నా అధ్వానంగా వుంటోంది. కామిరెడ్డి నోటు తీసుకువచ్చి తన బాకీ యివ్వలేదని నానా రభస చేస్తున్నాడు. వన్నేం చేయమంటావు?" అంతవరకూ చదివి బల్ల మీద పెట్టాడు.

నాన్నగారు ఉండేప్పుడు ఇంట్లోవాళ్ళ తనను చదివించలేక ఎంతకష్టపడేది తనకు తెలిసేదికాదు. జీవితమంతా బాధ్యతలు లేకుండా గడచిపోతుందన్న ఆలోచనలో చుట్టుకుపోయాడు తను. తనకిప్పుడు తెలిసివస్తుంది. బాధ్యత అంటే ఏమిటో. ప్చ్! తప్పదు— అనుకున్నాడు సత్యం.

దూరంగా చర్చిలో ఆగి ఆగి గంటలు కొడుతున్నారు.

చల్లటిగాలి దారిద్ర్యంలో రివ్వులు మట్టి కుంటుంది.

మధ్యాహ్నం భోజనం చేయలేదు. ఆకలి వేస్తున్నది. కుండలో మంచి నీళ్ళు ముంచుకుని కడుపు నిండా తాగాడు.

తలుపు దగ్గర చప్పుడైంది. సత్యం గుండెల్లో గుబులు అల్లుకుంది. ఇల్లుగలాయన వస్తాడు. 'అద్దె అద్దె' అంటాడు. పూర్వకాలం కథల్లో రాక్షసులు 'నరమాంసం నరమాంసం' అన్నట్టు. 'వచ్చే నెల' అనే ఆయుధం పని అయిపోయింది. ఏదో వినయంగా చెప్పాలి. ఈచాలీ చాలని గొర్రె తోకలాటి దరిద్ర జీ(వి)తంతోతను బ్రతకాలి. తనకోసం కాక పోయినా తనవారికోసం బ్రతకాలి. ఇవన్నీ అనుభవించక తప్పదు.

తిరిగి తలుపు చప్పుడైంది. తలుపు మీద చప్పుడు సత్యం గుండెలకు తాకుతుంది తలుపువైపు నడిచాడు. ఇల్లు గలాయనకు ఏంచెప్పాలి?. ఈనెల అమ్మకు డబ్బు పంపకపోతే తను పీడికి సర్దేసేవాడే—కాని తప్పదు. తలుపు తీసాడు.

ఎదురుగా నిర్మల నుంచునిఉంది.

"మీరా?" అన్నాడు.

నిర్మల బుగ్గలు ఎరుపెక్కుతున్నాయి. వెంటనే కోపం పుటముకుంది.

"ఆశ్చర్యపోతున్నారా?" అడిగింది నిర్మల.

సత్యం తలుపుకు అడ్డంగా తొలగి "రండి" అన్నాడు.

నిర్మల లోపలకు నడిచింది.

"ఎలా వున్నారు?"

నిర్మల వ్యంగ్యగా నవ్వింది.

"మీదయవల్ల బాగానే వున్నాము"

సత్యం బాధగా నవ్వాడు.

"కూర్చోండి" కుర్చీ చూపించాడు.

నిర్మల కూర్చో లేదు.

"నాయింట్లో కూర్చోకూడదను కున్నారా?"

"అసలు మీదగ్గరకే రాకూడదనుకున్నాను."

"నామీద కోపం వచ్చిందా?"

నిర్మల పెదాలు వణుకు తున్నాయి.

"ఎందుకు?"

"నేను మీయింటికి రాలేదని"

"మీకు తీరిక ఎక్కడుంటుంది స్వామీ"

"కాదు నిర్మలా. ఆఫీసులో...."

"మీరు నాకేం చెప్పనవసరం లేదు."

సత్యం రెండు క్షణాలు కిటికీలోంచి [illegible] మనసులు అల్లుకుంటున్నాయి. ఆడుకునే పిల్లల గోల. రిక్షా చప్పుడు. ఇల్లుగలాయన ఎవరితోనో పోట్లాడుతున్నాడు. ఆయన ఎవరితో నైనా మాట్లాడుతుంటే పోట్లాటలా వుంటుంది.

నిర్మల దగ్గరకు వచ్చి "నన్ను కొట్టు" చెంత అందించాడుసత్యం.

"మీకోసం, మీరాకకోసం తపించే ఒక జీవి వుందని మీ కార్యకలాపాల్లో ఎందుకు గుర్తుంటుంది?"

సత్యం మాట్లాడ లేదు. తలవంచుకుని నుంచున్నాడు.

"నన్నెందుకిలా హింసిస్తారు?"

నిర్మల కళ్ళల్లో నీళ్ళు తిరుగుతున్నాయి. సత్యం తలెత్తి బాధగా చూసాడు. "అదికాదు" అనబోయాడు. నిర్మల తల వంచుకుని క్రిందకు చూస్తూ నేలమీద కాలి బొటన వ్రేలితో పిచ్చి గీతలు గీయసాగింది.

"నన్ను క్షమించు" అన్నాడు.

"ఎందుకు నన్నిలా బాధ పెడ్తారు? నన్నిలా బాధ పెట్టినందువలన మీకు కలిగే లాభం ఏమిటో? నన్నిలా బాధించే బదులు ఒకసారి నాగొంతు నులిమి చంపెయ్య కూడదూ".

"నిర్మలా" బాధగా అన్నాడు సత్యం.

"మీదృష్టిలో మా నాన్నగారి అంతస్తు— ఐశ్వర్యమే కనిపిస్తుంది. నేను కనిపించను. నాకు మానాన్నగారి ఐశ్వర్యం వద్దు. అంతస్తు అంత కన్నావద్దు. మీరు కావాలి. మీరేమో ఇన్ ఫీరియారిటి కాంప్లెక్స్‌తో చుట్టుకు పోతారు. నన్ను ఎవర్నో కొత్తవాళ్లను చూస్తున్నట్లు...." నిర్మల గొంతు గాద్గదికమైంది. రెండుచేతులతో ముఖం కప్పుకుని ఏడవసాగింది.

సత్యం నిర్మల గడ్డం పట్టుకుని లేపాడు. "నువ్వింత బాధ పడ్తావని నేనను కోలేదు. ఈ చిన్న పొరపాటుకు నన్ను క్షమించు."అన్నాడు నిర్మల కంటనీరు తుడుస్తూ

"మరి రేపు సాయంత్రం రావాలి" అన్నది నిర్మల.

"ఎక్కడికి?"

"మాయింటికి"

"ఎందుకు?"

"రేపు వచ్చాక చెప్తాను. ముందు ప్రమాణం చేయండి రేపువస్తానని"

చేయి చాపింది. సత్యం నిర్మల చేతిలో చేయి వేశాడు.

"తప్పక" అన్నాడు.

"మాట తప్పకూడదు"

"ఆహ"

"కూర్చో కాఫీ కాచి యిస్తాను"

మీరు కూర్చోండి నే తయారు చేస్తాను. నిర్మల జరీ అంచు కొంగు బిగించింది.

"పాలు లేవు"

"డికాషనే తాగుదాం"

"సరే"

నిర్మల స్టౌ వెలిగించింది. సత్యం బల్లకు ఆనుకుని నుంచున్నాడు. నిర్మల గిన్నెలో నీళ్ళు పోసి స్టౌ మీద పెట్టింది. [illegible] మీ నాన్న గారు అడిగారు" అన్నది.

"ఏమని?"

"నాపెళ్ళి విషయం"

"ఏమని చెప్పావు?"

"ఇంకా నిశ్చయించలేదు. అందుకే రేపు మీరు మాయింటికి రండి. ఈసారి మన విషయం చెప్పేస్తాను."

సత్యం ఆలోచనల్ని ఒక్కసారిగా ఆగి పోయాయి. నిర్మల దగ్గరకు చేరాలంటే ఎన్నో మెట్లు ఎక్కాలి— ఓ పెద్ద కొండమీదున్న పువ్వువి నువ్వు. అన్నిమెట్లు ఎక్కి నిన్ను అందు కునే స్తోమత నాకు లేదు— అనుకున్నాడు సత్యం.

రెండో రోజు సాయంత్రం నిర్మల సత్యం కోసం ఎదురు చూస్తూ కూర్చుంది. ఇంట్లో ఎవరూలేరు. నాన్నగారు క్లబ్‌నుండి యింకా రాలేదు. అమ్మ దేవాలయానికి వెళ్ళింది. వచ్చే సమయమైంది. సత్యం రాలేదు. గేటు దగ్గర ఏచిన్న శబ్దమైనా 'సత్యం' అని పలుకు తుంది. నిర్మల హృదయం. గేటు దగ్గర చప్పుడైంది. గన్నేరు చెట్టుమీద పక్షుల గోల వింతగా వుంది. వెనక్కి తిరిగింది. స్నేహితురాలు సరోజిని వస్తుంది. ఆసమయంలో సరోజిని రావడం కష్టమనిపించింది నిర్మలకు. సరోజిని నిర్మల ఎదురుగా కూర్చుని, "నీతో ఒక విషయం మాట్లాడాలి" అన్నది.

"ఏమిటే?"

సరోజిని రెండు క్షణాలు తటపటాయించింది.

"ఏమిటే విషయం?"

"నాకెలా చెప్పాలో తెలియడంలేదు" అని తిరిగి రెండు క్షణాలు నిర్మల ముఖంలోకి చూసింది సరోజిని." నీకు సత్యం తెలుసా?"

సత్యం పేరు వినగానే నిర్మల కళ్ళు విచిత్రంగా మెరిసాయి తలూపింది.

"సత్యం."అని ఆగి పోయింది సరోజిని.

నిర్మల గుండె ఒక్కసారి ఆగిపోయి నట్లనిపించింది. సత్యానికేమైంది అని ఆతృతగా అడుగుదామనిపించింది. కాని అడగ లేకపోయింది.

"సత్యం గూర్చి నీ అభిప్రాయం ఏమిటి?

"తెలియదు"

"నీకు తెలుసుగదా అతను."

"కావచ్చు. అతని గురించి అంతగా తెలియదు" తప్పించుకుంది నిర్మల.

"నేనడిగేదేమిటంటే అతని గురించి నీ ఉద్దేశం ఏమిటని"

సిగ్గు దొంతరలలో నిర్మల హృదయం చుట్టుకుపోతూంది.

"అంటే?"

"ఎలాటి వాడు?"

అందంగా వుంటాడు మంచివాడు అందామను కుంది నిర్మల.

"మంచి వాడేనా?"

తలూపింది.

"సత్యాన్ని పెళ్లి చేసుకునే స్త్రీ అదృష్టవంతు రాలనుకో వచ్చా?"

"ఏమో"

"అదికాదు. నువ్వేమనుకుంటావు?"

[illegible] అడుగుతున్నానో

నాకిష్టం కావటం లేదు."

"మాయింటికి వస్తుంటాడు కదా అతని సంగతి నీకు కొంత తెలిసి ఉండవచ్చు కదా అన్న ఉద్వేగంతో అడుగుతున్నాను."

"నాకేమీ తెలియదు." ముకాయించింది నిర్మల.

"అసలు సంగతి చెప్తాను విను"

నిర్మల ముందుకు జరిగింది.

"సత్యం నేనూ పెళ్ళి చేసుకోబోతున్నాం" అన్నది సరోజిని.

తనమీద పిడుగు పడ్డట్లనిపించింది నిర్మలకు. ఆ క్షణంలో తన కాలి క్రిందనున్న భూమి పగిలి పోయి తనెక్కడికో దూరతీరాలకు జారిపోతున్నట్లనిపించింది. పెద్ద మేడ వెనుక్కి కన్నేరు చెట్టు కొమ్మల మీదుగా ఎర్రగా యింకి పోతున్నాడు సూర్యుడు. సరోజిని ఒక్కొక్కటే విశదం చెప్తుంది. సత్యం తనను ఎలా ప్రేమిస్తున్నదీ. తను సత్యానికి ఎలా ఎంత దగ్గరగా చేరువైనదీ అన్నీ వివరిస్తుంది సరోజిని. తనదగ్గరున్న పుస్తకం తీసి అందులో వున్న సత్యం ఫోటో సత్యం తనకు రాసిన ఉత్తరాలు తీసింది సరోజిని. నిర్మల వ్రాత పరీక్షించింది. తను పొరబడటం లేదు. అది సత్యం చేతి వ్రాతే.

"చదువుతాను విను" అన్నది సరోజిని.

సరోజిని ఒక్కో ఉత్తరాన్ని చదవ సాగింది. నిర్మలకు వినాలని అనిపించ లేదు. తన హృదయంలో దీపాన్ని ఎవరో ఆర్పేసినట్లు అనిపించింది. ఆరిపోయిన వత్తి నుండి సన్నగా దట్టంగా పొగలు వస్తున్నాయి. 'దరిద్రులు తమ ఆలోచన పరిధినుండి దాటరు ఛీ' అనుకుంది నిర్మల సత్యాన్ని ఉద్దేశించి.

సరోజిని ఉత్తరాలు చదవడం ముగించి "ఏమిటి నీ ఉద్దేశం?" అడిగింది.

నిర్మల జవాబు చెప్పలేదు. అలానే కళ్ళప్పగించి బైటకు చూస్తుండి పోయింది. కళ్ళల్లో నీళ్ళు తిరుగుతున్నాయి. బైటవస్తువులు తడిగా మసకగా కనిపించ సాగాయి. కళ్ళు గట్టిగా మూసుకుంది. సరోజిని వెళ్ళి పోయాక రెండు చేతులతో ముఖం కప్పుకొని ఏడుస్తూ వుండి పోయింది.

రెండురోజుల తర్వాత నిర్మల నాన్నగారు నిర్మల దగ్గరకు వచ్చి "తాహసిల్దార్ గారి పెద్దబ్బాయి సోమయాజులు నీ వంటే యిష్టపడ్డాడట. ముహూర్తం పెట్టించమని వ్రాశారు. ఏమిటి నీ ఉద్దేశం?" అడిగారు.

నిర్మల తన హృదయపూర్వక సమ్మతిని తెలిపింది. ఆమెలో ఇప్పుడెటువంటి భావం లేదు. తుఫాను తర్వాతి వాతావరణంలాటి ప్రశాంతితో మునిగి పోయింది నిర్మల హృదయం. గడిచిన దంతా పీడ కలలా అనిపించింది నిర్మలకు.

ఇదంతా పాతకథ.

ఆ కథ జరిగాక చరిత్రతో నాలుగు సంవత్సరాలు ఇంకి పోయాయి.

అమరువురాని సాయంత్రంలాటి మరోసాయంత్రం—

గంట కొట్టారు. గార్డు విజిల్‌నూది పచ్చ జెండా వూపు తున్నాడు.

నన్ను క్షమించవూ!

"ఇంటికి చేరగానే ఉత్తరం వ్రాస్తావు కదూ" అడిగాడు సోమయాజులు.

నిర్మల తలూపింది.

"నీ ఆరోగ్యం జాగ్రత్త"

సోమయాజులు నవ్వాడు.

రైలు కూత కూసి కదిలింది.

"మర్చి పోవద్దు. ఉత్తరం రాయి"

"తప్పక"

"అందరినీ అడిగానని చెప్పు"

సోమయాజులు చేయి ప్లాట్ ఫారమ్ మీద గాలిలో వూగుతుంది. భర్త కనుమరుగయ్యే వరకు అటే చూస్తుండి పోయింది నిర్మల.

చెట్లూ చేమలూ వెనక్కు పరుగెడు తున్నాయి. ఊరి చివరనున్న లెవల్ క్రాసింగూ, ట్రావెలర్స్ బంగళా దగ్గరకు వచ్చి, వెనక్కు వెళ్ళి పోతున్నాయి. ఇంజన్ పొగలు నల్లగా దట్టంగా ఉన్నాయి. కంట్లో నలక పడింది. తల తిప్పి చేతి రుమాలుతో నలక తీసుకుంది నిర్మల. తన ఎదురుగా ఎవరో తననే చూస్తుండటం గమనించింది. ఆమెను ఎక్కడో చూసినట్లు గుర్తు.

"నేను గుర్తున్నానా ?" అడిగిందామె.

నిర్మల ఆమెను గుర్తు పట్టింది. "నువ్వు సరోజినివి కదూ."

సరోజిని నిండుగా నవ్వి, తలూపింది. సరోజిని మునుపటి కన్న కాస్త లావెక్కింది.

"చాల మారిపోయావు"

"నీవుకూడా" అన్నది సరోజిని.

ఆ తర్వాత వాళ్ళిద్దరికీ సంభాషణ చాల జరిగింది. అదంతా ఇక్కడ అనవసర మనుకుంటాను.

ఏలూరు స్టేషన్ దగ్గరవుతుండగా తనలో చెదిమ్మన్న ఒక్క ప్రశ్నను దాచుకోలేక పోయింది నిర్మల.

"మీవారి పేరేమిటి?" అడిగింది నిర్మల. సరోజిని సత్యం అంటుంది అనుకుంది నిర్మల. సరోజిని చెప్పింది. నిర్మల ఉలిక్కి పడింది.

"సత్యాన్ని చేసుకుంటానన్నావుకదా" అన్నది నిర్మల.



సరోజిని ముఖంలో రంగులు మారాయి.

"లేదు. అదంతా నాటకం. నువ్వు నన్ను క్షమిస్తానంటే ఒక్క విషయం చెప్తానని వుంది" అన్నది సరోజిని.

"ఏమిటి?"

"ముందు నన్ను క్షమించానను."

"ముందు చెప్పు."

సరోజిని మాటలు చాల భారంగా వస్తు న్నాయి. నే నోసాయంత్రం నీదగ్గరకు వచ్చాను. అంతా చెప్పాను గుర్తుందా?" అగి నిర్మల కళ్ళల్లోకి చూసింది.

నిర్మల తలూపింది.

"అంతా నాటకం"

తన వీపు మీద ఎవరో పెద్దగా చరచి నట్లనిపించింది నిర్మలకు :

"అంటే"

"అంతా నాటకం. రోజూ నా దగ్గరకు వచ్చేవాడు. సత్యం నన్నెప్పుడూ పాప అని పిలిచేవాడు. పాప సత్యం చెల్లెలు. నేను వాళ్ళ పాపలా వుంటానట. అందుకనే నన్నలా పిలిచేవాడు. "పాపా! నాకు ఓచిన్న సహాయం చేసి పెట్టాలి" అన్నాడు. ఏమి టన్నాను. నువ్వు నిర్మల దగ్గరకు వెళ్ళా లన్నాడు. దేనికన్నాను. కథంతా చెప్పాడు. కాదన్నాను. బ్రతిమిలాడాడు. "నిర్మలంటే నాకూ ప్రాణం పాపా కాని నన్ను చేసుకుని నిర్మలసుఖ పడలేదు" అన్నాడు ఏడుస్తూ. 'నువ్వు అలా నటించు. నాకంతకంటే ఏమీవద్దు. నాకోరిక మన్నించ' మన్నాడు. సత్యం కళ్ళల్లో నీళ్ళు తిరుగుతున్నాయి. కాదన లేకపోయాను. అప్పటికప్పుడు నాలుగు ఉత్తరాలు వ్రాసియిచ్చాడు. నేను నీదగ్గర ఎలా నటించాలో చెప్పాడు. నీ దగ్గరకు వచ్చాను. నిజానికి అంతా నాటకం.' ఈ మాటలు సరోజిని చెప్తుంటే నిర్మల హృదయం కొంకింది. సరోజిని కళ్ళల్లో నీరు తిరుగుతున్నాయి. ఆ క్షణంలో నిర్మలకు భోరున ఏడవ్వాలని పించింది.

ఏలూరు వచ్చే వరకూ సరోజిని "నన్ను క్షమించవూ" అని నిర్మలను అడుగుతూనే ఉంది.

ఏలూరు స్టేషన్‌లో రైలు ఆగింది.

సరోజిని లేచి తన సామాను సర్దుకోసాగింది.

"దిగిపోతున్నావా ?"

సరోజిని తలూపింది.

నిర్మలకు సత్యాన్ని గురించి ఏన్నో అడగాలని పిస్తుంది. గుండెల్లో ఆదోరకమైన బాధ. వ్యక్తం కాని అనురాగం పెరికార్డియమ్ దాటి బైటకు రావడంలేదు.

స్టేషన్‌లో గంట కొట్టారు.

సరోజిని ప్లాటుఫారంమీద నుంచుంది.

"మనం అనుకోకుండా కలిసాం కదూ."

సరోజిని తలూపింది.

"మళ్ళీ ఎప్పుడు కలుసుకుంటామో."


"ఏమో."

"సత్యం ఎక్కడ ఉంటున్నాడు ?"

"మంగళగిరిలో."

"ఏం చేస్తున్నాడు ?"

సరోజిని రెండు క్షణాలు తటపటాయించింది.
"నీ కెప్పుడేనా కన్పించాడా ?"
సరోజిని తలూపింది.
"ఎక్కడేమిటి ?"
"విజయవాడ స్టేషన్లో"
"ఎలా ఉన్నాడు ?"
"చిక్కిపోయాడు."
"నాగురించి అడిగాడా ?"
"అతను మాట్లాడే ప్రతి నాలుగు మాటలలో మూడు మాటలు నీ విషయం మాట్లాడుతాడు."
నిర్మల బాధగా నవ్వింది. కళ్లల్లో నీళ్లు తిరుగుతున్నాయి.
రైలు కదిలింది.
"మంగళగిరిలో ఏం చేస్తున్నాడు ?"
సరోజిని ఏదో అంది.
నిర్మల ముందుకు వంగింది.
"శానిటోరియమ్‌లో ఉన్నాడు."
సరోజిని చాల బాధగా అంది.
ఆ క్షణంలో నిర్మలకు కాలం స్తంభించిపోయినట్లనిపించింది. తను నాలుగు సంవత్సరాలు వెనక్కు పరుగెత్తలేదు.
★



1576 సంవత్సరపు శీతాకాలము ఇటలీ దేశము నుంచి స్విట్జర్లాండుకు, ఆల్ప్స్ పర్వతాల ఎత్తులలో సన్నని దారులలో ప్రయాణము చేస్తుండిన బిడారులో ఒక సన్యాసి కూడా ఉండినాడు. అందరూ మజిలీచేసి విశ్రాంతిగా ఉన్నప్పుడూ అతడు నలుగురిలోకీ వచ్చి పిచ్చాపాటీ మాట్లాడుకోడానికి చేరేవాడు కాదు. ఎందుకయ్యా నీ ప్రయాణమూ అంటే ముక్తసరిగా సమాధానము చెప్పేవాడు. వీలైనంతగా ముఖం చాటు చేసుకుంటూనే పయనించాడు. తక్కిన సన్యాసుల్నీ పోలీసుల్నీ తప్పించుకు తిరుగుతూన్నట్టు కొందరికి అనుమానము కలిగినా, మేధకుడులాగ కనబడడము నుంచి ఎవరూ అతనిని గురించి రిపోర్టు చేయలేదు.

అతని పేరు గయార్డెనో బ్రూనో. అతడు ఇటలీలో ఉండగా చేసిన నేరము కోపర్నికస్ అనే మేధావి రచించిన 'ఖగోళ గమనము' అన్న పుస్తకమును చదివి మెచ్చుకొని ప్రచారము చెయ్యడమే. తొలి యుగాల కేథలిక్కు గురువులు మత గ్రంథాలలో చెప్పినట్లుగా భగవంతుడు మొదట భూమినీ, వెల్తురినీ, రెండోరోజు ఆకాశాన్నీ, మూడోరోజు చెట్టు చేమల్నీ, నాలుగోరోజు సూర్యచంద్ర నక్షత్రాదులనూ, ఐదోరోజు సరీసృపాలనూ పక్షులనూ, ఆరోరోజు మృగాల్నీ మనుష్యుణ్నీ సృష్టించెనని బోధించేవారు. అనగా వారి బోధనలను బట్టి భూమియే ఖగోళాలన్నిటికీ కేంద్రము సూర్య చంద్ర నక్షత్రాదులు భూమికంటె అప్రాధాన్యములు

టోలెమీ అనే గ్రీకు సిద్ధాంతి భూమి మహాకాశ మధ్యమున తేలియాడే గోళమన్నాడు, సూర్య చంద్రాది గోళములు భూమిచుట్టూ తిరుగుతూన్నాయి అన్నాడు. అక్కడ ఒక్క విచిత్రము వచ్చిపడింది. శుక్రుడూ, గురుడూ, అంగారకుడూ, శని, అన్న ఖగోళములు నక్షత్రాకాశములో పడమర నుంచి తూర్పునకు ప్రయాణిస్తూ, ఆగి వెనక్కి జరిగి కొంతదూరము వెళ్ళి, మళ్ళీ యథాప్రకారము ముందుకి సాగుతాయి. "ఖగోళాలు ఆగి వెనక్కి తిరుగుతాయి" అనడము వికృతముగా కనబడి, టోలెమీ అన్నాడు గదా : "భూమి కేంద్రమందున్నది. భూమిచుట్టూ ఖగోళ మార్గముల కేంద్రాలు తిరుగుతాయి, ఖగోళాలు ఈ కేంద్రాల చుట్టూ వర్తుల మార్గాల్లో తిరుగుతాయి" అన్నాడు. భూమిచుట్టూ చంద్ర పరిధి బుధుని పరిధి, శుక్రుని పరిధీ ఉన్నాయి. ఈ పరిధులలో, చక్రాకార మార్గంలో తిరిగే అసలు ఖగోళాల వర్తుల మార్గ కేంద్రాలు మాత్రమే జరుగుతాయట ! (గోళాలు కాదు, గోళ మార్గాల కేంద్రాలు) ఈ గమనము మహా విపరీతము

కోపర్నికస్ అనే పోలెండు సిద్ధాంతి—విద్య నేర్వడానికని క్రైస్తవ సన్యాసి అయినవాడు—ఈ గమనమును సర్దడానికి యత్నించాడు. ఆ రోజులలో చదవను నేర్చేది ముఖ్యముగా మత సేవకులకే. కనుక గ్రంథపఠనము చెయ్యాలంటే మత సేవకుడు అవవలసినదే. కోపర్నికసు అంతే చేశాడు. అయితే మత గ్రంథాలతోబాటు జ్యోతిశ్శాస్త్రము కూడా నేర్చాడు. భూమితో సహా గ్రహాలన్నీ సూర్యుడిచుట్టూ తిరుగుతూన్నాయి అనుకుంటే తిరోగమనముల అక్కరలేకుండా పురోగమనమే మిగిలింది గ్రహాలకి తిరోగమన మన్నది భూమి గమనానికీ, గ్రహముల గమనానికీ గల తేడా వల్ల దృశ్యమానమయ్యే విభ్రమము మాత్రమే కాని, వాస్తవంగా ఉన్నట్టిది కాదు అన్నాడు కోపర్నికసు

ఈ తీర్మానాల్ని పుస్తకరూపంగా ప్రచురించే కాలానికి కోపర్నికసు మరణోన్ముఖుడయ్యాడు. మతాధికారులు ఆ పుస్తకములోని విప్లవకర అభిప్రాయాల్ని ఒక పట్టాన గుర్తించలేదు.

గుర్తించిన వెంటనే భూమి గొప్పదనమూ భూమిమీద భగవంతుడు మొదట సృష్టించినాడన్న ఆదాము, అవ్వల ప్రాముఖ్యమూ (ఇతర గ్రహాలలోనూ సృష్టి ఉండవచ్చును గదా !) తద్వారా తమ ప్రాముఖ్యమూ ఎగిరిపోతాయని గ్రహించారు, కోపర్నికసు బోధనలను బహిష్కరించారు. అవి బోధించినవారిని క్రూరంగా శిక్షించారు.

గయార్డనో బ్రూనో ఈ కారణమువల్లనే ఇటలీ నుంచి స్విట్జర్లాండుకు తప్పించుకువెళ్ళిపోయినాడు. అక్కడ స్వేచ్ఛగా తన నమ్మకాలను ప్రచారము చేశాడు. సూర్యుడు కూడా తన చుట్టూ తాను తిరుగుతున్నాడనీ, గ్రహాలు ఈ కనబడేవే కాక ఇంకా ఉంటాయనీ, నక్షత్రాలు సూర్యుని వంటివనీ, వాటికి గ్రహాలు ఉండవచ్చుననీ, విశ్వము అనంతమనీ బోధించాడు బ్రూనో.

మతాధికారులు ఎక్కడ ప్రతిబంధకము కల్పించినా ఇంకొక దేశములో బోధిస్తూ తిరిగేడు బ్రూనో ఈవిధంగా వారికి గర్భశత్రువూ అయ్యాడు.

చివరకి గయోవన్నీ మోసెనీగో అన్న ఇటాలియన్ జమీందారు గయార్డనోను మోసగించి ఇటలీకి రప్పించి అతనితో కజ్జా పెట్టుకుని 23–5–1592 నాడు మతాధికారులకు ఒప్పగించాడు వారు అతణ్ణి ఎనిమిదేళ్ళు కారాగృహములో బంధించి బాధించారు. "నీ బోధనలు తిరగతోడుకుంటావా లేదా?" అని ఎన్నిమార్లైనా బెదిరించారు. అతడు ఒప్పుకోలేదు. రక్తము చిందించకుండా శిక్షించమన్నారు. ముందు వెళ్ళే రక్త పతాకతో, సైతాను బొమ్మల అంగరఖాతో, కోనుగా ఉన్న టోపీతో అతణ్ణి వధ్యస్థానానికి తీసుకువెళ్ళారు. ఏమి మాటలు చెప్తాడో అని నాలుక చీల్పించారూ, కర్రకు కట్టి కాల్పించారు. మంటలుసోకి మాడుతూన్నా గయార్డనో బ్రూనో బాధ చూపలేదు. అనంతాకాశాన్నే చూశాడు రెప్పవేయక. ★

18-6-1965 శుక్రవారం మొదలు 24-6-1965 గురువారం వరకు.

మేషం : ఈవారం గత వారంకంటే బాగా ఉంటుంది. వృత్తివ్యాపారాల్లో మీ అభివృద్ధికి ఆటంకంగా ఉన్న వ్యవహారాలు మీకు అనుకూలంగా పరిష్కారం కావచ్చును. ఆర్థిక వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. వృత్తిరీత్యా చేసే ప్రయాణాలు ప్రయోజనకరంగా ఉంటాయి. ఉద్యోగంలో మీ మంచితనంవల్లనే అనవసరమైన శ్రమకు గురి కాగలరు. కోర్టు వ్యవహారాల్లో మీరు వూహించని మార్పులు వస్తాయి. రాజకీయ వ్యవహారాల్లో ప్రతిపక్షాల సంచలనం పెరుగుతుంది. కళాకారులకు యోగవంతమైన సమయం.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. మీకు యిష్టంలేకపోయినా, అధిక వ్యయం జరుగుతుంది.

వృషభం : ఈవారం చిత్రంగాఉంటుంది. ప్రయత్నించిన ప్రతి పని నెరవేరుతున్నట్లు కన్పిస్తుంది కాని వారాంతానికి వృత్తి వ్యాపారాల్లో మీరు సాధించిన అభివృద్ధి ఏమీ ఉండకపోవచ్చును. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాల్లో యితరుల జోక్యం వలన ఆటంకాలు వస్తాయి. సమయానికి ఏదో ఒకవిధంగా డబ్బు అందడంవలన అన్ని వ్యవహారాలు ఒడుదుడుకులు లేకుండా నెరవేరతాయి. సాంఘిక కార్యక్రమాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది. సజ్జన సాంగత్యం లభిస్తుంది. మిత్రులకు సహాయం చేస్తారు.

స్త్రీలకు—ఆరోగ్యం ప్రస్తుతం బాగా ఉన్నా నిర్లక్ష్యం చేయతగదు. బంధువులతో భేదాభిప్రాయాలు రావచ్చును.

మిథునం : మీ ఆలోచనలు మీ స్వంత పనుల్లో కంటే యితరుల వ్యవహారాల్లో బాగా పని చేస్తుంటాయి. దీర్ఘకాలానికి ఫలితాన్నిచ్చే వ్యవహారాల్లో మీ దృష్టిని కేంద్రీకరించడంవలన ప్రస్తుతపు వ్యవహారాల్లో తగినంత శ్రద్ధను చూపలేని పరిస్థితి ఏర్పడుతుంది. వృత్తిలో కొంతమంది వ్యక్తులు మీకు ఆశలు కల్పించి తాము ఆనందించడానికి ప్రయత్నిస్తారు. ఉద్యోగంలో మీ పరిస్థితి సామాన్యంగా ఉంటుంది. మొగమాటాలకు లొంగిపోయి డబ్బుకు సంబంధించిన వాగ్దానాలను చేయడంవలన మున్ముందు యిబ్బంది కలుగుతుంది.

స్త్రీలకు — కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. బంధుమిత్రులను కలుసుకొంటారు.

కర్కాటకం : ఈవారం శుభాశుభ మిశ్రమంగా ఉంటుంది. వృత్తి వ్యాపారాల్లో వారం మధ్యలో కొన్ని చికాకులకు గురి కావడంవలన తరువాత కొంత అభివృద్ధిని సాధించినా ఈ వారం అంత సంతృప్తికరంగా ఉండదు. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు సామాన్యంగా ఉంటాయి. వృత్తిలో కొత్తవారి పోటీని ఎదుర్కోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది ఆర్థికంగా మీ స్వంత వ్యవహారాలు బాగానే ఉన్నా, యితరుల నిమిత్తం శ్రమ పొందవలసి వస్తుంది.

మీ	మే	వృ	మి
		గు రా	ర బు శు
శ	వారఫలం		
చం	మహేష్		
	కే		కు

సాహిత్యకళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది. దైవ కార్యాలు నిరాటంకంగా నెరవేరతాయి.

స్త్రీలకు—ఆరోగ్యం బాగానే ఉంటుంది. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి. విలాస వస్తువులు కొంటారు.

సింహం : గ్రహబలం అనుకూలంగా ఉంది. ఇదివరకు మీరు ఎంత ప్రయత్నించినా, నెరవేరని వ్యవహారాలు యిప్పుడు సానుకూలపడతాయి. వృత్తి వ్యాపారాల్లో మీ అభిప్రాయాలు సరియైనవని రుజువు కావడంవలన అధికాదాయంతోపాటు సాటివారిలో గౌరవం కూడా లభిస్తుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు కూడా లాభిస్తాయి. వృత్తిలో నూతనావకాశాల కోసం చేసే ప్రయత్నాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఉద్యోగంలో మీ శక్తిసామర్థ్యాలను అధికారులు గుర్తించగలరు. వారాంతంలో కొద్ది చికాకులు కలుగుతాయి.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. బంధువుల వ్యవహారాల్లో చికాకులు కలగడంవలన మానసికాందోళన కలుగుతుంది.

కన్య : ఇప్పుడు మీరు చేసే ప్రయత్నాలవల్ల వెంటనే విశేషమైన ప్రయోజనం ఏమీ లేకపోయినా మున్ముందు తగిన ప్రతిఫలాన్ని పొందగలరు. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలకంటే మీరు స్వంతంగా చేసే వ్యాపారాలు లాభదాయకంగా ఉంటాయి. వృత్తిలో మీరు కొన్ని మొగమాటాలకు లొంగిపోవడంవలన అనవసరమైన శ్రమకు గురి కాగలరు. ఉద్యోగంలో మీ కృషిని అధికారులు గుర్తించగలరు రావలసిన డబ్బు సమయానికి అందకపోవడంవలన వారాంతంలో కొన్ని కార్యక్రమాలు వాయిదా పడతాయి.

స్త్రీలకు—ఆరోగ్యం ఇదివరకటికంటె బాగా ఉంటుంది. సాటివారిలో గౌరవం లభిస్తుంది. పుణ్యకార్యాలు చేస్తారు.

తుల : ఈవారం గతవారం కంటే కొంచెం బాగా ఉన్నా, విశేషమైన అనుకూలతను ఆశించడానికి అవకాశంలేదు. వృత్తి వ్యాపారాల్లో ఇదివరకు మీకు ఆందోళన కలిగించిన వ్యవహారాలు చాలా వరకు పరిష్కారం కాగల సూచనలు ఉన్నాయి వ్యాపార విస్తరణ ప్రయత్నాలు వాయిదా వేయడం మంచిది. వృత్తిరీత్యా చేసే ప్రయాణాలు

> **ఈ వారం ధరలు**
>
> అపరాల ధరలు వారం ప్రారంభంలో కొంచెం తగ్గి మరల పెరుగుతాయి. బెల్లం ధరలో పెద్ద మార్పులు రావు. చింతపండు ధర కొంచెం పెరుగుతుంది. మిర్చి ధర కూడా చురుకుగా ఉంటుంది. నూనె, నువ్వుల ధరలు వారం ప్రారంభంలో కొంచెం పెరిగి నిలకడగా ఉంటాయి.

కొంచెం శ్రమమీద ఫలిస్తాయి. కొన్ని వ్యవహారాల్లో అనుకోని వ్యయం జరగడంవలన ఆర్థికంగా ఒత్తిడి కలుగవచ్చును. అనుకూల వార్తలను వింటారు. విద్యా వైజ్ఞానిక రంగాల్లో కృషిచేసే వారికి యోగవంతమైన సమయం.

స్త్రీలకు—కుటుంబ కార్యక్రమాలు సామాన్యంగా ఉంటాయి. సాంఘిక వ్యవహారాల్లో ప్రముఖ పాత్రను నిర్వహించగలరు.

వృశ్చికం : ప్రతి వ్యవహారంలోను మీకు ఏదో ఒక సందేహం కలుగుతుండడంవలన సాహసించి ఏ పని చేయలేరు కానీ, తరువాత మీ సందేహాలు సరియైనవేనని రుజువు కావడంవలన ఏ పని చేయక పోవడమే సంతృప్తికరంగా ఉంటుంది. భాగస్వాములతో స్వల్ప భేదాభిప్రాయాలు రాగల సూచనలు ఉన్నాయి. వృత్తిలో ప్రయోజనంగల పరిచయాలు ఏర్పడతాయి. ఉద్యోగంలో మీరు యితరులను నొప్పించడానికి వెనుకంజ వేయడంవలన మీరే శ్రమకు గురి కాగలరు. మిత్రులకు సహాయం చేస్తారు. వైద్యులకు మంచి సమయం.

స్త్రీలకు—ఆరోగ్యం సంతృప్తికరంగా ఉంటుంది. సాహిత్యకళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. సంతోషకరమైన వార్తలను వింటారు.

ధనుస్సు : ఈవారం సామాన్యంగా ఉంటుంది. కొన్ని వ్యవహారాలు సులువుగా నెరవేరినా, మరికొన్ని వ్యవహారాల్లో అవాంఛనీయమైన పరిస్థితులు ఏర్పడతాయి. మీరు యిదివరకు జరిపిన ఆర్థిక వ్యవహారాల్లో చికాకు కలగవచ్చును. సాహసముతో కూడిన వ్యవహారాల్లో యితరుల జోక్యం వలన నష్టం రావచ్చును. ఉద్యోగంలో అనుకూల వార్తలను వింటారు. స్థిరాస్తి వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఆరోగ్యం ప్రస్తుతం బాగా ఉన్నా శరీర శ్రమతో కూడిన కార్యక్రమాలు పనికిరావు ప్రయాణాలు ప్రయోజనకరంగా ఉంటాయి.

స్త్రీలకు—కుటుంబ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. బంధువులకు సహాయం చేస్తారు

మకరం : గతవారంలో ఏవో కారణాలవలన నిలిచిపోయిన వ్యవహారాలను యిప్పుడు పూర్తిచేయడం వలన ఈవారం సంతృప్తికరంగా ఉంటుంది భారీయెత్తున చేసే వ్యాపారాల్లో మీ ఆలోచనలకు తగిన అవకాశాలు లభిస్తాయి రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. వృత్తిరీత్యా చేసే




మేలైనవాటినే కోరేవారు ఎల్లప్పుడూ బ్రూక్ బాండ్ టీనే ఎందుకు కావాలంటారో ?

టీ త్రాగే చాలామందిని అది బాగుందని మెప్పించడం, సంతృప్తి పరచడం అంత సులభం కాదని బ్రూక్ బాండ్ వారికి ఎప్పుడో తెల్సు. అంటే రుచి, సువాసన, చిక్కదనం కూడినట్లుండాలి. అందుకే బ్రూక్ బాండ్ వారు టీ బ్లెండింగును ఓ కళగా భావించి గత 80 ఏండ్లుగా ఎంతో నేర్పుతో చేస్తున్నారు.

మీకు పూర్తి సంతృప్తినిచ్చే బ్లెండు ఇవ్వడానికి బ్రూక్ బాండ్ వారి టీ టేస్టర్లు రోజూ 800 పైచిలుకు రకరకాల తేయాకును మాదిరి చూస్తారు. కొన్ని రకాలు చిక్కదనాన్నిస్తే, మరికొన్ని సువాసన నిస్తాయి. అన్నీ కలిసి మీకు సంతృప్తినిచ్చే కమ్మని టీ నిస్తాయి.

బ్రూక్ బాండ్ నిపుణులు సాటిలేనివారి నేర్పుం అనుభవాలతో టీలను బ్లెండు చేస్తారు గనుకనే మీకు నచ్చిన బ్రూక్ బాండ్ బ్లెండు తిరుగులేని సువాసన, కమ్మదనాలతో ఎప్పుడంటే అప్పుడు లభిస్తుంది. బ్రూక్ బాండ్ అంటే పరిశుద్ధమైన సాటిలేని తాజా టీ అని హామీ. ఏమంటే అది ఆరోగ్యప్రదమగు రీతిని గాలి చొరలేని డబ్బాలలో ప్యాకెట్లలో మీకు లభిస్తోంది.

మిమ్మల్ని సంతృప్తిపరచడం ఎంత కష్టమో తెల్సా? ఆ కష్ట నిష్ఠూరాలు, కిటుకు బ్రూక్ బాండ్‌కే తెల్సు. నిత్యావసరాలకు మేలైనవే కాని వాడే మీలాంటి అనేకమందికోసం బ్రూక్ బాండ్ వారు టీలను బ్లెండు చేస్తున్నారు.



ప్రయాణాలు కొంచెం శ్రమమీద ఫలిస్తాయి. ఉద్యోగంలో మీ పరిస్థితి సామాన్యంగా ఉంటుంది. రాజకీయ వ్యవహారాల్లో ప్రతిపక్షాలు బలహీనపడే సంఘటనలు జరుగుతాయి. దైవకార్యాలు నిరాటంకంగా నెరవేరతాయి.

స్త్రీలకు—ఆరోగ్యం సంతృప్తికరంగా ఉంటుంది. ఎవరితోనూ మాటపట్టింపులకు దిగడం మంచిది కాదు.

కుంభం : ఈవారం అన్నివిధాలా ప్రోత్సాహకరంగా ఉంటుంది. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాల్లో కొంచెం యిబ్బంది కలగవచ్చును కాని మీరు స్వంతంగా చేసే వ్యాపారాలు లాభదాయకంగా ఉంటాయి. వృత్తి వ్యాపారాల్లో మీకు ముస్కుందు లాభించగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధించగలరు. వృత్తిలో అధిక వ్యయం జరిగినా తగిన ప్రతిఫలం కూడా ఉంటుంది. ఉద్యోగంలో అనుకూలవార్తలను వింటారు. సాహసముతో కూడిన వ్యవహారాలు కూడా లాభిస్తాయి. సాంఘిక కార్యక్రమాలు అనుకూలంగా ఉంటాయి. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి

వారఫలం

స్త్రీలకు— కుటుంబ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరతాయి. అలంకార వస్తువులు కొంటారు.

మీనం : ఈవారం ప్రారంభంలో వృత్తి వ్యాపారాల్లో కొన్ని చికాకులు కలుగవచ్చును కాని వారం తానికి అన్ని వ్యవహారాల్లోను తగినంత అభివృద్ధిని సాధించగలరు వారం ప్రారంభంలో ముఖ్యమైన వ్యవహారాలు భాగస్వాముల నిర్ణయానికి వదలి వేయడం మంచిది. వృత్తిలో సాటివారి పోటీని ఎదుర్కొని విజయాన్ని సాధించగలరు. ఉద్యోగంలో కార్యభారం పెరిగినా, మీ కృషిని అధికారులు గుర్తించగలరు. అధికారులవలన జరగవలసిన వ్యవహారాల్లో యిదివరకు ఏర్పడిన ఆటంకాలు తొలగిపోతాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది

స్త్రీలకు—ఆరోగ్యం సామాన్యంగా ఉన్నా, కొంచెం బలహీనత కన్పిస్తుంది ప్రయాణాలు వాయిదా వేయడం మంచిది. ★

జన్మదినఫలం

జూన్-18

ఇటువంటి సమయాలు జీవితంలో చాలా అరుదుగా వస్తాయి. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలి అన్నట్లుగా మీ భవిష్యత్తుకు సంబంధించిన దీర్ఘకాలిక ప్రణాళికలు ఆరంభించడానికి అనువైన సమయం. వృత్తి వ్యాపారాల్లో ఆదాయము, అంతస్తు కూడా పెరుగుతాయి. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. ఉద్యోగంలో ఉన్నతస్థానం లభించడానికి ఇదివరకు ఏర్పడిన అవరోధాలు తొలగిపోతాయి. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. సాంఘిక వ్యవహారాల్లో నూతన గౌరవాన్ని పొందగలరు. విద్యార్థులకు జ్ఞాపకం రావచ్చును.

జూన్-19

ఈ సంవత్సరం శుభాశుభ మిశ్రమంగా ఉంటుంది వృత్తి వ్యాపారాల్లో సంవత్సరారంభంలో కొన్ని చికాకులు కలిగినా, సంవత్సరాంతానికి అనుకూల పరిస్థితులు ఏర్పడుతాయి మీరు స్వంతంగా చేసే వ్యాపారాల కంటె భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు లాభదాయకంగా ఉంటాయి వృత్తిలో కొత్తవారి పోటీని ఎదుర్కోవలసి రావడంవలన మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి ఉద్యోగంలో మీరు యిదివరకు జరిపిన వ్యవహారాలవల్ల కొన్ని చికాకులు ఏర్పడతాయి కోర్టు వ్యవహారాలు బాగా ఉంటాయి కుటుంబ వ్యవహారాల్లో భేదాభిప్రాయాలు వస్తాయి. విద్యార్థులు సాధారణంగా కృతార్థులు కాగలరు

జూన్-20

వృత్తి వ్యాపారాల్లో ఈ సంవత్సరం క్రమాభివృద్ధిని సాధించగలరు సంవత్సరం ప్రారంభంలో మీరు చేసే ప్రయత్నాలు కొన్ని వ్యర్థమై పోయినట్లు కన్పిస్తాయిగాని వాటి ప్రయోజనాన్ని మీరు ముస్కుందు తప్పకుండా పొందగలరు. ఆర్థిక వ్యవహారాలు బాగానే ఉన్నా, రావలసిన డబ్బుమీద ఆధారపడి యితరులకు వాగ్దానాలు చేయడం తగదు. వృత్తిరీత్యా చేసే ప్రయాణాలు ప్రయోజనకరంగా ఉంటాయి. ఉద్యోగంలో ఆకస్మికంగా స్థానచలనం కలుగవచ్చును స్వల్ప అనారోగ్యం చేస్తుంది కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది విద్యా వైజ్ఞానికరంగాల్లో మీ కృషి రాణిస్తుంది విద్యార్థులు మంచి మార్కులతో కృతార్థులు కాగలరు.

జూన్-21

గ్రహబలం బాగా ఉంది ఈ సంవత్సరం మీరు జరిపే వ్యవహారాల ప్రభావం రాబోయే సంవత్సరాలమీద కూడా ఉంటుంది కాబట్టి అన్ని వ్యవహారాల్లోను జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం దీర్ఘకాలానికి ఫలితాన్ని యిచ్చే భారీ వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి సంవత్సరం మధ్యలో సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది వృత్తి ఉద్యోగాలకు సంబంధించిన విద్యలో ఉత్తీర్ణులు కాగలరు ఆరోగ్యం బాగానే ఉన్నా, అప్పుడప్పుడు కొనసికాలదోషం కలుగుతుంది. కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి రాజకీయ వ్యవహారాల్లో అనుకూలత లభిస్తుంది విద్యార్థులకు సెప్టెంబరు పరీక్షలు అనుకూలంగా ఉంటాయి.

జూన్-22

వృత్తి వ్యాపారాల్లో అవసరానికి కొంతమంది మిత్రుల సహకారం లభించడంవలన ఈ సంవత్సరం తగిన అభివృద్ధిని సాధించడానికి అవకాశం ఉంది వ్యాపారంలో అప్పుడప్పుడు కొద్ది చికాకులు వస్తాయి వృత్తిలో మీ ఎదుట పొగడుతూ చాటున దూషించే వ్యక్తులతో వ్యవహరించవలసి వస్తుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు అంతగా రాణించవు. ఉద్యోగంలో ఎవరినీ విశేషంగా నమ్మి వ్యవహరించడం మంచిదికాదు. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. మీ ఆరోగ్యం బాగానే ఉన్నా సంతానానికి అనారోగ్యం చేస్తుంది. కుటుంబంలో శుభకార్యాలు నెరవేరతాయి. అలంకార వస్తువులు కొంటారు విద్యార్థులు సుఖంగా కృతార్థులు కాగలరు

జూన్-23

వృత్తి వ్యాపారాల్లో కొంతమంది మిత్రులు మిమ్మల్ని వ్యతిరేకించడంవలన మీ కార్యక్రమాలను అప్పుడప్పుడు మార్చుకోవలసి ఉంటుంది కాని మొత్తంమీద ఈ సంవత్సరం గత సంవత్సరం కంటే అనుకూలంగా ఉంటుంది సంవత్సరం మధ్యలో జరిపే వ్యవహారాలవల్ల కొంత డబ్బు చిక్కుబడిపోయే ప్రమాదం ఉంది భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాల్లో ఆదాయం బాగా ఉంటుంది. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. ఉద్యోగంలో మీరు మొగమాటాలకు లొంగిపోవడంవలన కార్యభారం పెరుగుతుంది. ఆరోగ్యం బాగానే ఉంటుంది శుభమూలంగా ధనవ్యయం జరుగుతుంది. విద్యార్థులు సామాన్యంగా కృతార్థులు కావచ్చును.

జూన్-24

ఈ సంవత్సరం అనుకూలంగా ఉంటుంది. వృత్తి వ్యాపారాల్లో మీ అభిప్రాయాలు సరియైనవని రుజువు కావడంవల్ల అధికాదాయమే కాకుండా విజయాన్ని సాధించామనే సంతృప్తి కూడా లభిస్తుంది భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాల్లో స్వల్ప భేదాభిప్రాయాలు వచ్చినా, వాటివల్ల ఏ వ్యవహారమూ నిలచిపోదు. సాహసముతో కూడిన వ్యవహారాలు కూడా లాభించగల సూచనలు ఉన్నాయి. వృత్తిలో మీ పరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది ఉద్యోగంలో అనుకూలమైన మార్పులు వస్తాయి. ఆరోగ్యం బాగానే ఉన్నా, అప్పుడప్పుడు ఉష్ణాధిక్యత కన్పించవచ్చును. సాంఘిక వ్యవహారాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది. విద్యార్థులకు సెప్టెంబరు పరీక్షలు బాగా ఉంటాయి. ★

సీరియల్

పసిడి మనసులు



హరికిషన్

3

"అట్లా రాత్రిళ్ళు కబుర్లాడుకుందామా రఘూ" అన్నది జ్యోతి.

"అట్లానే" అంటూ ఆమెను సమర్థించాడు రఘు

తారమబ్బులతో ఒడివాన కురిసి వెలసిన నిర్మలాకాశంలా ఉంది జ్యోతి మనస్సు. ఆ నిర్మలాకాశంలో చందమామ చల్లగా నవ్వుతున్నాడు నక్షత్రాలు మినుకు మినుకుమంటూ మధ్య మధ్య తళుక్కున మెరుస్తున్నయ్యి.

"ఈ అయిదారు రోజులనుండి నాతో మాట్లాడ్డం లేదేం రఘూ?"

"నువ్వు మాత్రం మాట్లాడుతున్నావా, నాదే తప్పు ఉన్నదే అనుకో. నన్ను దిద్దుకునే అధికారం నీకు ఎప్పుడూ ఉన్నదిగా" అన్నాడు రఘు.

ఎదురుగుండా ఉన్న రైల్వే ఇంజనీరు బంగాళా, కిందుగా కనిపించింది. బంగాళా చుట్టూ పెద్ద తోట. ఆ తోటలో నెమలి పురి విప్పి నాట్యం చేస్తున్నట్లుగా తిరుగుతున్నది వరండాలో కుక్కను చూసి పరుగెత్తుతూ చెట్లచాటుకు పోయింది నెమలి. అక్కడున్న తోటమాలిని చూసి మళ్లా పురి విప్పింది నెమలి

"అంకారం ఏమిటి రఘూ. ఆ మాట నాకు బావుండలేదు" అన్నది జ్యోతి.

"పోనీ నువ్వు అన్యాయమని ఒప్పించే చల్లని, తియ్యనిమాట. ఒక్కమాటలో నన్ను ప్రసన్నుడ్ని చేసుకోలేక పోయావు కదూ."

జ్యోతి కళ్లు సిగ్గుతో మిలమిల్లాడాయి

"తప్పే రఘూ. నేను మాట్లాడలేదని నువ్వు బాధపడ్డావు. అంతేకదూ" అన్నది జ్యోతి

"అవును"

"నేను ఏడ్చాను. ఆ కన్నీటిలో నాలోని పిరికితనం, భయం, ఆందోళన కొట్టుకుపోయినయ్యి. చివరికి నా మనస్సే నాకు ధైర్యం చెప్పింది"

"అంత అధైర్యం ఎందుక్కలిగింది" మనస్సు చిక్కబట్టుకుని అడిగాడు రఘు.

"ఏమిటో, ఎందుకో నాకే తెలియ్దు"

"పిచ్చిపిల్లా, ఇప్పుడా భయం తీరిందా."

"ఆహా, అసలు నీ మనస్సుని పీడిస్తున్న ఆ విషయము ఏమిటి రఘూ?"

పెదవులు కొరుక్కుంటూ "చెప్పనా" అన్నాడు రఘు. చెప్పమన్నట్లు తలవూపింది జ్యోతి.

"ఆరోజున మా అమ్మ నీకు పరిచయం చేసిందే ఒకావిడని ....."

"కాదు, మీ అమ్మగారు నన్నే ఆవిడకు పరిచయం చేశారు. ఆవిడగారు నావైపు కొరకొర లాడుతూ చూశారు. నా మనస్సు బాధపడింది. ఆవిడకు నేనేం అన్యాయం చేశానని."

"మరి ఈ ఒక్క ముక్కా విను. ఆవిడ మా మేనత్త. మా నాన్నగారి చెల్లెలు. ఆవిడకు సరళా అని, నీ ఈడుదే ఒక్కగానొక్క కూతురుంది. చాలా తెలివికలది. బుద్ధిమంతురాలు. మెట్రిక్ ప్యాసయింది. అంత పొడుగూ కాదు, అంత పొట్టీ కాదు. అంత లావూ కాదు, అంత సన్నమూ కాదు ...."

జ్యోతి గుండెల్లో రాయి పడ్డది. సంతోషం సన్నగిల్లింది తెలియని దిగులు మనస్సులో ప్రవేశించింది ఉద్వేగం కట్టలు తెంచుకుని కళ్ళు చెమ్మగిల్లినయ్యి మునిపళ్లతో క్రింది పెదవిని కొరుక్కుంటూ "అంత అందంగా ఉంటుందా సరళ" అన్నది. మళ్ళా అంతలోనే కళ్ళు తుడ్చుకుని పొంగి పొర్లి వచ్చే దుఃఖాన్ని మనస్సులోనే నిల్పుకుని "నాకన్న సరళ బావుంటుందా రఘూ" అన్నది

రఘు ఆశ్చర్యపోయాడు జ్యోతి హృదయం మరోసారి తెల్సుకున్నాడు ఆమె పెదవులు వణుకుతున్నయ్యి. మరొక్కమాటలో బావురుమనే దానిలా ఉంది

"పిచ్చిపిల్ల" అనుకున్నాడు మనస్సులో. అంచనాకు అందని అనుమానాలతో మనస్సు నింపుకుని, అందచందా లొలకబోసే ముఖారవిందాన్ని అనుమానపు పొరతో కప్పుకుని, ఆత్మాభిమానం దెబ్బ తిన్నదానిలా బాధపడుతున్న జ్యోతిని చూసేసరికి రఘుకి అమిత జాలి కలిగింది.

"జ్యోతీ."

అప్రతిభురాలై అతనివైపు చూసింది. ఎదుటగా ఇంజనీరుగారి తోటలో లేడిపిల్ల, గంతులు వేస్తూ పొలిగిన్నెలో మూతి పెట్టింది లేడిని చూస్తూ నిల్చుంది నెమలి ఆ రెంటినీ చూసి ఆనందంతో చప్పట్లుకొడుతూ తండ్రికి చూపిస్తున్నది ఇంజనీరుగారమ్మాయి పదేళ్ల పిల్ల సరోజ.

"సరళ చాలా నల్లగా ఉంటుంది జ్యోతి స్వభావం సరళమైనదయినా స్వరూపం సరస సల్లాపాలకు తగినట్లుగా తీర్చిదిద్దలేదా సృష్టికర్త."

అన్నాడు.

జ్యోతి హృదయంలో ఆనందజ్యోతులు వెలిగాయి కళ్ళు కాంతు లీనినయ్యి. మనస్సు కుదుట పడ్డది.

"మా మేనత్తకు, సరళను నాకిచ్చి చెయ్యాలని ఉంది. అది సహజమైన కోరికే కదా. మా నాన్నగారిక్కూడా ఇష్టమే." అన్నాడు రఘు ముభావంగా.

ప్రశాంతంగా, నిర్మలంగా ఉన్న మానస సరోవరంలో పెద్ద రాయి విసరినట్లయింది. సుళ్ళు తిరిగే తరంగాల మాదిరే ఉంది జ్యోతి మానసిక ఆవేదన. రఘు ఒక్కసారి కాకుండా మళ్లీమళ్లీగా తనను చిత్రవధ చేస్తున్నా డనుకుంది.

"మంచిదేగా రఘూ. మేనత్త కూతురు బావను చేసుకోక ఎవరిని చేపట్టుతుంది. అయినవాళ్లందరికీ ఇష్టమైనప్పుడు ఇంక అనుమాన మెందుకు" అన్నది జ్యోతి, మానసిక ఉద్వేగాన్ని మరల్చుకునేందుకు ప్రయత్నిస్తూ. మేఘావృతమైన ఆకాశంలా ఉంది ఆమె మనస్సు. ఎప్పుడయినా వర్షించవచ్చు

"వెనక ఎవరో ఒక సామెత చెప్పారు మా అబ్బాయివద్ద తొంభై ఎనిమిది మంచి లక్షణాలున్నయ్యి. రెండు మాత్రమే అంత మంచి లక్షణాలు కావు అన్నాట్ట పెళ్లికూతురు తండ్రితో వరుని తండ్రి. రెండే కదా మంచి లక్షణాలు కానిది, ఫరవాలేదనుకున్నాడు పెళ్లికూతురు తండ్రి. తీరా తాంబూలాలు పుచ్చుకోబోయే ముందు ఆ రెండు లక్షణాలూ ఏమిటో చెప్పాట్ట మొదటిది తనకు తోచదు, రెండోది ఒకళ్లు చెప్పేది ఏమాత్రం వినడు. బావుందికదూ" అన్నాడు రఘు.

జ్యోతి నవ్వింది. ఆ నవ్వులో కారుమబ్బులు కరిగిపోలేదు.

"పిచ్చిపిల్లా సరళను చేసుకోటానికి నాకూ, మా అమ్మకూ ఇష్టంలేదు మా ఇంటికోడలయ్యే అర్హత ఒక్క జ్యోతి అనే అమ్మాయికే ఉందని మా అమ్మ అంచనా."

జ్యోతి సిగ్గుతో కుంచించుకుపోయింది సంతోషమనే పట్టుచీరె పసందుగా ధరించింది. ఆనందమనే అందమైన పట్టుచోళీ ధరించింది. శృంగారమనే బంగారు గాజులను చేతులకు వేసుకుంది. మిలమిల లాడే నేత్రద్వయంలో వెయ్యి విద్యుద్దీప కాంతులు వెలిగినయ్యి. భావతరంగాలు ఉవ్వెత్తుగా లేచి హృదయపు టంచులను తాకి ప్రణయఘోష పెట్టినయ్యి. ఆమె సుందరవదనము నందగోపుని చూచిన రాధిక వదనంలా విప్పారి కోటి లావణ్యాలను సంతరించుకుని నేత్రపర్వంగా ఉన్నది.

"జ్యోతీ"

"ఊ" కంఠంలోని మాధుర్యాన్నంతా ఈ పలుకులోనే మేళవింపచేసింది జ్యోతి.

"కాని, మానాన్న చండశాసనుడు కాదు. చెల్లెలి కంటి తడి చూసి కరిగిపోతాడు. మా అత్త మనస్సు బాధపడటం ఆయనకు సుతరాం ఇష్టంలేదు" అన్నాడు రఘు నవ్వుతూ.

జ్యోతి ముఖం వెలవెల బోయింది.

ఆనాటితో ఆ సంభాషణ ముగిసింది.

జరిగిన సంగతి తల్లితో చెప్పింది.

రత్న హృదయంలో ఆవేదన గూడుకట్టుకుంది

జ్యోతి జీవితం ఇలాంటి సంఘటనలతో నలిగిపోకూడదు, ఇది సహించరాని సంఘటన.

ఆరోజునుంచీ జ్యోతితో ఎప్పుడూ అంటూనే ఉండేది రత్న.

"జ్యోతీ, ఆంతర్యాలూ, అంతఃకరణాలూ నప్పుకున్నా వెనకముందులు ఆలోచించకుండా ఆత్మార్పణ చేసుకోటం ఆడదానికి తగనిపని తల్లీ! హృదయాల్లో చోటున్నా వాటిల్లో ఎవ్వరూ కాపురాలు చెయ్యరు. ఇంటిలో చోటు లేకపోతే హృదయమే మాన్యగృహ మౌతుంది. రఘుకి మేనరికం ఉన్న సంగతి తెల్సింతరువాతనైనా నీ మనస్సును నీ అదుపులో పెట్టుకుని హృదయానికి హద్దులు సృష్టించుకోవాల్సింది."

జ్యోతి మనస్సు తల్లడిల్లిపోయి తల్లి వడిలో తలదాచుకుని ఆలోచనలను కన్నీటితో కడిగివేసేది. కాని, మనస్సు తనదారిని తాను విహరించేది.

నాలుగు రోజులు గడిచాయి. జ్యోతి ఒక రోజున రఘు ఇంటికి వెళ్ళింది. ఆ సమయంలో రఘు ఉండడని జ్యోతికి తెల్సు. కాని, రఘు తల్లితో చనువుగా మాట్లాడాలని జ్యోతి కాంక్ష.

జ్యోతి మేడమీదికి వెళ్ళంగానే రఘు తల్లి ఒక అమ్మాయితో మాట్లాడుతూ కనిపించింది. ఆ అమ్మాయి ఎవరో వెంటనే పోల్చుకుంది జ్యోతి.

"రామ్మా, రా జ్యోతీ. కులాసాగా ఉన్నావా, బొత్తిగా మా ఇంటికి రావటమే మానేశావే" అన్నది రఘు తల్లి నాగమణి.

జ్యోతి ఆ అమ్మాయిని కన్నార్పకుండా చూసింది. రఘు చెప్పింది నిజమే ననిపించింది. సరళ నిజంగా అందవిహీనురాలనే చెప్పాలి. ఎంత మేనత్త కూతురయినా ఈపిల్లను రఘు ఎన్నడూ పెళ్లిచేసుకోడు అనే అభిప్రాయానికి వచ్చింది జ్యోతి. ఆ భావం కలగగానే ఎందుకో మనస్సు తేలిక పడినట్లుగా తనలో నవ్వుకుంది.

"ఈ అమ్మాయి ....." అర్ధోక్తితోనే ఆగింది జ్యోతి.

"ఈ అమ్మాయి సరళ మావారి చెల్లెలి కూతురు. అంటే రఘుకి మేనత్త కూతురు" అన్న దావిడ

జ్యోతికి నమస్కరించింది సరళ

"చిన్నవాళ్ళు ఈ కాలపు పిల్లలు మీ ఇద్దరూ మాట్లాడుకోండి ఇంతలోకి కాస్త కాఫీ తెస్తా" అంటూ వెళ్ళింది నాగమణి

జ్యోతిని చూస్తూనే మనస్సులో ముసురుకున్న భావాలకు సమాధానం దొరక్క మథనపడసాగింది సరళ.

"ఏం చదువుతున్నారు" జ్యోతి వేసిన ప్రశ్న.

"మెట్రిక్ పాసయి మానేశాను."

జ్యోతి రఘు స్నేహితురాలని తెల్సుకున్నది కనుక చదువు సంగతి అడగలేదు సరళ.

"మా బావ రఘూ మీకు తెల్సునా !"

మనస్సుండబట్టక అడిగేసింది సరళ. కాని వెంటనే సంబాళించుకుని ఈ ప్రశ్న ఎందుకు వేశానా అనుకుంది.

"మీ బావ రఘు నాకు కొద్దిగా తెల్సు. మీ బావకన్న మీ అత్తయ్యగారితోనే నా పరిచయం జాస్తి" అన్నది జ్యోతి తెలివిగా తప్పుకున్నా ననుకుంది జ్యోతి. ఈ మాటకు నవ్వుకుంది సరళ.

"రఘూ బావ ఎక్కడికో వెళ్ళాడు. బహుశా సినిమాకేనేమో" అన్నది సరళ.

"మీరూ వెళ్ళలేదేం" అన్నది జ్యోతి.

"బావతో సినిమాకు వెళ్ళాలనే ఉద్దేశ్యం నాకు లేదు"

ముభావకంగా అన్నది సరళ. ఇంక వారిద్దరి మధ్యా సంభాషణ సాగలేదు.

నాగమణి కాఫీ తెచ్చింది రెండు కప్పుల్లో. ఇద్దరికీ యిచ్చింది. ఇద్దరూ మాట్లాడకుండా

పసిడి మనసులు

కాఫీ తాగుతున్నారు. కళ్ళార్పకుండా ఇద్దరివైపూ చూడసాగింది నాగమణి. జ్యోతి మిలమిల మెరిసే పుత్తడిబొమ్మ. మాటల్లో, చదువుల్లో, అందంలో అబ్బాయికి తగింది అనుకుంది. సరళవైపు చూసింది. అమాయికమూ, ఆప్యాయతా సరళకు పెట్టని ఆభరణాలని అనుకున్నది. బంధుత్వం కలుపుకుని బాంధవ్యాన్ని ఇనుమడింప చేసుకోవాలనే సద్భావం ఉన్నా, జ్యోతిని చూసిన మీదట సరళ యొక్క సరళపు భావం ఆమెను సంతృప్తిపరచ లేకపోయింది. ఈ ఇద్దరిలో ఎవర్ని కోడలుగా ఎంచుకోవాలో ఆవిడ ఒక నిశ్చయానికి రాలేకపోయింది. ఈ బాధ్యతను కొడుక్కే వదిలేసినట్లుగా ఆవిడ నిట్టూర్చి మరొక్కసారి వాళ్ళిద్దరివైపు చూసింది. ఆమె మనస్సులోని అంతర్యాన్ని వారిద్దరూ చూచాయగా గ్రహించగలిగినా ఏమీ మాట్లాడలేక పోయారు

ఇంటికి వచ్చాక తల్లితో ఈ కబుర్లన్నీ చెప్పింది జ్యోతి. రత్న ఏమీ మాట్లాడలేదు. విని వూరుకున్నది. తల్లి అభిప్రాయం ఏమిటో తెల్సుకోవాలని ఆశించింది జ్యోతి. ఆమె ఏమీ మాట్లాడక పోయేసరికి ఖిన్నురాలై తన గదిలోకి వెళ్లిపోయింది.

రాత్రి ఏడు గంటలు దాటినా జ్యోతి గదిలో నుంచి ఇవతలికి రాలేదు ఏమిటో ఆలోచనలు, ఏదో దిగులు, ఏదో పెగొట్టుకున్న వెలితి.

"రఘుని నేనెందుకు ప్రేమించాలి. అతనితో ఇంత సన్నిహితంగా నేనెందుకు మసులుకోవాలి. చదువుసంధ్యల్లో మునిగి తేలవలసిన ఈ తరుణంలో నేను ప్రేమపాఠాలు వల్లెవేస్తూ ఉండటం నిజంగా నా తప్పే. మనిష్ని కళ్లెంలేని గుర్రంలాంటి దయినా మణి మాణిక్యాలూ, ధన ధాన్యాదులూ, వస్తు వాహనాలకన్నా ఎంతో విలువయినది. ఒక్క చీర కొంటానికి ఒక్క వస్తువు కొనటానికి, ఒక్క ఆభరణం చేయించుకోటానికి నలుగురి సలహా అడిగి, నాలుగు కొట్లు తిరిగి అందరికీ నచ్చిన వాటినే ఎంచుకుంటామే! అలాంటిది వెనక ముందులు ఆలోచించకుండా, కనీసం అమ్మ సలహా అయినా తీసుకోకుండా ప్రాణంకన్న విలువైన జీవిత భాగస్వామిని ఎంచుకోటంలో నేను ఎందుకు తొందరపడాలి? మనసిచ్చి, మమతను చంపుకోలేక ఇట్లా మధనపడి సతమత మవటం ఎందుకు? ఈ తప్పంతా నాదే, నిజంగా నేను తొందరపడ్డాను. ఈ శాస్తి నాకు జరుగవలసిందే. సరళ మేనత్త కూతురు. ఆ అమ్మాయి ఉండగా నే నెవరిని? అయినా మేనమామ కూతుర్ని పెళ్లి చేసుకోవాలి గాని, మేనత్త కూతుర్ని చేసుకోవచ్చా? ఎదురు మేనరికమేమో?" ఇట్లా ఆలోచించి తన ఆలోచనలకు తనే నవ్వుకుంది జ్యోతి.

"లైటయినా వేసుకోకుండా చీకట్లో పడుకున్నావేమే జ్యోతీ" అంటూ స్విచ్చి వేసింది రత్న. నవ్వుతూ తల్లివైపు చూసింది జ్యోతి.

"నీ ఆలోచనలు నాకు తెల్సు జ్యోతీ. నీకు హితబోధలూ, హితోక్తులూ చెప్పి నిన్ను ఊరడించటానికి రాలేదు. కథలూ, నవల్లూ వ్రాసి ప్రైజులు తెచ్చుకునేదానివి. రచనా ప్రపంచంలో అనేక తరహాలుగల నాయకీ నాయకులను సృష్టించి నా

జీవితసమస్యలను పరిష్కరించి, ఆ ప్రేమికుల మధ్య ఎడబాటులేకుండా, వారి జీవితాలు స్వర్గతుల్యంగా ఉండే రీతిగా, నీ రచనల్లో వారి జీవితాలను తీర్చి దిద్దేదానివి అటువంటి నీకు నేను తల్లిగా ఏ సలహా ఇవ్వగలనో, నా మనస్సుకు నాకే అర్థం కావటం లేదు. ఆ బాధ్యత నీకే వదిలేశాను." అన్నది రత్న. మనస్సులో ఏ ఆలోచనలున్నా అవన్నీ పైకి రానివ్వలేదు.

తల్లి అభిప్రాయాలకు ఆశ్చర్యపడింది జ్యోతి. "నా విషయంలో అమ్మ, ఇంత ఉన్నతభావాలు కలిగిఉన్నదా" అనుకున్నది మనస్సులోనే తల్లికి చెయ్యెత్తి నమస్కరించింది

"నా జీవితనావకు నువ్వే చుక్కానివమ్మా. నీయిష్టప్రకారమే నడుచుకుంటాను" అంటూ పొంగి పొర్లుకువచ్చే ఆనందాతిశయంతో తల్లిని కౌగలించుకుంది జ్యోతి.

"జ్యోతి."

"ఏమిటమ్మా."

"ఏమీ లేదమ్మా. నేను రచయిత్రిని కాదు. కాకపోయినా చాలాకాలం క్రిందట కొన్ని పరిస్థితుల్లో నేనూ ఒక నవల వ్రాశాను. అది రాయటానికి నాకు కొన్ని సంవత్సరాలు పట్టింది. అయినా అసంపూర్తిగానే బీరువాలో ఉంచాను. ఇన్ని సంవత్సరాలుగా ఆ నవలను ఎవ్వరికీ చూపించలేదు. మీ అమ్మ వ్రాసిన ఈ నవలను నువ్వు పూర్తిగా చదివి నీ అభిప్రాయం తెలియబరచు. కాని, ఆ నవలను ప్రచురించదలుచుకోలేదు. అది వ్రాతప్రతిగానే నా జీవితాంతం ఉండాలి. తల్లి వ్రాసిన నవలను గురించి పిల్లల అభిప్రాయాలు తెల్సుకోవటం మంచిది కదూ" అన్నది రత్న.

ఈమాట అనంగానే తల్లి చేతుల్లో ఉన్న పుస్తకం లాక్కుని, చిన్నపిల్లలకు బిళ్లలు పెట్టినట్లుగా ఎగిరి గంతులేసింది జ్యోతి. రత్న మెల్లిగా వెళ్లింది.

అప్పటికప్పుడే ఎంతో ఉత్సాహంతో ఆ నవలను చదువసాగింది జ్యోతి.

* * *

"అమ్మా, టెలిగ్రాం, రాలే" అన్నది రజని.

ఏం టెలిగ్రామో, ఏం కొంప మునిగిందోనని, పెరట్లో చెట్లకు నీళ్లుపోస్తున్న, దనమ్మ ఆదుర్దాగా వచ్చింది.

"ఏమిటే, ఎవరికీ సుస్తీ" అన్న దావిడ. ఆవిడ గుండెలు దడదడ లాడ సాగినయ్యి.

"పోస్టాఫీసులూ, టెలిగ్రాములూ ప్రాణాపాయాల్నీ, మరణవార్తల్నీ తెలిపే సంస్థలు కావమ్మా. శుభవార్తలను కూడా టెలిగ్రాముల ద్వారా అందజేస్తారు." నవ్వుతూ చెప్పింది రజని.

"చెప్పవే, సంగతేమిటో చంపక." అన్నదావిడ కాస్త ఆదుర్దా తగ్గినట్లుగా గుండెలు రాచుకుంటూ.

"ఏంలేదమ్మా, నేను వారపత్రికకు పంపిన పోటీ కథకు రెండు వందలు యిచ్చారు. ప్రథమ బహుమతి నాదేనమ్మా" అన్నది సంతోషంతో రజని.

"అమ్మయ్య, ఎంత శుభవార్త చెవిని వేశావే తల్లీ ఆ డబ్బుపెట్టి చక్కని బట్టలు కొనుక్కుందువుగాని, పెళ్లీడుకొచ్చిన పిల్లవు" అన్న దావిడ.

"అంతేనమ్మా. నీ మనస్సులో అంతకన్న ఇంక ఏ ఊహలూ రావులేదు, అసలు నేను, పెళ్లి చేసుకోను. తెల్సిందా" అంటూ వెళ్లింది రజని.

చిరునవ్వుతో చూసింది తల్లి.

రజని బి. యస్సీ. చదువుతోంది. చాలా తెలివైనది. పత్రికల్లో కథలు రాస్తుంది. ఆ సంవత్సరం సంక్రాంతి కథల పోటీలో "దాగుడు మూతలు" అన్న రజని కథకు ప్రథమ బహుమానం వచ్చింది.

ఆ రోజున రజని ఆనందానికి అంతులేదు.

మనలో కొంతమంది వ్యక్తు లుంటారు. వారి మనస్సు మంచిదైనా, తమకన్న ఇతరులు ఎక్కువగా పేరు ప్రతిష్టలు తెచ్చుకున్నప్పుడు, అలాంటి వార్ని చూసి తామూ సంతోషపడినా, పరాయివారు ఆ వ్యక్తిని పొగుడుతూ, తమను చిన్నచూపు చూస్తే, వారిలో ఆ సంతోషమంతా పోయి, ఆ పేరు ప్రతిష్టలు తెచ్చుకున్నవారియందు తెలియని ఈర్ష్యగాని, కోసంగాని కలుగుతుంది. అది కేవలమూ ఈర్ష్య, క్రోధమూ కాకపోయినా వాళ్లంతటి వారం మనం కాలేకపోయామే అన్న మానసిక వేదనతో బాధపడతారు.

సరిగ్గా రోహిణి ఇలాంటి తత్వం కలది. రజని కథలు రాస్తుందనీ తద్వారా తనకన్న అందరిచేతా ఎక్కువ ఆదరణ పొందుతుందనీ రోహిణికి మనస్సులో కించ. అంతటి అధికృతను నేను సంపాదించలేకపోయానే అనే హృదయావేదన. అంతేగాని అది ఈర్ష్య, క్రోధమూ కాదు. అక్కయ్య అంత పేరు తెచ్చుకున్నందుకు తనకూ సంతోషమే.

కాలేజినుంచి ఇంటికిరాగానే రజనికి ప్రైజ వచ్చిందని చెప్పింది తల్లి.

"అవునమ్మా, అక్కయ్యకు ప్రైజ రావటంలో ఆశ్చర్యంలేదు. కథను పంపిన రోజునే అనుకున్నాను దానికి ప్రైజ వస్తుందని" అన్నది ముభావకంగా రోహిణి. ఈ చిన్నకూతురు తత్వం తెలిసిన తల్లి నవ్వుకుంది.

రజనిని చూస్తూనే లోపలికి వెళ్లింది రోహిణి. చెల్లెలికి టెలిగ్రాం ఇవ్వబోయింది రజని.

"కంగ్రాట్యులేషన్స్ అక్కా. ఇప్పుడే అమ్మ చెప్పింది. మరి టీపార్టీనా, డిన్నరు పార్టీనా" అన్నది రోహిణి నవ్వుతూ.

"ఆ చెక్కు రాగానే నీ పేరనే అడ్డరు చేస్తాను. నువ్వే మార్చి ఏం చేస్తావో చెయ్యి. నేనేమీ అభ్యంతర పెట్టను." అన్నది రజని నవ్వుతూ.

"అమ్మ ఏమన్నదేం."

"పెళ్లీడుకొచ్చిన దానివి. మంచి బట్టలు కొనుక్కోమన్నది."

"అవునవును. ఈ కథల డబ్బు లేకపోతే మనం తిండికీ, బట్టకూ మొహం వాచిపోయేవాళ్లం" అన్నది రోహిణి వెక్కిరింపుగా.

"ఏదో అమ్మకు తోచిన సలహా ఇచ్చింది దానికంత కోపమెందుకు రోహిణీ" అన్నది రజని.

"నా కెందుకూ కోపం. నేనేం కథలు రాయగలనా, నవలలు రాయగలనా. దస్తా కాగితాలు వెడగొట్టినా ఒక్క పేజీ కూడా రాయలేను. నా బ్రతుకు ఇట్లా వెళ్లిపోవాల్సిందే"అన్నది రోహిణి.

రజని నవ్వింది. "పిచ్చిదానా! కథలు రాయలేకపోయినంత మాత్రాన జీవితాలు నాశనమై పోవు. అంతా కథలు రాసే జీవిస్తున్నారా. జీవిత పరమార్థం కథలు రాయటం కానేకాదు. జీవిత సమరంలో మనం ఆచరించే కార్యక్రమాలలో, అదొక చిన్న సంఘటన మాత్రమే. నాబోటిదానికి ఒక హాబీ" అన్నది.

"అక్కా."


"ఏమిటే పిచ్చిదానా. ఎందుకంత విచారం. కథలు రాయలేకపోయినంతమాత్రాన జీవించలేక పోవు. నీ జీవితం తీర్చిదిద్దే బాధ్యత నాది. సరేనా" అంటూ కళ్లు తుడిచింది రజని.

పత్రికవాళ్ళు కోరినట్లుగా ఫోటో పంపింది రజని. మరో పది రోజుల్లో కథ ప్రచురించిన పత్రిక వచ్చింది.

ఎంతో సంతోషంతో కథ చదువుకుంది రజని. కాలేజిలో స్నేహితులంతా ఆ కథ చదివి ఎంతో బావుందన్నారు. పాత్రపోషణ, నాయకీ నాయకుల సంభాషణలూ, పెద్దవాళ్ళ మనస్తత్వాలూ బాగా చిత్రించావని రజనిని పొగిడారు. రజని ఆనందానికి అవధులు లేవు. రచయిత్రిగా ఈ కథతో తనకు ఇంతా పేరు ప్రతిష్ఠలు వస్తయ్యని అంతా అన్నారు. (సశేషం)



"ఇదేం పాత్ర నాన్నా? కంచుమూదిరిగా వుంటుందా!"





బొంబాయిలో మధ్యతరగతి కుటుంబాలు

బొంబాయిలో వుంటున్నారు అనగానే అదేదో గొప్పగా అనుకుంటారు మనవైపు అంతపెద్ద సిటీలో ఉంటున్నవారికి డబ్బు (జీతాలు) బాగా ఇస్తారని, సౌకర్యాలు, సుఖాలు చాలా వుంటాయని ఎప్పుడూ కులాసాగా తిరగవచ్చని ఇంకా ఏవేవో నమ్మకాలు చాలామందికి— బొంబాయిని గూర్చి వినటమేగాని చూడనివారికి చాలామందికి—వుంటాయి. అంటే ఇక్కడకు రాకపూర్వము సిటీలో కొన్ని నాకూ వుండేవను కోండి ఇక్కడ మధ్యతరగతి వారుపడే ఇబ్బందులు సాధారణంగా అందరికీ తెలియవు.

బొంబాయిలోవుండే ప్రతివారికి ఎదురయ్యే ప్రథమ సమస్య ఇల్లుదొరకటం ఇక్కడ ఇల్లు దొరకటం అనేది వెనుక ఆస్తులు వున్నవారికి సులువే కాని వచ్చిన చిక్కంతా వెనుక ఆస్తులేమీ లేక కేవలం నెలజీతాలతో సంసారం నెట్టుకొచ్చే వారికి ఇక్కడ ఇల్లు అద్దెక తీసుకోవటం అంటే మూడురకాలుగా తీసుకోవచ్చు 1) లీవ్ అండ్‌లైసన్స్ పద్ధతి 2) పగడీపద్ధతి, 3) డిపాజిట్ పద్ధతి. లీవ్ అండ్ లైసన్సు అంటే అద్దె చాలా ఎక్కువగావుంటుంది ఒక రూం, వంటగది (చాలాచిన్నవి) అయితే 150రూ లదాక వుంటుంది రెండుగదులు కిచెన్ కావాలంటే 200నుంచి 250 దాకా పెట్ట వలసి వస్తుంది. మూడు నెలల అద్దె డిపాజిట్ కింద ముందే ఇవ్వ కోవలసివుంటుంది ఎంత చిన్న సంసారానికి అయినా సింగిల్ రూమ్ కిచెన్ కావాలి కదా! 300, 400 సంపాదించుకొనేవారు 150రు లు అద్దె ఇచ్చుకొని తినేదేమిటి? ఇకపోతే పగడీపద్ధతి పగడీ అంటే ఇంటి సొంతదారు అడిగి నంత డబ్బు ముందే ఇచ్చేయటం. అప్పుడు అద్దె తక్కువగా వుంటుంది 70,80 రూపాయిలలో ఒకమాదిరి ఇల్లు రావాలంటే షుమారు 10,11 వేలు సమర్పించు కోవాలి. ఇక ఆడబ్బు రామార్పణం చేసినట్లే. పోతే దీంట్లోవున్న సుఖమేమంటే ఇక అద్దె పెంచటానికి వీలుండదు. ఇంట్లోనుంచి వెళ్ళ మనటానికి కూడ వీలుండదు కాని లీవ్ అండ్ లైసన్సులో అయితే 11నెలల కొకసారి రిన్యూ చేయించుకోవాలి. అద్దె పెంచుతే నోరుమూసుకొని కట్టుకోవాలి. లేదా ఇల్లు ఖాళీచేయాలి. డిపాజిట్ పద్ధతిలోను ఇంటివారికి కొంతడబ్బు సమర్పించుకోవలసిందే, కాకపోతే ఈ డబ్బు మనము ఇల్లు ఖాళీచేసేటప్పుడు తిరిగి ఇచ్చేస్తారు. అద్దె, పగడీ ఇచ్చి నప్పుడు వున్నంత తక్కువగా వుండదుగానీ, ఫరవాలేదు. 150 రూ౹౹ దాక ఇస్తే వంటగదితోబాటు మూడుగదుల వాటా దొరుకుతుంది వెనుక ఆస్తులలేని ఉద్యోగస్తులు ఒక్క సారిగా వేలు గుమ్మరించటం అంటే మాటలా?

ఇక్కడ ఫ్లాట్స్ కొనే పద్ధతి మనవైపు చాలా మందికి వింతగావుంటుంది ఒకే బిల్డింగ్‌ని కొన్ని ఫ్లాట్స్‌గా కట్టడం ప్రతిది ఇండిపెండెంటుగా వుంటుంది ఒక్కొక్కటి షుమారు 2 గదులు, వంటగది 28వేలు నుంచి 30వేలవరకూ వుంటుంది· అంత డబ్బు ఒక్కసారిగా ఇచ్చుకో లేనివారు కో—ఆపరేటివ్ సొసైటీలలో లాంగ్ టరమ్స్ అప్పులు మీద కూడ తీసుకోవచ్చు మహారాష్ట్ర గవర్నమెంటువారు సంవత్సరానికి కొన్నివేల టెనమెంట్సు ప్రజలకు అప్పులో ఇస్తున్నారు ముందు 6,7 వేలు (2 రూమ్సు, కిచెనుకు) ఇవ్వవలెను. ఆ తరువాత నెలకు 100 నుంచి 150 వరకు అద్దె మాదిరిగా చెల్లించ వలెను 15,20 సం౹౹లలో ఇల్లు మన సొంతమై పోతుంది. దీంట్లోవున్న చిక్కు ఇక్కడే సిటీని అప్లై చేసుకోవటానికి అందరికి వీలుకాదు 5సం.రాలు నుంచి ఇక్కడవున్న వారు మాత్రమే అప్లై చేయుటానికి అర్హులు అప్లై చేసిన వారందరికీ గూడా ఇవి లభ్యం కావు ఈ ఇంటి బాధపడలేక ఇక్కడ చాలామంది (పిల్లలు లేనివారు) పేయింగ్ గెస్టులుగా ఎవరింట్లోనన్నా వుంటూ వుంటారు. కాని పిల్లలుండి ఇల్లు తక్కువ అద్దెలో తీసుకోవాలను కొన్నవారు మాత్రం తిప్పలు పడక తప్పదు.

రెండో సమస్య పాలు. తెల్లవారి లేవటము ఆలస్యం ఇప్పటి వారికి కాఫీ గొంతులో పడాలి లేకపోతే ఇంజన్ పనిచేయదు. (బొగ్గు, నీళ్ళు లేని రైలింజన్ లాగా) మహారాష్ట్ర గవర్నమెంట్ సప్లైచేసే సీసాలు దొరికేది చాలా కొద్దిమందికి మాత్రమే. వాటికి కార్డు వుండాలి. ఆ కార్డును మా సించి మిల్క్ సెంటర్ నుంచి పాలు తెచ్చుకోవచ్చు. ప్రతి బజారుకు ఒక మిల్క్ సెంటర్ వుంటుంది. తెల్లవారు ఝామున 6 గంటల నుంచి 6 30 గంటలవరకు, మధ్యాహ్నం రెండు నుంచి రెండున్నర వరుకు సీసాలు ఇస్తారు. టైమ్ దాటిపోయిందంటే ఇవ్వరు. ఆ పూటకి పాలు సున్న! పోతే ఈపాలు ఇచ్చే వాళ్ళుకూడా చాలా మోసం చేస్తూ వుంటారు. కోటా తక్కువ వచ్చిందని చెప్పేది 4 సీసాలు ఇవ్వవలసిన వారికి రెండే ఇచ్చేది మిగిలినవి అమ్ముకునేది. 52 పైసల సీసా 60 పైసలకు బ్లాక్‌లో దొరుకుతుంది. ఇక కార్డులు లేనివారందరూ పాల వాళ్ళ మీద ఆధారపడవలసిందే. వాళ్ళు పోసే తెల్ల నీళ్ళే గతి ఆవికూడ లీటర్ రు 1.40 నుంచి 2 00 వరకూ అమ్ముతారు

ఇళ్ళు, పాలుదొరకటం లాంటిదే, సిటీబస్సు టైముకు దొరకటం గూడ. 10 గంటలకు ఆఫీసు వున్నవాళ్ళు 8 గంటలకే భోజనం చేసి క్యూలో నిలబడితే 11 గంటలకైనా ఆఫీసుకు చేరుకోవ వచ్చు ఆదివారం మాత్రం బస్సులు, టాక్సీలు ఖాస్తీ దొరకవు. కనీసం 2 గంటలన్నా క్యూలో నిలబడవలసి వస్తుంది. ఇక్కడ వుండే వారికి సగం టైము ఈ బస్సులలో బస్‌స్టాప్‌లలో గడిచిపోతుంది. బొంబాయిలో వుండే ధనవంతుల సంగతి ఏమో కాని మామూలు వారికి మాత్రం ప్రొద్దున లేచినది మొదలు అన్నీ సమస్యలే. యాంత్రిక జీవితం గడపవలసిందే ఇక్కడవాళ్ళు. ఒక అరగంట ఆలస్యంగాలేస్తే, పాలు కాఫీ ఇక 8 గంటలకే భోజనం తయారు చేసి పిల్లలను బడికి రెడీ చేయాలంటే పరుగు లెత్తవలసిందే

ఏది ఏమైనప్పటికి రోజురోజుకు వింతవింత శోభలతో బొంబాయి నగరం పెరిగిపోయింది. ఫ్లోటింగు పాపులేషన్ రోజుకో లక్షమందైనా దిగుతుంటారు. వీరుగాక రోజుకు కొన్నివందల కుటుంబాలు వుద్యోగ నిమిత్తం ఇక్కడకు తరలివస్తున్నాయి. ఇలా పెరిగి పోతున్న నగరం రోజురోజుకి ఖరీదుగాక చవకగా ఎలావుంటుంది?!

— కె. లీలాశంకర్ ★

ప్రేమ

యద్దనపూడి సులోచనారాణి





"ఎలావుందిరా పెళ్లికూతురు ?–" కొడుకు గదిలోకి రాగానే లలితమ్మగారు ఆదుర్దాగా అడిగింది. ఆవిడ కళ్ళలో అనూహ్యమైన భయం కన్పిస్తోంది. ఎంత అణచుకుందా మన్నా మనసులో కలిగిన ఆత్రం కంఠంలో లీలగా బైటపడక మానలేదు.

"బాగాలేదమ్మా!'' రాజు సరాసరి డ్రెస్సింగ్ టేబిల్ దగ్గర కెళ్లి షైట్ విప్పుకుంటూ అన్నాడు అద్దంలో వెనకనుంచి కన్పిస్తున్న ప్రతిబింబంలో, తల్లి ముఖంలో ఆదుర్దా తొంగిరి పోవటం, కను బొమలమధ్య సన్నగావడిన ముడి విడిపోయి ప్రసన్నం కావడం అతను గనునించక పోలేదు.

"యేం ? పిల్ల రంగు తక్కువా ?—"

"పచ్చటి పసిమికాదు గాని మంచి రంగే !"

"మరి ? కనుముక్కు తీరు బాగా లేదా ?"

"ఫర్వాలేదు."

"చాలా లావుగా ఉందేమిటి ? లేక మరీ సన్నగా పుల్లలా ఉందా ?"

"రెండూ కాదు యెత్తుకు తగిన లావుతో సమానంగా ఉంది."

ఆవిడ కళ్ళు మళ్లీ ఆదోళా అయివాయి. కొడుకు వంక అనుమానంగా చూసింది.

"ఎందుకు నచ్చలేదు ?" ఈసారి ఆవిడ కంఠం అంత దృఢంగా లేదు.

"ఏందుకో నచ్చలేదమ్మా ! నచ్చలేదని అక్కడే చెప్పి వచ్చేశాను."

వచ్చి కుర్చీలో కూలబడి బూటు విప్పుకోవటం ప్రారంభించాడు.

"అలా ఉన్నావేం ?—"

"కొద్దిగా అలసటగా ఉంది. అమ్మా ! ఓ కప్పు స్ట్రాంగ్ కాఫీ కావాలి."

లలితమ్మగారు లేచి వెళ్లింది. రాజు ముఖంలో నుంచి అంతవరకూ బలవంతాన అణచుకున్న నిట్టూర్పు బైటకి వచ్చింది. ఆ అమ్మాయిని చూసి ఇంటికి వచ్చేస్తుంటే యిలా గాఢంగా నిట్టూర్పు వదలాలనిపించటం యిది నాలుగోసారి

ఆవేదనని సూచించే ఆ నిట్టూర్పు పెళ్లి కూతుర్ని కాదన్నందుకు గాదు.

నిజానికి అతనసలు పెళ్లికూతురు యెలా ఉందో సరిగ్గా చూడనేలేదు.

మాటిమాటికి నిమిషానికి వేయిసార్లు పెళ్లి కూతుర్ని తీసుకొచ్చి కూర్చోపెట్టుతున్న సుజాతే గుర్తుకొస్తోంది గదిలోకి రాగానే యధాలాపంగా తలెత్తి తనవైపు చూసిన సుజాత ఉలిక్కిపడటం, వెంటనే పాలిపోయిన ముఖంతో గబగబా అక్కడి నుంచి వెళ్లిపోయిన దృశ్యం చురకత్తిలా సున్నిత మైన అతని హృదయాన్ని నిర్దాక్షిణ్యంగా చీలు స్తోంది. తను చూడబోయే పెళ్లికూతురు సుజాతకి తెలిసినవాళ్లని, అక్కడ సుజాత కూడా ఉంటుందని తనేమైనా కలగన్నాడా ! సుజాత అక్కడ లేకపోయినా తను పెళ్లికూతురు నచ్చ లేదని చెప్పేవాడని సుజాత కెలా తెలుస్తుంది ? ఎవరు నచ్చచెప్తారు ? సుజాత తప్ప మరే స్త్రీ తన కవసరంలేదని, కనీసం నీడ చూడటానికి కూడా యిష్టపడడని, కేవలం తల్లిని తృప్తిపరచటానికని యీ సంబంధం చూడటానికి వచ్చాడని ఏ దేవతలు సుజాత అర్థంచేసుకునేలా వివరిస్తారు !

"పెళ్లిచేసుకోవాలని లేదు సుజా ! ఒకవేళ చేసు కుంటే నిన్ను తప్ప యింకెవరినీ చేసుకోను. నామాట నమ్ము." అని ఆరోజు ఆఖరిసారి విడి పోయేముందు తను చేసిన వాగ్దానం యిప్పటికీ మనసులో అలాగే చెక్కుచెదరకుండా ఉందనీ అది సత్యం అని యిప్పుడు చెప్పినా సుజాత నమ్మదు.

ఆరోజు ఆఖరిసారి యిద్దరిమధ్యా జరిగిన సంభాషణ కళ్లముందు మెదిలింది.

"పెళ్లి చేసుకో నవటానికి కారణం ఏమిటో చెప్పు ?" సుజాత సూటిగా అడిగింది.

"కారణం అంటూ ఏమీలేదు. నా కిష్టంలేదు. అంతే" ముభావంగా అన్నాడు రాజు.

అంతకంటే యింకేం చెప్తాడు ! నేను పెళ్లి చేసుకోవటం మా అమ్మ కిష్టంలేదు. అందులో నిన్ను భార్యగా పొందటం అసలే భరించలేదని ఎంత ప్రాణంగా ప్రేమిస్తే మాత్రం సుజాత కెలా చెప్తాడు.

"ఇష్టం ఎందుకనిలేదు ?—"

"కారణం ఫలాన అని చెప్పలేను. ఒకటి కాదు. చాలా ఉన్నాయి."

"ఉదాహరణకి ఒకటి చెప్పు చాలు."

"చెప్పినందువల్ల ప్రయోజనంలేదు."

ఇద్దరిమధ్యా మౌనం ఏర్పడింది. సుజాత మోకాలిమీద గడ్డం ఆన్చుకుని పచ్చగడ్డి చేతితో వేగంగా పీకుతోంది రాజు రెండు చేతులు వెనక్కి వాల్చి కూర్చుని దూరంగా యిసకలో ఆడు కుంటున్న పిల్లలవైపు రెప్పవాల్చకుండా చూస్తు న్నాడు.

సుజాత చటుక్కున తలెత్తి "అయితే యిన్నాళ్ల యీ చనువుకి అర్థం ?" అంది క్షణంసేపు ఎర్ర బడిన ఆ ముఖంలోకి లోతుగా, పరీక్షగా చూసిన రాజు వెంటనే చూపులు తిప్పేసుకుంటూ "ఇంకెప్పుడైనా సమాధానం చెప్తాను. ఇప్పుడు కాదు" అన్నాడు

"నన్ను తప్పకుండా పెళ్లి చేసుకుంటావనే ఉద్దేశ్యంతోనే నీతో యింత చనువుగా మెలిగాను. అన్నయ్య తెచ్చిన సంబంధాలన్నీ ధైర్యంగా తిరస్క రించాను వదిన నన్ను హెచ్చరిస్తూనే ఉంది. అయినా వినకుండా పెడచెవిని పెట్టాను. ఇప్పుడు వాళ్లి ద్దరూ నన్ను నిలవదీసి అడిగితే నేనేం జవాబు చెప్పాలి ?" తనలో తను అనుకుంటున్నట్టుగా అంది.

"సుజా !"

"నన్ను భార్యగా పొందాలనే వుూహాలేని వాడివి

[illegible] వ్యక్తంచెయ్యలేదు. పైగా మంచి అప్యాయత నటిస్తూ వన్నెందుకు రెచ్చగొట్టావు ?"

"నామాట విను సుజా !"

"ఇంకేం వినాలి ? చెప్పదల్చుకున్న దేదో చెప్పేశావుగా !"

సుజాత దూరంగా అస్తమిస్తున్న అరుణబింబం కేసి రెప్పవాల్చకుండా చూస్తోంది క్రింద పెదవి పంటితో నొక్కిపెట్టటంలో కళ్లలో నీళ్లు తిరగ నివ్వకుండా నిగ్రహించుకుంటోందని స్పష్టంగా తెలుస్తోంది. మనసులో కలిగిన విషాదం కళ్ల లోనూ, కోపం కనుబొమలమధ్యా తొంగిచూస్తు న్నాయి.

"సుజా !" రాజు చెయిజాచి దగ్గరగా లాక్కో బోయాడు. బలంగా విదిలించి కొట్టింది

ఈ తిరస్కారానికి కలిగిన కోపాన్ని రాజు నిగ్ర హించుకున్నాడు బతిమలాడుతున్న ధోరణిలో "అన్నయ్యకి వదినకి ఏం చెప్పాలి అని నువ్వేమీ బాధపడ నవసరంలేదు. నాకంటే అన్నివిధాల యోగ్యు డైన మనిషిని నీకోసం నేనే వెతుకుతాను" అన్నాడు.

సుజాత చురుగ్గా తల తిప్పి అతనివైపు చూసింది.

"నిజం సుజా ! నామాట నమ్ము" అన్నాడు

"పాపం ! ఏం త్యాగం !"

"నవ్వులాట కాదు."

"నేనే ఆ సంగతి నీకు గుర్తుచేయాలను కుంటున్నా !"

"నువ్వు వెంకిగా మాట్లాడితే ప్రయోజనం లేదు నన్నర్థం చేసుకో! అసలు మన పరిచయం ఇంతవరకూ రానివ్వటం నాదే తప్పు."

సజాత దెబ్బతిన్నట్టు చూసింది "అదే నేనూ అడుగుతోంది ఈ విషయం ఈరోజు నీకు కొత్తగా గుర్తురావటానికి కారణం ?—"

రాజు సమాధానం చెప్పలేదు

కొద్దిసేపయింతర్వాత "నా కిప్పుడు కొద్దిగా అర్థమౌతోందిలే" అంది.

ఏమిటన్నట్టు చూసాడు.

"మీ అమ్మ బ్రతికుండగా నీ పెళ్లి కాదు "

"సుజా !"

"నిజం చెబుతున్నా ! ఈ అనుమానం నాకు మన సుతో మొదటినుంచీ కొద్దిగా లేకపోలేదు కాని, నీమాటలు, నాపట్ల నువ్వు చూపే ఆప్యాయతా చూసి ధైర్యం తెచ్చుకున్నాను. నువ్వు నన్ను చేసుకోనన్నావనే యీర్ష్యతోకాని, నిన్ను పొందలేక పోయాననే దిగులుతో కాని అంటున్న మాటలు కావు. నీకు పెళ్ళయితే ఆవిడకు దూరం అవుతా వేమోనని ఆవిడ భయం. పాపం ! యింత మంచి వ్యక్తిత్వంగల నీమీద నమ్మకం లేకపోవటం నీ దుర దృష్టం."

"నోర్ముయ్ !" నవ్వుతూనే కసిరాడు

"ఓవిధంగా ఆలోచిస్తే నా రాత బాగుండబట్టే నీ భార్యని కావటంలేదేమో !"

"పోనీ అలాగే అనుకో!" రెక్కపట్టుకుని దగ్గ రకి లాక్కోబోయాడు

సుజాత కళ్లలో యెర్ర జీరలు తొంగి చూసాయి కోపం, నిర్లక్ష్యం ఉట్టిపడుతున్న కంఠంతో "పెళ్లి చేసుకోటానికి యిష్టంలేని ఆడపిల్లని ముట్టుకో టానికి సిగ్గు లేదూ ?" అంది.

వెంటనే చేయి వదిలేసిన రాజు తెల్లబోయి నట్టు చూసాడు.

సుజాత లేచి బట్టలు దులుపుకుంటూ 'వెడ్తాను' అంది

అతను మళ్లీ సుజాత చేతిని అందుకుంటూ "వెళ్లేముందు నా యీ ఒక్కమాట విను. నిన్ను చేసుకోపోతే జీవితంలో నా పెళ్లి జరగదు. ఇంకే స్త్రీ నా కవసరంలేదు నువ్వు శారీరకంగా దూరమైనా మానసికంగా నా దగ్గరే ఉంటావు" అన్నాడు.

సుజాత క్షణంసేపు అతని కళ్లలోకి దేన్నో వెతుకుతున్నట్టు చూసి మెల్లగా చేయి విడిపించుకుంటూ "నాకు శరీరం, మనసూ రెండూ ఒకటే రాజా ! ఒకరి దగ్గర శరీరం మరొకరి దగ్గర మనసు ఉంచుకునే మనిషినికాను నేను. రెండు పడవల్లో చెరోకాలు పెట్టటం నాకు చాతకాదు. వస్తాను." అంది.

రాజు చాలాసేపు అక్కడే కూర్చుండిపోయాడు. అతనికి కనీసం లేచి సుజాతని బస్ స్టాప్ వరకూ పంపి రావాలన్న ధ్యాస కూడా లేదు.

సుజాత వెళ్లిపోయింది జీవితంలో నుంచి శాశ్వ తంగా నిష్క్రమించింది.

ఆఖరిసారిగా ఆమె అన్న మాటలే పదేపదే గుర్తుకు వస్తున్నాయి.

తల్లికోసం ఫారెన్ వెళ్లే అవకాశాన్ని వదులు కున్నప్పుడు కూడా అత నింత బాధపడలేదు. ఈరోజు సుజాత నిష్క్రమణతో జీవితం చాలా నిస్సారంగా, ప్రపంచం అంతా శూన్యంగా అన్పించ సాగింది ఆరోజు అలా వాగ్దానంచేసి ఈరోజు పెళ్లి కూతుర్ని చూడటానికి వెడ్తే సుజాత ఏమను కుంటుందో అతనికంటె బాగా యింకెవరికి తెలుస్తుంది !

"అలా ఉన్నావేరా ?" కాఫీ కప్పుతో తిరిగివచ్చిన లలితమ్మగారు కుర్చీలో వెనక్కు జారగిలబడి కళ్ల మీద చేతులుంచుకుని నీరసంగా ఉన్న కొడుకుని చూసి ఖంగారుగా అడిగింది. బూటు విప్పిన మనిషి మేజోళ్లు కూడా తీయలేదు అతని వాడిపోయిన ముఖం చూస్తే అంత అలిసిపోయి నోపిక లేనట్టున్నాడు

"యేం లేదమ్మా !"

"ముఖం అంతా అలా ఉంటే యేం లేదంటావే?" నుదురుతాకి చూస్తూ అంది.

"కొద్దిగా బడలికగా ఉంది. అంతకంటే ఏంలేదు "

"దిష్టి తగిలిందో యేమిటో ఖర్మ ! ఉండు. వంటమనిషిని కాస్త దిష్టి తీసెయ్యమని చెప్తాను" ఆవిడ అదుర్దాగా లోపలికి వెళ్లిపోయింది

కాఫీకప్పు చేతులోకి తీసుకున్న రాజుకి గుండ్రంగా ఉన్న కప్పులో కాఫీమీద తెల్లగా పాలిపోయి అదోలా అయిపోయిన సుజాత ముఖం కన్పించటంతో చాలా సేపు త్రాగటం మర్చిపోయి దానివైపే చూస్తూ కూర్చుండిపోయాడు


* * *

పై సంఘటన జరిగిన వారం రోజుల తర్వాత నోరోజు అతను సాయంత్రం ఆఫీసునుంచి ఇంటికి తిరిగి వచ్చేసరికి విజయ వచ్చి ఉండడంతో ఇల్లంతా సందడిగా ఉంది. విజయ కుటుంబానికి, రాజు కుటుంబానికి బంధుత్వం కంటే స్నేహం ఎక్కువ. రాజుని భర్తగా పొందాలని ప్రయత్నంచేసి విఫలురా లయిన వాళ్లలో విజయ కూడా ఒకత్తి

వందంటి పాపాయిని యెత్తుకొచ్చిన విజయ కొడుకుని చూపిస్తూ, "బావా ! మా అబ్బాయి ఎలా ఉన్నాడు ?" అంది సగర్వంగా

"బాగున్నాడు. నీ పోలిక కాదు అంతా వాళ్ల నాన్న అందుకే అందంగా ఉన్నాడు." అన్నాడు పిల్లాడి బుగ్గ గిల్లుతూ.

క్షణంసేపు అటు యిటు చూసి ఆ చుట్టు ప్రక్కల యెక్కడా లలితమ్మగారు లేదని తెలుసు



కుని "బావా! నీ వయసెంత ?" అంది.

"ఇరవై ఎనిమిది. యేం ? యెందుకు ?"

"ఏంలేదు. ఇంకా నీకీ ఘోటక బ్రహ్మచర్యం ఎన్నాళ్ళో తెలుసుకుందామని" అంది రహస్యంగా.

"నీ మొహం" రాజా నవ్వాడు.

"పురుషోత్తంగా రమ్మాయిని చూసి వచ్చావుటగా !"

"చూసాను. నాకు నచ్చలేదు."

"ఎలా నచ్చుతుంది ? పెళ్ళయే రాత మొహాన లేనప్పుడు ?"

"విజ్జీ !"

"నామీద అరుస్తే ఏం లాభం. వాళ్ళందరి మీద వెళ్ళి అరు. వాళ్ళంతా ఏమనుకొంటున్నారో తెలుసా ?—"

"ఏమనుకుంటున్నారు ?" అడక్కుండా ఉండ లేకపోయాడు.

"అసలు నువ్వు పెళ్ళిచేసుకోటానికి పనికి రావుట. నీలో ఏదో లోపం ఉందిట. అది పలు గురికి తెలియకుండా కప్పిపుచ్చటానికి యీ పెళ్ళి కూతుళ్ళని చూసి నచ్చలేదనటం, యిదంతా మీ తల్లీ కొడుకులు కలిసి ఆడుతున్న నాటకంట. కాకపోతే ఆంధ్రదేశం గొడ్డుపోయిందా ? నీకు తగిన ఆడపిల్లే దొరకలేదూ ? లేకపోతే చెంపకి చారడేసి కళ్ళతో చందనపు బొమ్మలా ఉన్న ఆ అమ్మాయి నీ కెందుకు నచ్చలేదో నాకూ ఆశ్చర్యంగానే ఉంది. పోనీ స్థితి గతులు తక్కువా అంటే మీతో సరిసమానంగా తూగ గలిగిన స్థితి వాళ్ళది."

నిశ్చేష్టుడైన రాజా అప్పటికి తేరుకున్నాడు. అతని ముఖం ఎర్రబడింది.

"విజ్జీ ! నీకు బుద్ధిలేదు. పనీపాటా అంత కంటే లేదు. మీ ఆయన కష్టపడి వేలకివేలు సంపాయిస్తుంటే నువ్విలా గాలివార్తలు మోసు కుని ఇంటింటికి తిరుగుతూ ఉంటావు" అన్నాడు పళ్ళ బిగువున మనసులో కలిగిన కోపాన్ని నిగ్ర హించుకుంటూ.

ఇంతలో లలితమ్మగారు కాఫీ కప్పులతో గది లోకి రావడంతో సంభాషణ ఆగిపోయింది.

విజయ ఆవిడ యిచ్చిన కాఫీ అందుకుంటూ "ఏమండీ ! అబ్బాయికి పెళ్ళిచేయరా ? జాగ్రత్త ! బ్రహ్మచారి ముదిరినా బెండకాయ ముదిరినా మంచిది కాదంటారు." అంది.

"నేనేం చెయ్యను ! నువ్వే చెప్పు తల్లీ ! వాడికి ఏ పిల్లా నచ్చటంలేదు." అంది దిగులుగా. ఆ క్షణ ములో ఆవిడ ముఖాన్ని, ఆ కళ్ళలో బాధని చూస్తే తప్పంతా రాజాదే అని అందరూ ఖచ్చితంగా అను కుంటారు.

"మీకు నన్ను చేసుకోనివ్వలేదని దిగులేమో !" వోరగా రాజావైపు చూస్తూ కొంటెగా అంది.

రాజా ముఖం తిప్పేసుకున్నాడు. తల్లి ఆదు ర్దాగా తనవైపు చూడటం అతను గమనించక పోలేదు.

"ఆహా ! ఏం తెలివి ! నా జీవితం మొత్తంమీద వెనక్కి తిరిగి చూసుకుంటే నేను చేసిన తెలివైన పనేదైనా ఉంటే అది నిన్ను పెళ్ళి చేసుకో పోవటం ఒక్కటే" అన్నాడు.

"చూసారా ! చూసారా ! యింటికి వచ్చిన మనిషిని ఎలా అవమానిస్తున్నాడో !" విజయ ఫిర్యాదుగా అంది లలితమ్మగారితో.

"వచ్చినవాళ్ళు అతిథులమని మర్చిపోయి హద్దు మీరితే ఏం చెయ్యాలో నువ్వే చెప్పమ్మా !" అన్నాడు రాజా తల్లితో.

సంభాషణ సరసం క్రింద మారడంతో ఆవిడ ముఖం ప్రసన్నం అయింది.

* * *

విజయ వెళ్ళిన మర్నాడు లలితమ్మగారు కొడుకు గదిలోకి వచ్చి యింకేదో సంబంధం సంగతి చెప్పి వెళ్ళి పిల్లని చూసి రమ్మంది.

"వద్దమ్మా ! నేను వెళ్ళను" అన్నాడు.



"ఎందుకని ?"

"నా కిష్టంలేదు. నే నసలు పెళ్ళి చేసుకోను."

"అదేమిట్రా ! ఎళ్ళకాలం యిలాగే ఉండి పోతావా ?"

"ఆహా ! ఎప్పటికీ యిలాగే ఉండిపోతాను. నువ్వు పెళ్ళి పెళ్ళి అని వేధించావంటే నీకు కంటికి కనిపించకుండా పారిపోతాను." అన్నాడు బెదిరిస్తున్న నవ్వుతో.

ఆవిడేం సమాధానం చెప్పలేదు. ఏదో పని గుర్తుకొచ్చినట్టు అక్కడినుంచి వెళ్ళిపోయింది. వెళ్ళేముందు ఆవిడ కళ్ళలో తళుక్కుమని మెరిసిన దృష్టి అతని దృష్టిని దాటిపోలేదు.

చదువుతున్న పుస్తకం ప్రక్కన పారేసి ఆలో చనలో పడిపోయాడు నిజమే ! సుజాతని చేసుకో లేనప్పుడు తన కిక పెళ్ళి ఎందుకు ? ఇప్పుడు కాక పోయినా తర్వాత తర్వాత సుజాత తనే స్వయంగా యీ విషయం తెలుసుకుంటుంది. కాని—సుజాత దూరం అవుతోంది. అంటే మనసంతా ఏదో దిగులు, బాధ, విసుగు యింకా యెన్నింటితోనో నిండిపోతుంది. పుట్టిబుద్ధి తెలిసిన తర్వాత తల్లిని బాధ పెట్టే పని యింత వరకూ యెప్పుడూ చేయ లేదు. ఇక ముందు చెయ్యడు కూడా! ఆవిడ యిష్టం నెరవేర్చటానికి డాక్టరు కావాలని కలలు కన్న మనిషి ఇంజనీరు అయాడు. యూనివర్సిటీ తరఫున స్కాలర్‌షిప్ యిచ్చి ఫారిన్ పంపుతాం అంటే వద్దని తిరస్కరించాడు. ఆవిడ ఆదుర్దా పడుతుందని, మనశ్శాంతి లేకుండా చేసుకుంటుందని యెంత ప్రియమైన క్రికెట్ ఆట వదిలేసి బాడ్ మింటన్ అలవాటు చేసుకున్నాడు.

యెప్పుడు యేపని చేయబోయినా స్వవిషయానికి ఉత్సాహానికి ముందు తల్లి కిష్టం ఉందా లేదాని గుర్తుకొస్తుంది. ఆవిడ యిష్టానుసారం నడిచి

కెందుకు అతనెప్పుడూ బాధ పడలేదు కూడా! పెళ్ళిచేసుకుంటే భార్య గొడవలో పడిపోయి ఆవిడ ప్రేమకి దూరమైపోతానేమో నన్న ఆవిడ భయం తాజా గుర్తించక పోలేదు. అందుకే బలవంతంగా ఆవిడ తృప్తి కోసం సంబంధాలు చూడటానికి వెళ్ళినా నచ్చలేదని తిరిగి వచ్చేవాడు. ప్రతిసారి పిల్లని చూడటానికి వెళ్ళబోయే ముందు "వెళ్ళొస్తానమ్మా" అని చెప్పటానికి తల్లి దగ్గరికి వచ్చినప్పుడు క్షణంసేపు యిద్దరి చూపులు కలుసుకునేవి. ఆవిడ చూపుల్లో లీలగా కన్పిస్తున్నభయం, ప్రియాతి ప్రియమైన వస్తువునేదో దూరం చేసుకుంటున్న ఆవేదన అతన్ని విచలితుడిని చేసేవి.

ఆచూపు దారంలా మారి అతని హృదయం చుట్టూ బిగుసుకుని అర్థంగాని బాధతో విలవిల లాడేట్టు చేసేది. ఇంటికి తిరిగి వచ్చి రాగానే పిల్ల నచ్చలేదు అని చెప్పినప్పుడు మళ్ళీ ఆవిడ కళ్ళలో కన్పించే సంతృప్తి చూసే వరకూ అతనికి మనః శ్శాంతి అన్పించేది కాదు

ఒక్క సుజాత విషయంలోనే అతను తల్లిని మర్చిపోయాడు. ఈమైమరపు యెక్కడ యెలా వచ్చిందో యెంత ఆలోచించుకున్నా అతనికి అర్థం గావటం లేదు. తల్లి యిష్టాయిష్టాలతో ప్రసక్తి లేకుండా సుజాతతో చనువు పెంచుకున్నాడు.

"పెళ్ళి చేసుకునే వుద్దేశ్యం లేనప్పుడు నన్నెందుకు మొదట్లోనే వారించలేదు? పైనుంచి ఆత్మీయత నటించి నన్నెందుకు రెచ్చగొట్టావు?" తీక్షణంగా వున్న ఆమాటలు గుర్తొచ్చినప్పుడల్లా వాడి శూలల్లా హృదయాన్ని తూట్లు తూట్లు పొడుస్తున్నాయి. ఆత్మీయత తను నటించాడా! సుజాత యేమనుకుంటోంది! ఆడపిల్లల జీవితాలతో ఆడుకుని నిర్లక్ష్యంగా నవ్వి వెళ్ళిపోయే అధమాధముడు అనుకుంటోందా! అనుకోకుండా యెలా వుంటుంది! పొరపాటంతా పూర్తిగా తనదే! అమాయకంగా తనని నమ్మిన సుజాతకి అన్యాయం చేసానేమో! ఆమె హృదయాన్ని గాయపరిచానేమో అన్న వ్యథ అతన్ని కాల్చేస్తోంది. భగవాన్! తల్లి తండ్రులకి యేకైక సంతానంగా జన్మించటం కంటే ఘోరమైన పాపం యింకొకటి లేదేమో! అందులో చిన్న వయసులోనే భర్తని పోగొట్టుకుని, అతని అనురాగానికి, అల్పమైన ఆ దాంపత్య జీవితానికి ప్రతిరూపమైన పసిపాపని చూసుకుంటూ, అదే జీవనజ్యోతికి బ్రతికే తన తల్లిలాటి వ్యక్తుల విషయం చెప్ప నవసరంలేదు. ఒక్క మాటలో చెప్పాలంటే ఆవిడ వూపిరి తను. ఆవిడ కళ్ళ వెలుగు తన జీవితం ఆవిడ ఆశలు, వుత్సాహం, బ్రతుకు మీద తీపి అన్నీ తనమీద కేంద్రీకరించబడినాయి యెన్నోసార్లు "రాజా! నీకోసం కాకపోతే నాకీ బ్రతుకెందుకురా! యేనాడో యే విషమో మింగి అంతం చేసుకోలేక పోయేదాన్నా" అన్న తల్లి మాటలు ఒంటిమీద స్పృహ వుండగా మర్చిపోతాడా తను. మర్చిపోడు. అంతేకాదు. అదెంత చిన్నవిషయమైనా సరే ఆవిడ మనసు నొప్పించ లేదు కూడా! పాతికేళ్ళు పైబడినా పదేళ్ళ పిల్లాడిని చూపినట్టు ఆవిడ చూపించే ఆప్యాయత, ఆ మమత అతనికెప్పుడూ ఆహ్లాదంగానే వుంటుంది ఇదంతా సుజాత అర్థం చేసుకుని క్షమించలేక పోవటం యెంత దురదృష్టం. చిన్నప్పటినుంచి యేది కావాలన్నా క్షణాలమీద అది తెప్పించి యిచ్చి తన కోర్కె తీర్చే తల్లి సుజాత పట్ల ఆసక్తి కనపరుస్తున్నాడని తెలిసి ముభావంగా యెందుకూరుకుంది? వూరుకోకుండా ఆ ప్రసంగం వచ్చినప్పుడు "నాకిష్టం లేదురా! ఆ అమ్మాయికి మంకుపట్టు యెక్కువలావుంది. ఇక నీయిష్టం నువ్వు కావాలని కోరి యింటికి తెచ్చుకొస్తే తప్పని సరిగా ఆహ్వానించడం తప్ప నాకింకో గత్యంతరం లేదు. నువ్వు ఆలోచించుకుని నీయిష్ట ప్రకారం చేసుకో!" అంది

అంత ఖచ్చితంగా, అంతసూటిగా అయిష్టాన్ని సూచించినతర్వాత యిక చేసేదిమాత్రం యేముంది అందుకే అతను ధైర్యం చేయలేక పోయాడు మొన్న పురుషోత్తం గారమ్మాయిని చూసి వచ్చి తర్వాత ఒక్కసారి సుజాతని ఒంటరిగా కలుసుకు యిదంతా వివరంగా చెప్పాలని అతని మనసు ఆరా పడసాగింది. కాని అతనెంత ప్రయత్నించినా సుజా

కలవలేదు. పరీక్షగా చూస్తే కావాలని తప్పించుకున్నట్లు అర్థమైంది. ఇకచేసేది లేక వూరుకున్నాడు.

* * *

దాదాపు నెలరోజుల తర్వాత రాజా ఆఫీసు స్నేహితులతో కలిసి రవీంద్ర భారతిలో డాన్సు ప్రోగ్రాం చూడటానికి వెళ్ళాడు. వాళ్ళు వెళ్ళేవరికి చాలాఆలస్యమైంది ప్రదర్శన ప్రారంభమైంది యెలాగో చీకట్లో తడుముకుంటూ వెళ్ళి కూర్చున్నారు మధ్యలో ఇంటర్‌వెల్ అయి కర్టెన్ పడి లైట్లు వెలిగి నప్పుడు యధాలాపంగా అటూయిటు చూస్తున్న అతను తనకి రెండు వరసల ముందున్న కుర్చీలో కుడివైపుగా సుజాత కూర్చుని వుండటం చూశాడు. సుజాత ప్రక్కన తెల్లగా పొట్టిగా వున్న ఒకతను కూర్చుని ఆపకుండా మాట్లాడుతున్నాడు. సుజాత ఆసక్తిగా వింటోంది. రాజుకెందుకో అక్కడెక్కడా గాలి లేనట్లు వూపిరి ఆడనట్లుగా అనిపించింది. మిగతా ప్రోగ్రాం అయేవరకూ కూర్చోటానికి అతను చాలా ఓపిక పట్టాల్సి వచ్చింది.

ప్రోగ్రాం అయిపోగానే అంతా గుంపులు గుంపులుగా వెడుతున్నారు సందడిగా మాట్లాడు కుంటున్నారు "ఇప్పుడే ఒక్క నిముషంలో వస్తా" అని స్నేహితులకి చెప్పి యెలాగో జనంలోంచి తోసుకుని దగ్గరగా వెళ్ళి 'సుజా!' అని పిలిచాడు వులిక్కి పడ్డట్టు తిరిగి చూసిన సుజాత నిర్లక్ష్యంగా'హలో' అని నవ్వి వెళ్ళిపోయింది ఆ వరస చూస్తే ముఖపరిచయం వున్న మనిషిని మాటవరసకి పలకరించి నట్లుంది రాజుకి కోపంతో దవడలు బిగుసుకున్నాయి మధ్య అడ్డంగా వచ్చిన పెద్దగుంపువల్ల చేసేదేం లేక అక్కడే నిలబడి పోయాడు.

అలా ఒకసారి కాదు. వెంట వెంట రెండో మూడు సార్లు వరసగా కన్పించింది పిడలా తెల్లగా పొట్టిగా వున్న అతను వెంటనే వున్నాడు యెక్కడో చూసినట్లు అన్పించిన అతను రాజుకి యిప్పుడు బాగా గుర్తుకు వచ్చాడు. తనస్నేహితుడు కమలాకరం చెల్లెలికి సంబంధం చూసి నిశ్చయించేముందు రాజు కమలాకరం ఇద్దరూ కలిసి అతన్ని గురించి వాకబు చేసి ప్రవర్తన మంచిది కాదని తెలిసి విరమించుకున్నారు అతను సుజాతకి ఎలా తటస్థ పడ్డాడో ఆభగవంతుడికే తెలియాలి అతనితో పరిచయం పెంచుకోవటం మంచిది కాదని సుజాతని హెచ్చరించాలన్న ఆదుర్దా అతన్ని ఒక్క క్షణం నిలవ నీయడం లేదు రాత్రిళ్ళు నిద్రనేది పోనివ్వడంలేదు

ఓరోజు కోటీ దగ్గర పువ్వులు కొంటూ కన్పించింది. వెంట అతను కూడా వున్నాడు రాజు కారు ఆపి రోడ్డు క్రాస్ చేసి వచ్చేలోపలే వాళ్ళు బస్సు యెక్కి వెళ్ళి పోయారు రెండోసారి బట్టల షాపులో కన్పించారు కాని వెంట తల్లి వుండటం వల్ల వెళ్ళ లేక పోయాడు మూడోసారి తాజమహల్ హోటల్లో ఐస్ క్రీమ్ తింటూ కన్పించింది. ప్రతిసారి యిలా కన్పించి అలా మెరిసి మాయమౌతుంది. సుజాతని తను పెళ్ళి చేసుకో లేక పోవచ్చు కాని యీ ప్రపంచంలో ఆమె క్షేమాన్ని తనకంటే యెక్కువ యెవరు కాంక్షిస్తారు! ఆ అధికారంతోనే యెలాగైనా సుజాతని కలుసుకుని మందలించాలని నిశ్చయించుకున్నాడు.

— చివరకి ఓరోజు అతను సికింద్రాబాద్ ఆఫీసు పని మీద వెళ్ళి తిరిగి వస్తున్నాడు అనుకున్న దానికంటే చాలా ఆలస్యం కావటంతో చీకటి పడింది. అలసి పోయి తిరిగి వస్తున్న అతనికి టాంక్‌బండ్ మీద నుంచి వస్తుండే చల్లటి గాలి శరీరాన్నితాకి హాయి అన్పించటంతో నిదానంగా డ్రైవ్ చేయ సాగాడు. వున్నట్టుండి హటాత్తుగా అతని చూపులు ఓచోట ఆగిపోయినాయి అతనిచూపులు అయస్కాంతంలా తనవైపు లాక్కుని ఆకట్టుకునేది ప్రపంచంలో ఒకేఒక వ్యక్తి ఆవ్యక్తి యెటు వైపు తిరిగి యేభంగిమలో నిలబడినా యెంతమందిలో వున్నా యిట్టే గుర్తు పట్ట గలడు

కారు ఆపి దిగి సరాసరి దిగి దగ్గరకు వచ్చాడు పిలుస్తే వెనక్కు తిరిగి వెళ్ళి పోతుందేమోనని భయం. వాళ్ళిద్దరూ అటు వైపు తిరిగి నిలబడి నీళ్ళలోకి చూస్తున్నారు రాజు వెనకగా వెళ్ళి భుజం మీద చేయివేసి గట్టిగా పట్టు కున్నాడు. కెవ్వుమన బోయిన సుజాత వెనక్కు తిరిగి ఆగిపోయి కళ్ళు పెద్ద పెద్దవి చేసుకుని చూడసాగింది.

"నీతో మాట్లాడాలి నాతోరా!" అన్నాడు.

"నీతో నాకేం మాటలున్నాయి?" భుజంమీద వున్న చేతిని బలంగా విదిలించి కొట్టింది.

ప్రక్కనున్న అతను తెల్లబోయి చూస్తున్నాడు.

"సుజా!" రాజు కంగంలోనే కాదు కళ్ళలోకూడా కోపం తొంగి చూసింది.

"యెవరు సుజాతా యితను?" ప్రక్కనున్న అతను అయోమయంగా అడిగాడు.

"యెవరో మతి చెడిన మనిషి" నిర్లక్ష్యంగా అని అతని వైపు తిరిగింది

రాజు సుజాత భుజం పట్టుకుని తనవైపు గుంజి "యేదీ అమాట నావైపు చూసి అను." అన్నాడు.

సుజాత మాటల కోసం వెనుగు లాడుతుంది. కళ్ళు రోషంతో మెరుస్తున్నాయి.

"నువ్వు నాతో వచ్చి తీరాలి" రాజు బలవంతాన గబగబా కారువైపు లాక్కెళ్ళాడు.

"రఘూ!" వెనక్కి చూస్తూ నిస్సహాయంగా పిలిచింది.

"యేమిటిది? యిదేం అన్యాయం?" రఘు వచ్చి సుజాత చేయి పట్టుకున్నాడు.

"యేయ్ మిస్టర్! నేనెవరో నీకు తెలియక పోయినా నీపుట్టు పూర్వోత్తరాలు నాకు తెలుసు. వదులు చెయ్యి" రాజు ఒక్కవూపుతో అతని చేతిలోంచి సుజాతని లాగి అతని చాతి మీద చేయి ఆనించి వెనక్కి తోసాడు వెనక్కి పడబోయిన అతనెలాగో నిగ్రహించుకుని ఆగిచూసాడు అప్పటికే రాజు సుజాతని తీసుకెళ్ళి కారులో కూలేయ్యడం కారు స్టార్టు కావడం జరిగింది.

"సుజా! నీతోమాట్లాడాలి" డ్రైవ్ చేస్తూ అన్నాడు.

"మాట్లాడాల్సిన అవసరం నీకుందేమో! కాని వినాల్సిన అవసరం నాకు లేదు"

కారులో కూర్చున్న తర్వాత కూడా రాజు సుజాత చేతిని వదల్లేదు. తనే వదిలించుకుని నిటారుగా కూర్చుంది

"అతను మంచివాడు కాదు తెలుసా?"

"చాలా మంచివాడు అన్నింటికంటే ముఖ్యంగా నన్ను ప్రాణంలా చూస్తాడు"

రాజు చేతులు స్టీరింగ్ మీద బిగుసుకున్నాయి. ఆమాట అంటున్నప్పుడు సుజాతని చూడాలని పించింది కాని రోడ్డు రద్దీగా వుండటం వల్ల తల తిప్పటానికి వీల్లేక పోయింది


"మీ యిద్దరికి పరిచయం యెన్నాళ్ళనుంచి?"

"ఇదివరకు ముఖ పరిచయముంది. యిప్పుడు ప్రాణ స్నేహంగా మారింది.

"అతనికి నువ్వొస్తే దానివో తెలుసా?"

"తెలుసు"

"తెలిసే అలా కలసి తిరుగు తున్నావా?"



"అతన్ని మార్చగలనని నమ్మకం వుంది నాకు"

"ఎవర్ని? అమృగాన్నా?" స్టాప్ అని యెర్ర లైటు వెలగటంతో కారు ఆపి పూర్తిగా సుజాత వైపు తిరిగాడు.

"నాకాబోయే భర్తని గురించి నువ్వలా మాట్లాడటం మర్యాద గాదు"

"యేమిటీ?" రాజు ముఖంలో విషాదం, కోపం ముప్పిరి గొన్నాయి. సుజాత మాట్లాడ లేదు.

ప్రేమ

"ఆమాట అనటానికి నీకు సిగ్గులాలేదు?" అన్నాడు

"నువ్వు తిరస్కరించిన రోజునే నాసిగ్గు గంగలో కలిపాను" రోషంగా వచ్చింది జవాబు. రెడ్ లైట్ పోయి యెలో మార్క్ వెలిగింది. కాని రాజు అది గమనించే స్థితిలో లేడు. తన వెనక వదిహేను కార్లు వరసగా నిలబడ్డాయన్న సంగతి అతనికి గుర్తు లేదు.

"నిజంగా అతన్ని చేసుకోవాలనే నిశ్చయించుకున్నావా?"

"అన్నయ్యకి అతడు నచ్చాడు."

"నేనడిగేది నీ సంగతి"

"నీకు చెప్పాల్సిన అవసరం నాకు లేదు"

36వ పేజీ చూడండి

వేల్పులకైనా మార్పులు తప్పవు

మహేష్

నాగదేవతయే హిందూ దేవతాగణంలో అత్యంత ప్రాచీనమైనదని కొంతమంది అభిప్రాయం. తల మీద సర్పం ఉన్నట్లుగా చెక్కబడిన శిల్పం సింధు తీర నగరావశేషాల్లో దొరికింది. ఇది పై అభిప్రాయాన్ని కొంతవరకు బలపరుస్తుంది. హిందూ దేవతాగణంలో నాగదేవతయే మొదటిది కాక పోయినా, మొట్టమొదటి దేవతలలో నాగదేవత ఉన్నదని నిస్సందేహముగా చెప్పవచ్చును.

నాగ అనే పదం యొక్క అర్థాన్ని గురించి, నాగ పూజ యెలాగ ప్రారంభమైనదనే విషయాన్ని గురించి రకరకాల అభిప్రాయాలు వాడుకలో ఉన్నాయి. నాగశబ్దం సర్పపరంగా వాడలేదనీ సర్పపూజకులైన ఆదిమ జనులను ఉద్దేశించి వాడ బడిందనీ జేమ్సు ఫెర్గుసన్ అభిప్రాయం. ఈ నాగులు ద్రావిడులకంటే, ఆర్యులకంటే వేరే ఉన్నారని కూడా ఈయన అభిప్రాయం.

నాగులు అంటే దుష్టగణాలు అనీ, అవి అసలు సర్పరూపంలో ఉన్నా తరుచు మనుష్య రూపం ధరించి తిరుగుతుంటాయనీ పూర్వులు వూహించేరని ప్రొఫెసర్ ఓల్డెన్‌బర్గు అభిప్రాయం. ఇటువంటి అభిప్రాయాలు చాలా దరిమిలా వచ్చేయి కాబట్టి అత్యంత ప్రాచీనమైన నాగపూజకు ఇటువంటి ఆధారాన్ని వూహించడం సరియైనదికాదు.

ప్రకృతి శక్తులకు, ముఖ్యముగా జలాధిదేవతలకు చిహ్నంగా సర్పాలను పూర్వులు భావించేవారని హెండ్రిక్ కెర్న్ అభిప్రాయం మేఘాలను ఆకాశమందున్న సర్పాలుగా భావించేరని కూడా యితని అభిప్రాయం. పాములయొక్క విషం వలన జనులకు కలిగిన భయం కూడా నాగపూజకు దారితీసిన దని కూడా అతని అభిప్రాయం.

సూర్యునివల్ల జన్మించేమని భావించుకొన్న కొంతమంది జనులు తమను నాగులు అని పిల్చుకొన్నారని, వారి అధిపతియైన తక్షకునిపేరు మీదుగా తక్షశిలానగరం నిర్మింపబడిందనీ, డాక్టరు ఓల్దామ్ అభిప్రాయం. కాని, దానిని బలపరిచే సాక్ష్యం అంతగా కన్పించదు.

మృతిచెందిన రాజులు, శాపాన్ని పొందిన రాజులు సర్పరూపం ధరించి తిరిగేవారని పూర్వులు వూహించేరని కొంతమంది అభిప్రాయం. శాపాన్ని పొందిన నహుషుడు కొండచిలువగా మారినట్లు చెప్పే కథ యీ అభిప్రాయాన్ని బలపరుస్తుంది

నాగపూజకు చాలా కారణాలు ఉన్నాయని బార్త్ అభిప్రాయం అందులో ముఖ్యమైనవి. (1) సర్పములయొక్క విషం వలన కలిగిన భయం. (2) జలాధి దేవతలనుగా సర్పములను భావించడం, (3) వేదాల్లో చెప్పబడిన అహి -ఇవి అన్నీ కలిసి నాగపూజకు దారి తీసేయి. ప్రొఫెసర్ వింటర్నిజ్ కూడా కొంచెం యించుమించుగా యీ అభిప్రాయాన్ని బలపరుస్తున్నాడు.


ఆర్యులు నాగపూజను దస్యులనబడే ఆదిమ వాసులనుంచి గ్రహించేరని కొందరి అభిప్రాయం. ఆర్యులు భారతదేశానికి రాకముందే వారికి నాగ అనే శబ్దం తెలిసివున్నదన్నీ, దాని పోలిక ఇంకో అర్థమై పదమైన స్నేక్‌లో ఉన్నదనీ మరికొందరి అభిప్రాయం.

ఋగ్వేదంలో యెక్కడా నాగపూజను గురించి చెప్పబడలేదు. కాని యజుర్వేదంలోను, అథర్వణవేదంలోను నాగపూజ ప్రసక్తి ఉంది అథర్వణవేదంలో నాగులను గురించి విపులంగా వర్ణించబడింది

తిరశ్చిరాజి, అసిత, పృదాకు, కంకపర్వ అనే పేర్లుగల నాలుగు సర్పాలు ఉన్నట్లు అథర్వణ వేదంలో చెప్పబడింది అథర్వణవేదంలోనే మరొక చోట అతిసిత, తిరశ్చిరాజి, స్వాజ, బభ్రు అనే నాలుగు పేర్లు చెప్పబడ్డాయి. అసిత అనే సర్పం తూర్పుదిక్కులను, తిరశ్చిరాజి దక్షిణదిక్కును, పృదాకు పశ్చిమ దిశను, స్వాజ ఉత్తరదిశను, కల్మాష గ్రీవం భూమిని, స్విత్ర వూర్ధ్వలోకాన్ని రక్షిస్తున్నాయని మరొకచోట చెప్పబడింది ఈ వూహయే తరువాత కాలానికి చెందిన అష్ట దిక్పాలుర భావనకు దారితీసి యుండవచ్చును.

గృహ్య సూత్రాల్లో సర్పబలి విధానం చెప్ప బడింది. ఈ సర్పబలి శ్రావణ శుద్ధ పౌర్ణమి లగాయతు మార్గశిర శుద్ధ పౌర్ణమి వరకు చేయ వలసి ఉంది సర్పభీతి అధికంగా ఉండే వర్షాకాలం లోనే దీనిని ఆచరించడం గమనార్హం. గృహ్య సూత్రాలోనే మరొకచోట, భూమి, ఆకాశం, స్వర్గం వీటికి చెందిన వేర్వేరు సర్పాలు ఉన్నట్లుగా చెప్పబడింది.

ఆదిశేషుడే బలరాముడై జన్మించిన వృత్తాంతం, కృష్ణుని కాళీయమర్దనం బ్రహ్మవైవర్తపురాణంలో వర్ణించబడ్డాయి. భూభారాన్ని వహించే వాసుకి క్షీరసాగర మథన సమయంలో కవ్వపు త్రాటిగా ఉపయోగపడినట్లు కూర్మపురాణంలో చెప్పబడింది. కశ్యపునకు కద్రువవలన సర్పములు జన్మించినట్లు బ్రహ్మపురాణంలో చెప్పబడింది. ఆదిశేషుడే పర్వతరూపమున వెంకటేశ్వరస్వామికి స్థానమైనట్లు వరాహపురాణంలో చెప్పబడింది. క్షీరసాగర మథన సమయంలో పుట్టిన హాలాహలంలో ఈశ్వరుడు గ్రహించగా మిగిలినదానిని సర్పములు గ్రహించినట్లుగా దేవీ భాగవతంలో చెప్పబడింది. త్రిపురాసుర సంహార సమయంలో ఆదిశేషుడు ఈశ్వరుని వింటినారిగా ఉపయోగ పడి నట్లుపద్మపురాణంలో మొదలైనవాటిలోచెప్పబడింది.



నాగదేవత

బౌద్ధ సాహిత్యంలో సర్పం ప్రత్యేక స్థానాన్ని వహించింది. సర్పానికి అమానుషమైన శక్తులు ఉన్నట్లు ఖారపుత్త జాతకం, చంపెయ్య జాతకం, భూరిదత్త జాతకం మొదలైనవాటిలో వర్ణించ బడింది.

నాగపూజ కేవలం భారతదేశంలోనే కాకుండా కొంచెం ఇంచుమించుగా అన్ని దేశాల్లోను అమలులో ఉంది. మొట్టమొదట నాగ పూజ బాబిలోనియాలో ప్రారంభమైనదని కొందరి అభిప్రాయం. బాబిలన్ దేవతపేరు అయిన "బెల్" అనే పదానికి సర్పదేవత అనే అర్థం ఉందని కొందరి అభిప్రాయం పర్షియా దేవాలయాల్లో నాగ విగ్రహాలు ఉన్నాయి. పర్షియా పౌరాణిక గాథల్లో నాగదేవత తరచుగా వినబడుతుంది. చైనాకు చెందిన డ్రేగన్ సర్పానికి రూపాంతరమే అని కొందరి అభిప్రాయం. జావా దేవాలయాల్లో సర్ప విగ్రహాలు ఉన్నాయి. బర్మాలోను, శ్రీలంకలోను కూడా ఒకప్పుడు నాగపూజ అమలులో ఉండేదనడానికి ఆధారాలు ఉన్నాయి. ఆసియామైనరులో కూడా ప్రసిద్ధమైన నాగ దేవాలయాలు ఉన్నాయి.

యూరప్ అనే పదం జొర్—అప్ అనే పదాల నుంచి వచ్చిందనీ యీ పదాలకు సూర్యసర్పం అనే అర్థం ఉందనీ కొందరి అభిప్రాయం యూరోపాను జూపిటర్, క్రీటుకు తీసుకొనివెళ్ళుటచే అక్కడనే సర్పపూజ ఆరంభమై ఉండవచ్చును. ఇంగ్లాండు, ఇటలీల్లో కూడా ఒకప్పుడు సర్పం పూజ్యభావంతో చూడబడేదనడానికి తగినంత సాక్ష్యం ఉంది

ఈజిప్టు పౌరాణిక గాథల్లో సర్పమే ప్రపంచాన్ని సృష్టించినట్లుగా కొన్నిచోట్ల చెప్పబడింది. ఒకప్పుడు ఆ దేశంలో నాగపూజ విశేషమైన శ్రద్ధతో చేయబడింది. ఇథియోపియా అనే పదానికి సూర్య సర్ప పూజాస్థలం అనే అర్థం ఉందని బ్రియాంట్ అభిప్రాయం కాంగో మొదలైన దేశాల్లో యిప్పటికీ సర్పపూజ అమల్లో ఉంది. పెరూ దేవత అయిన యూశిక్‌కు రెండు ప్రక్కలా రెండు సర్పాలు ఉన్నట్లుగా చిత్రించ బడింది.

ఒకప్పుడు అన్ని దేశాల్లోను నాగపూజ విశేషంగా అమలులో ఉన్నా రానురాను క్రైస్తవ, మహమ్మదీయ మత ప్రభావాలవల్ల క్రమంగా తగ్గిపోయింది. హిందూమతంలో కూడా నాగదేవతను స్వతంత్ర దేవతగా పూజించడం తగ్గిపోయినా, చురుకుతనానికి ప్రసిద్ధిచెందిన సర్పం, హిందూ దేవతా ప్రముఖులైన ఈశ్వరునికి ఆభరణంగాను, విష్ణువునకు పాన్పుగాను, సుబ్రహ్మణ్యస్వామికి రూపాంతరంగాను భావించబడి హిందూమతంలో శాశ్వతస్థానాన్ని ఏర్పాటుచేసుకొంది. ★



"సుజా!"

ముందు నిలబడిన పొడుగాటి కారు యెంతకూ కదల బోవటంతో వెనక కారులు బొంయ్ బొంయ్ మంటూ యేక కంఠంగా అరిచాయి ట్రాఫిక్ పోలీసు విజల్ వేసుకుంటూ పరుగెత్తుకొచ్చాడు.

"సారీ!" నోర్మయ్యన్నంత తీవ్రంగా అని రాజా స్టార్ట్ చేశాడు.

"నేనింటికి వెళ్లాలి యిటు" అంది సుజాత

"యిప్పుడు కాదు" రాజా కారు సరాసరి తీసుకొచ్చి యిద్దరూ యిది వరకు యెప్పుడూ కూర్చునేచోట ఆపాడు సుజాత కారులోంచి దిగలేదు దిగమని అతను కోరలేదు దట్టంగా శాఖలున్న చెట్టు క్రింద కావడం వల్ల చిక్కటి నీడలు అలుముకుని చీకటిగావుంది. దూరంగా అక్కడక్కడ మనుష్యులు తిరుగుతున్నారు. కొద్ది సేపయిం తర్వాత రాజా "సుజా! నన్ను చంపకు నిజం చెప్పు. నువ్వు మనస్ఫూర్తిగా అతన్ని చేసుకోటానికి యిష్టపడ్డావా?" అన్నాడు.

ప్రేమ

34 వ పేజీ తరువాయి

"యిష్టపడక చేసేదేముంది ? ఈసారి అన్నయ్యని కాదనే ధైర్యం నాకు లేదు"

"మీ అన్నయ్యకి అతని గురించి తెలియక పోవచ్చు నేను వచ్చి చెప్పనా?"

"అవమానం కోరుకుంటే రా! నాకభ్యంతరం లేదు"

"సుజా! నేను ఖచ్చితంగా చెబుతున్నా ఈ పెళ్లి జరగటానికి వీల్లేదు"

"ఇంకో మార్గం లేదు."

"యెందుకని?"

"యిప్పటికే నాతో కలిసి చనువుగా తిరగటం వల్ల నీ ప్రవర్తన మంచిది కాదని అందరూ అనేక రకాలుగా అంటున్నారు" సుజాత కంఠం వణికింది. రాజా ఆప్యాయంగా చేయిజాచి సుజాత చేతిని తన చేతిలోకి తీసుకున్నాడు.

"రఘు ఎలాటివాడయినా కాని, యిది మాత్రం పట్టించుకోడు అది నాకు తెలుసు. మళ్లీ అతనెక్కడ మనసు మార్చుకుంటాడోనని అన్నయ్య మమ్మల్నిద్దర్ని కలిసి తిరిగేలా చేస్తున్నాడు" దుఃఖం అణుచుకున్న ఆ మాటలు వింటుండేసరికి అతని హృదయం జాలితో కరిగిపోయింది

"కాని నువ్వతనితో సుఖపడలేవు. యిప్పుడేదో మోజులో చేసుకోవచ్చు తర్వాత బాధపడ్తావని నాకు భయంగా ఉంది"

"నేను కావాలన్న మనిషి నాకు దొరక్కపోయిం తర్వాత ఎవరైనా నాకు ఒకటే! కనీసం రఘు లాంటి వ్యక్తి అయితే అతన్ని మార్చి మంచి మార్గాన పెట్టానన్న తృప్తి అయినా మిగులుతుంది." కన్నీళ్లు తుడుచుకుంటూ అంది.

రాజా కిప్పుడు అర్థం అయింది. తన కర్తవ్యం కూడా స్పష్టంగా తెలిసింది.

'ఇలాటి సమయంలో ఏమాత్రం సందేహించినా

ఒక విండు జీవితాన్ని శాశ్వతంగా అశాంతిపాలు చేసిన వాడవుతాడు. అందుకే అతను సందేహించలేదు. రెండు నిమిషాలు ఆగింతర్వాత సుజాత భుజాల చుట్టూ చెయివేసి దగ్గరకి తీసుకుంటూ "నేను నిన్ను పెళ్లిచేసుకుంటాను." అన్నాడు.

"అది అసంభవం." వెంటనే తడుముకో కుండా వచ్చింది సమాధానం.

"ఎందుకని ?"

"మీ అమ్మ యిష్టపడరు. ఆవిడ యిష్టాన్ని కాదనే ధైర్యం నీకు లేదు."

రాజా షాక్ తిన్నవాడిలా ఆగిపోయాడు. కొద్దిసే పయిం తర్వాత సుజాత తలని మరింత దగ్గరికి లాక్కుని గుండెలకి ఆనించుకుంటూ "నిజమే సుజా ! ఒక్క నీ విషయంలో తప్పితే అమ్మ యిష్టాన్ని కాదనే ధైర్యం నాకు లేదు. నేను పెళ్లి చేసుకుంటాను. రఘులాటి మృగాల చేతుల్లో పడకుండా నిన్ను కాపాడే బాధ్యత నాది అమ్మని నావైపు తిప్పుకుని ప్రసన్నం చేసుకునే కర్తవ్యం నాది. సరేనా ?"

ఇద్దరి కళ్ళు కలుసుకున్నాయి.

"చెప్పు, నీ కిష్టమేనా ? అమ్మ కిష్టంలేదనే యిన్నాళ్లూ సందేహించాను. మీ యిద్దరూ నన్ను సమానంగా ప్రేమిస్తారు. సమానంగా నా ఆప్యాయ తని పొందాలని వాంఛిస్తారు. ఆ ప్రయత్నంలో నిర్దాక్షిణ్యంగా నన్ను రెండుగా చీల్చేస్తారేమోనని నాకు భయం "

"నేనెప్పుడూ మీ అమ్మగారికే ఛాన్సు వదిలే స్తాను" అతని భుజంమీద తల ఆన్చుకుంటూ అంది.

"ఇంకో విషయం కూడ మర్చిపోవద్దు. అమ్మముందు నువ్వెప్పుడూ నామీద ప్రేమ కన్బరచ కూడదు. సరేనా ? గుర్తుంటుందా ?"

సుజాత గుర్తుంటుంది అన్నట్టు తల వూపింది.

"అయితే పద. ముందు మీ అన్నయ్యకి యీ విషయం చెప్దాం" అన్నాడు జుట్టు సరిచేస్తూ.

"వద్దు. అన్నయ్య యిష్టపడడు రఘుకి మాట యిచ్చాడు. వాళ్ల అమ్మా, నాన్న కూడా వచ్చి నన్ను చూసి వెళ్లారు."

"మరేం చేద్దాం."

"మీరు చెప్పండి."

రాజా ఆలోచన్లో పడిపోయాడు. "నిజమే ! ఇటు మీ అన్నయ్యా యిష్టపడడు. అటు అమ్మా యిష్టపడదు. ఎవరికీ చెప్పకుండా రిజిష్టర్ మ్యారేజి చేసేసుకుందాం."

"వద్దు వద్దు. మొదట మీ అమ్మగార్కి చూచాయగానైనా తెలియజేయండి. హఠాత్తుగా వింటే ఆ షాక్ భరించలేకపోవచ్చు. అసలే ఆవిడ ఆరోగ్యం మంచిదికాదు " అంది.

"గుడ్ ! అలా చక్కగా బుద్ధిమంతురాలిలా యికనుంచి ప్రతి విషయానికి నాతోపాటు నువ్వు కూడా ముందు అమ్మ విషయం ఆలోచించాలి" అన్నాడు.

"తప్పకుండా !" అతని హృదయానికి అంటుకు పోతూ అంది. రాజా భర్తగా లభిస్తే ఆ నిశ్చింతతో, ఆ తృప్తితో సుజాత ఏం చెయ్యమన్నా చేస్తుంది.

* * *

"అమ్మా ! నేను సుజాతని చేసుకుంటాను!" అన్నాడు రాజా. తల్లి విషాదంగా చూసి,

"నీ యిష్టం అని యెప్పుడో చెప్పానుగా !" అంది. ప్రతిసారిలా రాజా తల వంచుకుని వెళ్లిపో లేదు.

"క్షమించమ్మా ! యింతవరకూ యే విషయంలో నిన్ను కాదనలేదు. ఇకముందు అనను కూడా. ఈ ఒక్కసారికి నన్ను క్షమించు."

"నువ్వంత బాధపడాల్సిన అవసరం లేదులేరా! అడ్డాలువాడు బిడ్డలు కాని గడ్డాలువాడు బిడ్డలా అన్నసామెత ఉండనే ఉందిగా. నీకు రెక్కలొచ్చాయి. యెగిరిపోతున్నావు."

"అమ్మా !"

"సుజాతని కాదు, ఇంకో కిరస్తానీదాన్ని తెచ్చు కుని కట్టుకో. లేకపోతే మరో బూబమ్మని భార్యగా తెచ్చుకో. నేను కాదన్నప్పుడు నీకు బాధ నీమీద అర్థంలేని మమత పెంచుకోటం నాది తప్పు. నీదేం కాదు."

మరోమాటకి అవకాశం యివ్వకుండా అక్కడి నుంచి వెళ్లిపోయింది. అయిష్టాన్ని సూచించ టానికి ఇంతకంటె సూటి అయిన మార్గం యింకెక్కడుంది ?

మూడోరోజు నిజంగా సుజాతని రిజిష్టర్ మ్యారేజి చేసుకుని యింటికి తీసుకువస్తాడని

ఒకడు: చూడండి ! ఆ కుర్ర వాడు చెట్లనీ, కొండల్నీ ఎలా ఫొటోలు తీస్తున్నాడో, అతనికి ప్రకృతి అంటే అంత ప్రేమా?

ఇంకొకడు : ఆ ! దాంట్లో రీలుంటేగా !

ఆర్. యస్. కుమార్ (గూడూరు)

ఆవిడ కల్లో కూడా అనుకోలేదు. గుళ్లో పుస్తె కట్టి యింటికి తీసుకువచ్చాడు. దంపతులుగా వచ్చి నిలబడిన ఆ యిద్దర్నీ చూసి ఏం మాట్లాడాలో తోచక నిర్ఘాంతపోయింది.

"అమ్మా ! సుజాతని ఏమీ అనకు ఈ వివా హంతో అన్నావాళ్లకి దూరం అయింది" అన్నాడు.

"ఏం ? వాళ్లెందుకు యిష్టపడలేదు ? ఇంత కంటె మంచి సంబంధం వస్తుందనుకున్నారా వాళ్ల స్థితికి ?" అంది ఆవిడ.

రాజా యిబ్బందిగా సుజాతవైపు చూసాడు సుజాత మౌనంగా వచ్చి అత్తగారి కాళ్లకి నమ స్కారం చేసింది.

"రాజా ! నీ యిష్టం వచ్చిన పిల్లని చేసుకో మని నే నెప్పుడూ చెప్తూనే ఉన్నాను. కాని—కాని— నువ్వు—నువ్విలా దొంగతనంగా పెళ్లిచేసుకుని నలు గురిలో నన్ను నవ్వులపాలు చేస్తావని కల్లోకూడా అనుకోలేదు." చివరి మాటలని ఉప్పెనలా పొంగిన దుఃఖం ముంచేసింది. రెండు చేతుల్లో ముఖం దాచుకుని బావురుమన్న తల్లివద్ద కెళ్లి నిలబడిన రాజా సుజాతని అక్కడినుంచి బైటకి వెళ్లి పొమ్మని కళ్లతో సైగ చేశాడు.

రాజా సాయంత్రం పెద్ద పార్టీ ఏర్పాటుచేసి స్నేహితులందర్నీ పిలిచి భార్యని పరిచయం చేసాడు వచ్చిన వాళ్లందరిలో లలితమ్మగారు తనకీ విషయం మాట మాత్రం తెలియదని, లేకపోతే ఘనంగా తనే వైభవంగా పెళ్లిచేసేదాన్నని కళ్లనీళ్లతో చెప్పింది. ఒకరిద్దరు "అంతేనమ్మా యీకాలపు పిల్లలు. వాళ్ల స్వార్థం తప్ప కంటికి రెప్పలా పెంచిన తల్లి తండ్రిని చూడరు, ఆలోచించరు." అని సాను భూతి తెలియజేసారు.

దైన్యంగా కూర్చున్న లలితమ్మగారి ముఖం చూసేసరికి అందరి హృదయాలూ జాలితో కరిగి పోయినాయి. వచ్చినవాళ్లందరి దగ్గరా సానుభూతి పుష్కలంగా లభించింది.

విజయ మాత్రం ఎవరు చూడకుండా సుజా తతో రహస్యంగా "నిజంగా నీ ధైర్యానికి మెచ్చు కోవాలి సుమా ! కాని జాగ్రత్త. పైన బావ నీకు స్వర్గం చూపించి జీవితం అద్భుతం అని పించేలా చేస్తే క్రింద అత్తయ్య నరకం చూపించి యిదేం దౌర్భాగ్యం అన్పించేట్టు చేస్తుంది. ఈ రెండింటిని సమన్వయపరుచుకుంటూ యీ ఇంట్లో కాపురం చేయాలంటే చాలా ఓపిక, పట్టుదల కావాలి" అంది.

సుజాత కెందుకో మొదటి చూపులోనే విజయ అంటే యిష్టం ఏర్పడింది. పార్టీ జరుగు తున్నంతసేపు రాజా చిన్నప్పటినుంచి ఎలా పెరి గాడో విజయ నోటి ద్వారా వివరంగా వింది.

* * *

ప్రేయసీప్రియులు భార్యాభర్తలయ్యారు. మొదటిరోజు నూరేళ్ళు గడపబోయే దాంపత్య జీవితానికి నాంది ప్రస్తావనగా కన్న కలలనే రూపొం దించుకొంటూ ఏకాంతంగా గడపాల్సిన అద్భుత మైన సమయం తొలి వలపులో మాధుర్యాన్ని చవి చూపించే తీయటి క్షణాలు. కాని తల్లికి గుండె దడ రావటంవల్ల రాజా క్రిందే ఉండిపోవాల్సివచ్చింది. సుజాత కూడా ఉండబోతే వద్దని వారించి ఆవిడ బైటకి పంపేసింది.

ఒంటరిగా గదిలో నిలబడిపోయిన సుజాతకి యీ యిల్లు, యీ నిశబ్దం, యీ తల్లీ కొడుకు లని చూస్తుంటే రాజాని పెళ్లిచేసుకోవటం ఎంత వరకూ సమంజసం అన్పించసాగింది.

దాదాపు రెండు అవుతుండగా రాజా చెదిరి పోయిన జుట్టుతో, వాడిపోయిన ముఖంలో నీర సంగా పైకి వచ్చాడు.

కిటికీ దగ్గర బొమ్మలా నిలబడి రెప్ప వాల్చ కుండా శూన్యంలోకి చూస్తున్న సుజాతని చూడ గానే అతని మనసు చివుక్కుమంది.

"సుజా !" క్షమార్పణ కోరుకుంటున్నట్టుగా చూసాడు.

"ఫర్వాలేదు. బాగా అలసిపోయినట్టున్నారు. టై నేను విప్పనా ?" దగ్గరగా వచ్చి టై విప్పి షర్టు గుండీలు వూడదీసింది.

"అబ్బ ! తలంతా పగులగొడ్తున్నట్టుంది." సుజాత ఒళ్లో తల పెట్టుకుని పడుకుని అన్నాడు. అతని కణతలు నొక్కుతున్న సుజాత కొద్దిసే పయిం తర్వాత "మీకు చెమట పోస్తోంది. ఫాన్ వెయ్యనా ?" అంది.

ప్రేమ

"ఊఁ !" అన్నాడు మత్తుగా. అప్పటికే అతని కళ్ళు మూతలు పడుతున్నాయి.

సుజాత లేవబోయింది. రాజా లేవకుండా చేతో అపుతూ "లేవకు. నాకిలా పడుకుంటే చాలా హాయిగా ఉంది" అన్నాడు సుజాత లేవలేదు ప్రక్కనున్న పుస్తకం తీసుకుని విసరసాగింది.

పగలంతా తిరిగి పార్టీ హడావుడితో అలిసిపోయిఉన్న అతను మరుక్షణం నిద్రలోకి జారిపోయాడు. సుజాతకి తన ఒళ్ళో అలా నిద్రపోతున్న అతన్ని చూస్తుంటే భార్య భర్తలుగా మొదటిరాత్రి అన్పించలేదు. ఎన్నో సంవత్సరాల దాంపత్యజీవితంలో యిలా అలవాటు అయిపోయినట్లు, అది అతి సహజంగా అనుభూతి కల్గింది. అతన్ని అలా చూస్తుంటే విశ్రాంతిగా, నిశ్చింతగా అన్పించింది.

రాజాకి దాదాపు గంట పోయిన తర్వాత మెలకువ వచ్చింది. ఉలిక్కిపడి కళ్ళు తెరచి చూస్తే తన తల సుజాత ఒళ్ళో ఉంది. అలాగే కూర్చున్న సుజాత వెనక్కు వాలి నిద్రపోతోంది. చేతిలో పుస్తకం అలాగే ఉంది అతని మనసంతా జాలితో, ప్రేమాభిమానాలతో నిండిపోయింది. లేచి సుజాతని యెత్తి సరిగ్గా పడుకోబెట్టాడు.

"ఏమిటి ?" గాఢమైన నిద్రలో ఉన్న సుజాత కళ్ళు తెరిచి మత్తుగా నవ్వింది.

"నిద్రపోతూంటే నువ్వెంత బాగున్నావో తెలుసా ?"

"మీకంటేనా ?" మధురంగా నవ్వి అతని మెడ చుట్టూ చేతులు వేసింది.

మర్నాడు నూతన వధూవరులు లేచేసరికి బాగా బారెడు పొద్దెక్కింది. రాజా క్రిందికిదిగి వచ్చేసరికి వంటఇంట్లో లలితమ్మగారు చల్లారిపోయిన కాఫీ ఫ్లాస్క్ ముందు పెట్టుకుని కూర్చుంది.

"అమ్మా!" బంగారుగా దగ్గరకి వచ్చాడు.

తలెత్తిచూసిన ఆవిడ కళ్ళలో నీళ్ళున్నాయి. అదోలా అయిపోయి దీనంగావున్న ఆ ముఖం చూసేసరికి అతని గుండెల్లో పొడిచినట్లయింది.

* * *

రోజులు గడిచినకొద్దీ రాజా పరిస్థితి విచిత్రంగా మారసాగింది. తల్లిదగ్గర కూర్చుంటే పైన సుజాత ఏం చేస్తోందోనని మనసంతా అటే ఉంటుంది. సుజాత దగ్గరున్నా, ఇద్దరూ కలిసి బైట తిరగటానికి వెళ్ళినా ఇంట్లో వంటరిగా తల్లేం చేస్తోందో అనే బాధ మనసంతా వికలం చేసేది. ఫలితంగా పరధ్యాన ఎక్కువైంది. ఈ పరధ్యానని భార్య—తల్లి ఇద్దరూ అపార్థం చేసుకుని ఆగ్రహ పడుతున్నారని అతనికి తెలియదు.

తల్లినీ— భార్యనీ కలపాలని, ఇద్దరూ తనకి సమానం అని ఋజువు చేయాలని అతను పలు విధాల ప్రయత్నించసాగాడు కాని ఫలితం ఎప్పుడూ శూన్యంగానే ఉండేది.

ఒక్కోసారి సుజాత ప్రక్కన పడుకునివున్న అతనికి ఎందుకో మెలకువ వచ్చేది. మెల్లగా తన మెడచుట్టూ చెయివేసి నిద్రపోతున్న భార్య చేతిని విడిపించుకుని క్రిందికి వచ్చేవాడు. తల్లి నిద్ర

కాలం ఉన్నాడు చెయకుండా మళ్ళీ పైకి వెళ్ళిపోయేవాడు. లేకుండా ఆవిడ ఏ భగవద్గీతో చదువుకుంటూ కూర్చుంటే లోపలికివచ్చి అంత ప్రశాంతం ఎప్పుడూ తను పడుకునే మంచంమీద పడుకునేవాడు.

"ఏమిట్రా?" అనేది ఆవిడ.

"ఏంకాదమ్మా! అప్పుడప్పుడూ ఇక్కడ ఈ మంచంమీద పడుకుంటేగాని నాకు తృప్తి అనిపించదు." పసిపిల్లాడిలా నవ్వుతూ అంటున్న కొడుకు వైపు తల్లి తృప్తిగా ప్రేమగా చూసేది.

అర్ధరాత్రివేళ మెలకువ వచ్చిన సుజాత ప్రక్కన భర్త లేకపోవటంచూసి ఖంగారు పడేది. అత్తగారికి ఒంట్లో బాగా లేదేమో, నేనిలా మొద్దు నిద్రపోయాను. ఛ—ఛ—అని సిగ్గుపడుతూ ఆదుర్దాగా క్రిందకి పరుగెత్తుకొచ్చేది. తీరా వచ్చి చూస్తే తల్లీ—కొడుకులు నిశ్చింతగా నిద్రపోతూ కన్పించేవాళ్ళు. రోషంతో, అభిమానంతో పైకి వెళ్ళిపోయిన సుజాతకి మళ్ళీ చాలాసేపటివరకూ నిద్రపట్టేదికాదు. వాళ్ళిద్దరిమధ్యా తనకి తనే ఓ ఆటంకలా, తనిలా అన్పించేది

మర్నాడు ముభావంగా ఉండేది. రాజా ఎలాగో కారణం రాబట్టుకునేవాడు. సుజాతకి కలిగిన కోపాన్ని తీర్చి సముదాయించటానికి ఏ సినిమాకో పార్కుకో తీసుకుపోయేవాడు. భార్యముఖం వికసించింది అన్న ఆనందం ఇంటికివచ్చి తల్లిని చూడగానే ఆవిరిలా అంతమయేది.

*　　*　　*

సుజాత అన్నగారికి గుంటూరు ట్రాన్స్‌ఫర్ అయింది. ఆయన వెళ్ళిపోతున్నాడు. సుజాత తల్లీ—తండ్రి చెప్పటానికి వచ్చారు. లలితమ్మగారు అంటీముట్టనట్టు మాట్లాడింది. వాళ్ళు వెళ్ళిపోయే రోజున రాజా తనే స్వయంగా భార్యని వెంటపెట్టుకుని స్టేషన్‌కి వీడ్కోలు ఇచ్చేందుకువెళ్ళాడు. చివరికి తనంతట తనే రాజా ఆయన దగ్గరికి వచ్చినందుకు సంతోషించి అన్నగారు రాజాతో సవ్యంగానే మాట్లాడాడు. జరిగిందంతా మర్చిపోయి ఇద్దర్నీ పండక్కి గుంటూరు రమ్మనమని ఆహ్వానించాడు.

రాజా సుజాత ఇంటికి తిరిగి వచ్చేసరికి లలితమ్మగారివద్ద డాక్టరున్నాడు. ఆవిడ ముఖంలో కత్తివాటు వేసినా నెత్తురు లేనంత తెల్లగా పాలిపోయింది.

"ఏమిటమ్మా? ఏమైంది? డాక్టరుగారు ఎందుకు వచ్చారు?" అన్నాడు రాజా ఖంగారుగా

"నేనే ఖబురుచేసాను."

"ఎందుకు?—"

"నేనింకా ఎన్నాళ్ళు బ్రతకాలో తెలుసుకుందామని."

"అమ్మా!"

డాక్టరు మెల్లగా బాగ్ తీసుకుని అక్కడినుంచి వెళ్ళిపోయాడు.

"రాజా! నీకు ఇప్పుడు నాకన్నా కావాల్సినవాళ్ళు—ఆప్తులు చాలామంది ఉన్నారు. దిగులు పడాల్సిన అవసరంలేదు."

"అదేమిటి అత్తయ్యా మీరు—" సుజాత నోరు తెరిచి ఏదో చెప్పబోయింది.

"నువ్వు అవతలకి వెళ్ళు." రాజా కసిరాడు.

ప్రేమ

ఎర్రబడిన ముఖంలో క్షణంసేపు తల్లీ కొడుకుల ముఖాలని పరీక్షగాచూసి సుజాత మెల్లగా అక్కడనుంచి వెళ్ళిపోయింది.

రాజా వెంటనేవచ్చి తల్లి ఒళ్ళో తలదాచుకుని "నీ బాధ నాకు తెలుసునమ్మా. కాని నువ్వు నావైపు ఎందుకు ఆలోచించవు? మగవాడిగా, వ్యక్తిత్వంగల మనిషిగా నేను నిర్వర్తించవలసిన బాధ్యతలు కొన్ని ఉన్నాయి. అవి సరిగ్గా నెరవేర్చకపోతే లోకం నన్ను అసమర్థుడి క్రింద జమకడుతుంది. నీ కొడుకుని అంతా అసమర్థుడని వేలెత్తి చూపించి వెక్కిరిస్తుంటే నువ్వు భరించగలవా. పోనీ అదీ చెప్పు" అన్నాడు.

లలితమ్మగారు మాట్లాడలేదు. నిశ్శబ్దంగా అతని జుట్టులోకి వేళ్ళు పోనిచ్చి దువ్వుతూ కూర్చుండిపోయింది. చల్లటి ఆప్యాయతలో ఆవిడ ఆగ్రహం పోయిందని అతను గ్రహించకపోలేదు. కాని మనసులో అతనికి రహస్యంగా భార్యమీద, తల్లిమీద విసుగు జనించడం ప్రారంభించింది.

రాజా ఈమధ్య బొత్తిగా ఇంటిపట్టున ఉండటం

తండ్రి : ఏ రా రా మూ! ప్రైవేటు చెప్పించుకొని కూడ ఫెయిలయ్యావు?

కొడుకు : కాదునాన్నా! ఒక క్లాస్ ఎక్కువైతే ఒకరూపాయ ఎక్కువ జీతము అవుతుందని మా ప్రైవేటు మాష్టరు చెప్పారు.

జీ. నిర్మల (హిందూపురము)

మానేసాడు. అతను కావాలని ఆఫీసు పనులని కల్పించుకుని లేని, బాధ్యతలు కల్పించుకుని బైట తిరగటం ప్రారంభించాడు. రోజూ క్లబ్‌కి వెళ్ళటం ఒకటి కొత్తగా అలవాటు చేసుకున్నాడు. అతను ఉన్నప్పుడు కోడల్ని బాగానేచూసే లలితమ్మగారు కొడుకు కాస్త కనుమరుగవగానే సూటి పోటీగా మాటలు ప్రారంభించేది. రాజాకివన్నీ చెప్పాలంటే సిగ్గనిపించేది. పైపెచ్చు తల్లిమీద చాడీలు చెబుతున్నదని అతను అపోహపడే ప్రమాదం కూడా ఉందనే భయంతో లోలోపల దిగమింగేది. సుజాత కోపంగావున్నా—ముభావంగావున్నా రాజా ఇదివరకులా పట్టించుకుని సముదాయించాలని చూడటంలేదు

*　　*　　*

ఓరోజు "నేను కొద్దిరోజులు మా అమ్మావాళ్ళ దగ్గరుండి వస్తాను" అంది సుజాత.

"నీయిష్టం" ముభావంగా అన్నాడు రాజా. తల్లిని భార్యని కలపాలన్న ప్రయత్నం ఎండమావి అని, కేవలం ఆకాశంలో జాబిల్లికోసం చేయి జాచటం అని అతనికి మధ్య స్పష్టంగా తెలిసిపోయింది.

"నా కర్మంతరం తీరితే నేను అక్కడే ఉండిపోతాను."

రాజా ఉలిక్కిపడ్డట్టు చూశాడు. "అంటే?"

"అన్నయ్య అక్కడికి వెళ్ళింతర్వాత ఉద్యోగం వెతుక్కుంటున్నాడు. ఇక్కడ ఇబ్బంది పడుతున్నావని అమ్మ ఉత్తరం వ్రాసింది. నేను వాళ్ళ దగ్గరుండి ఏదయినా ఉద్యోగం చేస్తాను. అన్నయ్య చేసిన ఆ అప్పులో చాలా భాగం నా చదువులకి—బట్టలకి ఖర్చయిందే!"

తలెత్తి క్షణంసేపు చూసిన రాజా లేచి దగ్గరగావస్తూ, "ఈ సంగతి నాకు ఒక్కసారి కూడా చెప్పలేదేం?" అన్నాడు.

"చెప్పినందువల్ల ప్రయోజనం?"

"ఏమీలేదా?—"

"లేదు." తొణక్కుండా వచ్చింది జవాబు.

"ఎందువల్లనో నేను తెలుసుకోవచ్చా?"

"ప్రత్యేకంగా నోరు తెరిచి చెప్పాలా? మీకు తెలియదా?"

రాజా కళ్ళలో ఆవేదన తొంగిచూసింది.

"నువ్వెప్పుడు నాకు ఒక వైపే చూస్తావు. అది నా దురదృష్టం" అన్నాడు.

"ఒకవేళ మీరు మీ అమ్మగార్కి తెలియకుండా సహాయం చేసినా వాళ్ళు తీసుకోరు. వాళ్ళకి మీలా ఆస్తిపాస్తులు లేవు. కాని గౌరవ ప్రతిష్టలున్నాయి. హోదాలేదు కాని ఆత్మగౌరవం ఉంది" తలవంచుకుని అభిమానం నిండిన కంఠంతో అంది.

రాజాముఖం మళ్ళీ ప్రసన్నం అయింది. వెళ్ళబోతున్నవాడల్లా ఆగి దగ్గరగా వచ్చాడు. సుజాత గడ్డంపట్టి పైకెత్తి కళ్ళలోకి చూస్తూ,

"ఆ విషయం నీకంటే నేనే బాగా గ్రహించాను. అందుకే ఆ కుటుంబంలో పుట్టిన ఈ రత్నాన్ని నా హృదయానికి వెలుగుగా ఈ ఇంటికి ఆభరణంగా తెచ్చుకున్నాను."

ఇద్దరి కళ్ళు కలుసుకున్నాయి. అలాగే చూసుకుంటూ నిలబడిపోయారు

"నువ్వు వెళ్ళాలనివుంటే వెళ్ళిరా! నేనే అసలు నీకిది చెప్పాలనుకుంటున్నాను"

సుజాత ముఖంలో కాంతి అంతరించటం అతను గమనించలేదు.

రాజా చేతుల్లోంచి తప్పించుకుని అక్కడినుంచి వెళ్ళిపోబోయింది.

"సుజా!" వెనకనుంచి పిలిచాడు.

సుజాత ఆగింది. కాని వెనక్కి తిరిగి చూడలేదు.

"ఉద్యోగంమాటమాత్రం కలలో గూడా తలపెట్టవద్దు. నేను బ్రతికున్నానన్న విషయం మర్చిపోతే తప్ప నీకు నెల నెలా నేను ఎక్కువగా డబ్బు పంపిస్తూంటాను. ఇంట్లో అవసరాలకి ఖర్చు పెడుతూవుండు. అలా అయితే వాళ్ళు అభిమానం పడాల్సిన అవసరం కూడా ఉండదు. ఏం?" అన్నాడు

సుజాత సమాధానం చెప్పకుండా వెళ్ళిపోయింది.

మర్నాడు అతను నిజంగానే టికెట్ రిజర్వ్ చేయించుకు రావటంచూసి సుజాత తెల్లబోయింది. తను మాటవరసకి అన్నమాట పట్టుకుని అతను నిజంగా ప్రయాణపు ఏర్పాట్లు చేయటంచూసి సుజాత మనసు అభిమానంతో రోషపడటమే కాకుండా, నిరాశతో కృంగిపోసాగింది.

ఆ సాయంత్రమే ప్రయాణం.

సుజాత అత్తగారితో చెప్పి పైకి వచ్చింది.

"వెళ్తున్నాను"

రాజా చూస్తున్న పుస్తకం ప్రక్కన పారేసి లేచి నిలబడ్డాడు.

గుమ్మందగ్గరే ఆగిపోయిన సుజాత లోపలికి రాలేదు.

"దగ్గరికి రా!" పిలిచాడు.

సుజాత అలాటి ప్రయత్నం ఏమీ చెయ్యలేదు.

"రా!" ఆజ్ఞాపించాడు.

క్షణంసేపు అతనివైపు చూసి మెల్లగా లోపలికి వచ్చింది. అంతదూరంలో ఉండగానే ఓ అడుగు ముందుకువేసి రెండు చేతులుచాపి ఆత్రంగా దగ్గరకులాగి గుండెలకి హత్తుకున్నాడు. వెంటనే నుదురుమీద, కనురెప్పలమీద, మెడమీద ముద్దుల వర్షం కురిపించాడు. హఠాత్తుగా అతను చేసిన ఈ పనికి సుజాత తెల్లబోవటమేగాదు, అసహ్యించుకుందికూడా. జుగుప్సతో శరీరం అతని చేతుల్లో ముడుచుకుపోయింది. తనింత దిగులుతో, వ్యథతో అతన్ని వదిలి వెళ్తోంది. ఆ సంగతి చీమకుట్టినట్టు కూడాలేదు. వెళ్ళబోయేముందు శరీరం తప్ప బాధతో ముక్కలవుతున్న మనసు ఒకటి ఉందని అతనికి గుర్తురాలేదు. ఛీ—ఛీ నిజంగా ఏం మగవాళ్ళు!

కాని రాజా ఇదేం గమనించనట్టు "సుజా! నే నిప్పుడిస్తున్న ఈ అనుభూతి నువ్వెక్కడున్నా ఏం చేస్తున్నా నువ్వు నా దానివి అని నాకు గుర్తు చేస్తూ ఉంటుంది. నా దగ్గరకి వెళ్ళమని హెచ్చరిస్తూ ఉంటుంది"

"నేను వెనక్కి తిరిగి వచ్చే ఉద్దేశ్యంతో వెళ్ళటంలేదు" రోషంగా అంది.

"ఉద్దేమైనా ఇంకా కావాలా?" నవ్వుతూ అడిగాడు.

"వద్దు" తన మాటని విననట్టు అతను తీసి పారేయటం సుజాత గమనించకపోలేదు.

"ఏం చేస్తావక్కడ?—"

"తెలుసుకున్నందువల్ల మీకేం ప్రయోజనం లేదు"

అతని కళ్ళలో మళ్ళీ నవ్వు తొంగిచూసింది.

సుజాత పెదవి కొరుక్కుంటూ నిలబడిపోయింది.

అతను నవ్వుతున్నాడు.

ఎంత విషాదం!

"సరే! వెళ్ళు. ట్రెయిన్‌కి టైమయిపోతోంది."

ఈ హెచ్చరిక విని భగ్గుమన్న హృదయం దాని చెంపమీద కొట్టాలన్నంతగా ఆవేశపడింది. కాని ఎలాగో నిగ్రహించుకుంది. సుజాత గుండెల్లో పొంగిన ఈ భావాన్ని అతను గమనించకపోలేదు. కాని అదేం పట్టించుకోనట్టు, పైకి కన్పరచకుండా సుజాత చేతిని అందుకుని రెండు చెంపలకీ, నుదురుకీ, కళ్ళమీద అద్దుకుంటూ "వెళ్ళు సుజా! వెళ్ళు. ఎక్కువసేపు నిలబడి నా నిగ్రహం చెడగొట్టకు వెళ్ళు. వెళ్ళకాదు. వెళ్ళిరా!" అన్నాడు హఠాత్తుగా మారిపోయిన అతని కంఠం, ఆమాటలు పలికిన తీరుచూసి సుజాతకోపం అంతా ఒక్కసారి మంచులా కరిగిపోయింది. వెంటనే అతని గుండెల్లో ముఖం దాచుకుని "నేను వెళ్ళను. వెళ్ళను. నన్ను వెళ్ళమనకండి" అని ఏడవాలనిపించింది.

కాని రాజా అలాటిదానికి అవకాశం లేకుండా నౌకర్ని పిలిచి పెట్టె బెడ్డింగ్ తీసుకెళ్ళి కారులో పెట్టమని చెప్పాడు.

కారులో కూర్చున్న సుజాతకి వరండా మెట్ల మీద నిలబడి వీడ్కోలు ఇస్తున్న తల్లీ కొడుకులని చూడగానే గుండెల్లో శూలం గ్రుచ్చుకున్నట్టు అన్పించింది. నిజం! ఈ ఇంట్లో తను అడుగు పెట్టినప్పటినుంచీ తను అనుకుంటున్నదే యదార్థం. రాజాని వివాహం చేసుకోవటం చాలా పొరపాటు. దాన్ని సరిదిద్దుకోవాలంటే ఒకటేమార్గం ఉంది. అది ఎంత కష్టంగాని, ఎంత భయంకరమైన నరకం అనుభవించనీ ఈ ఇంటికిమాత్రం తిరిగి రాకూడదు. భగవంతుడి సాక్షిగా తను తిరిగి రాదు.

ఆఫీసు పని ఉండటంవల్ల స్టేషన్‌కి రాలేనన్నాడు రాజా. అసలు సంగతి అదికాదని, దెబ్బ తిన్న మనసుతో వెళ్ళిపోతున్న సుజాతని చూసి ఏం చెయ్యటానికి తోచక తికమక పడుతున్నాడని, స్టేషన్‌లో రైలు కదలబోయేముందు సుజాత కళ్ళలో తిరిగేనీరునిచూసి భరించే శక్తి అతనికి లేదని, అందుకే రాయిలా ఇంటి దగ్గరుండిపోయాడని సుజాతకి తెలియదు.

* * *

సుజాత వెళ్ళిపోయిన తర్వాత కొడుకులో వచ్చిన మార్పు లలితమ్మగారి తీక్షణ దృష్టికి అందకపోలేదు. అతను పైకి మామూలుగా కన్పించే ధోరణికి ఆవగింజంత కూడా తేడాలేదు. నవ్వుతూనే ఉంటాడు. కాని పరీక్షగా చూస్తే కళ్ళు నవ్వవు. అందరితో కలిసి మెలిసి సరదాగా తిరుగుతూనే ఉంటాడు. కాని ఒక్క నిమిషం అతన్ని ఎవరైనా మాట్లాడించటం మానేస్తే పరధ్యానగా ఏదో ఆలోచనల్లోకి జారిపోతాడు. మాటల్లో, చేతల్లో నవ్వులో ఇదివరకు ఓ విధమైన చిలిపితనం కన్పించేది. ఇప్పుడు ప్రవర్తన మొత్తంమీద ఓ విధమైన ఆచ్ఛాదనంవచ్చి గంభీరత కన్పిస్తోంది.

ఓరోజు రాత్రి భోజనాల [illegible] బోయేముందు లలితమ్మగారు "బాబూ! కోడలిని రమ్మనమని ఉత్తరం వ్రాయమంటావా?" అంది.

రాజా సమాధానం చెప్పలేదు.

"మీ ఇద్దరి నడక చూస్తుంటే ఏదో అభిప్రాయ భేదాలు వచ్చినట్టు కన్పిస్తోంది. దానికి కారణం నేనుకాదుగదా!" భయపడుతున్నట్టు అడిగింది.


"కాదమ్మా! నువ్వలా ఎందు కనుకోవాలి?"

"ఏమో! కారణం ఏదయినాగానీ మీ ఇద్దరి మధ్యా ఏదో ఉంది. భార్యా భర్తల్లో తర్వాత అనేకం వస్తుంటాయి. వాటిని పట్టుకుని జీవితాలే వేరు చేసుకుంటారా! అమ్మాయి సంగతి మనకు తెలియంది ఏముంది? నువ్వే సర్దుకుపోవటం మంచిది. నా మాట విని రేపు రమ్మనమని వ్రాయి."

"వద్దమ్మా! నా కిలాగే చాలా సుఖశాంతిగా ఉంది:" దిండులో ముఖం దాచుకుంటూ అన్నాడు.

"ఏ ఖర్మం. పెద్దదాన్ని ఉండి కూడా ఏం చెప్పలేదనే అపనింద నాకు రానివ్వకు. నే నది భరించలేను."

సుజాతమధ్య తనమధ్య ఏవిధమైన మనస్పర్థ లేదని, కేవలం తల్లిని సంతృప్తిపరచటానికే కొంత కాలం సుజాతని దూరంగా పంపాడని ఆవిడకెలా తెలుస్తుంది? ఇంకేవిషయమన్నా అయితే తను నిస్సంకోచంగా సుజాతని క్షమించేవాడు. అవసరం అయితే మగవాడిని అనే అహంకారం వదిలి పట్టు విడిచి క్షమార్పణ కోరుకునేవాడు. కాని ఇది ఎలా? ఏవిధంగా దీనికి పరిష్కారం? అదే అతనికి అంతు బట్టటంలేదు. కొద్దిరోజులు దూరంగా ఉండి వస్తే సుజాతకి కాని, తద్వారా తల్లికిగాని ఏదయినా మార్పు వస్తుందేమోనని ఆశించి బలవంతంగా పుట్టింటికి పంపించాడు. ఆ ఆశ ఫలించకపోగా అది పొరపాటని తేట తెల్లమే గాకుండా మరో విపరీతమైన ఫలితాన్ని ఇచ్చింది. సుజాత వెళ్ళిన తర్వాత తను కోరినట్టు వెంటనే ఉత్తరంలేదు. పైనుంచి ఫస్టురాగానే పంపిన డబ్బు తిప్పికొట్టింది. తల్లికి అంతగా ఒంట్లో బాగాలేని కారణంచేత, ఆఫీసు పనుల వత్తిడివల్ల తనంతట తను ఉత్తరం



వ్రాయాలని కూడా వ్రాయలేకపోయాడు. పంపించిన డబ్బు తిరిగి రావటంతో అతని పురుషత్వపు అహంకారం దెబ్బతింది. సుజాతకి పెళ్ళి చేసుకునే ముందే తను యీ యింటి పరిస్థితి చెప్పాడు. అప్పుడు అర్థంచేసుకున్నట్టు తలూపి యిప్పు డిలా ప్రవర్తించటంలో గల అర్థం ! ఇద్దరిమధ్యా ఉన్న యీ అపారమైన అనురాగం—ప్రేమ యీ అపార్థాన్ని నానాటికి పెంచుతోంది తప్ప రూపు

మాపటంలేదు యెందువల్ల ? ఎటువైపు ఎవర్ని గురించి ఆలోచించినా అతనికి దోషం ఎక్కడుందో అంతుపట్టటంలేదు. చివరికి 'సుజాతని పెళ్లి చేసుకోవటంలో నేను పొరపాటు చేసానా ?' అన్న అనుమానం విరక్తి కల్గించటం ప్రారంభించింది.

సుజాత గుంటూరు వెళ్లిన వారానికే జ్వరపడిందని ఆ జ్వరంలో "నా కిక్కడ ఏం బాగాలేదు. ఈ జ్వరం మీరు రాకపోతే తగ్గుతుందనే ఆశ కూడా లేదు. మీరు వెంటనే వచ్చి తీసుకు వెళ్లి పోండి. రోషంగా వచ్చి నాలుగురోజులు తిరక్కుండానే యిలా సిగ్గువిడిచి బతిమలాడూ వ్రాసానని నవ్వి నన్ను హేళన చేయకండి. మీకోసం వేయి కళ్లతో అనుక్షణం [illegible]రుచూస్తున్నాను" అని వ్రాసిన ఉత్తరం [illegible] వెంటనే ముక్కాలై

మరోసారి చెత్తబుట్ట చేరుకుందని అతనికి తెలియదు. తనమీద గల తల్లి ప్రేమ అంత పిచ్చ కార్యానికి పురిగొల్పేంత హద్దుమీరిందని అతను కల్లో కూడా అనుకోలేదు. తల్లి అలాటిపని చేస్తుందని స్వయంగా కళ్లతో చూసినా నమ్మలేకపోయేవాడు. ఉత్తరం వ్రాసి యెంతో ఆశతో ఎదురుచూస్తున్న సుజాత వూహించినట్టు కళ్లకి మనిషి కన్పించక పోతే మానె కనీసం నాలుగు చల్లటి మాటలతో ఉత్తరం కూడా వ్రాయనందుకు నిరాశతో అభిమానపడి భర్త పంపిన డబ్బు తిరక్కొట్టేసింది. భార్యాభర్తలమధ్య పరిస్థితులు సరిగ్గాలేవని గ్రహించిన తల్లి, అన్నగారు సుజాతని విషయం ఏమిటని అడిగి సమాధానం రాబట్టుకోలేక వూరుకున్నారు.

* * *

లలితమ్మగారికి తరచుగా ఒంట్లో బాగుండటం లేదు. మంచి మందులు వాడుతున్నారు. అనుభవం గల వైద్యులు వైద్యం చేస్తున్నారు. కాని ఆవిడ ఆరోగ్యం సరికావటంలేదు. వేసవికాలంలో తీక్షణమైన ఎండలకి నీళ్లులేక వాడిపోయిన లతలా ఆవిడ శరీరం నానాటికి కృశించసాగింది.

"ఏమిటమ్మా నీకున్న దిగులు ? నాకు చెప్పు" అనేవాడు రాజా బాధగా.

"నీ జీవితం యిలా అయిపోతోంది అనే బాధ కంటే నా కింకేం ఉందిరా ?" నీరసంగా అనేది ఆవిడ.

రాజా ముఖం ఎర్రబడేది. "ఇప్పుడు నాకేమైంది బాగానే ఉన్నానుగా !"

"కన్నతల్లి కళ్లు కప్పగలననే నీ ఉద్దేశ్యం ?"

రాజా అటు యిటు చూసి ఏదో పని గుర్తుకు వచ్చినట్టు అక్కడినుంచి లేచి వెళ్లిపోయేవాడు.

అతనికి అకారణంగా సుజాతమీద చిరాకు కలగసాగింది ఇంత అర్థం చేసుకోకుండా మూర్ఖురాలిలా జీవితాలని నరకం చేస్తుందని అనుకోలేదు. అసలు పెళ్లిచేసుకోకుండా ఉంటే ఏ బాధా ఉండేదికాదు. ఇటు తల్లి సుస్తీ—అటు సుజాత నిర్లక్ష్యం. ఈ రెండు గుర్తొస్తే అతనికి మంటలమధ్య ఉన్నట్టు, ఎప్పుడెప్పుడు బైటపడ్తానా అని తాపంగా ఉన్నట్టుండేది. మగవాళ్లు సంసారాలు వదిలి సన్యాసం ఎందుకు పుచ్చుకుంటారో యిప్పుడిప్పుడు అర్థం అవుతోంది.

ఆరోజు రాత్రి లలితమ్మగారి గుండెల్లో నొప్పి బాగా వచ్చింది.

రాజా తల్లి తలని ఒళ్లో పెట్టుకుని నుదుట మీద పట్టిన చెమటని చేత్తో తుడుస్తున్నాడు.

"రాజా ! నా ప్రాణం ఎంత త్వరగా పోతే అంత బాగుంటుందిరా !"

"అలా ఎందు కంటున్నావమ్మా ?"

"నేను పోతే నీకు సుఖం కలుగుతుందేమోనని ఆశ"

"అమ్మా !" రాజా బాధగా మూలిగాడు.

"నా మాతృత్వపు మమకారంతో నిన్నీవిధంగా బంధించిన మాట నిజమే. కాని—కాని."

"ఆ మాటలన్నీ యిప్పు డెందుకమ్మా."

"నీకు తెలుసు. నువ్వు రెండు సంవత్సరాల వయస్సులో ఉండగా మీ నాన్నగారు పోయారు నిన్ను చూసుకుని నువ్వే నా ప్రాణం అన్నట్టు బ్రతికాను."

"ఇప్పుడేమైంది ?"

"నిన్నంత ప్రాణంగా చూసుకుని పెంచి పెద్ద చేసిన నేనే చివరికి నీ జీవితానికి తీరని కీడుగా తయారయాను."

"దయయుంచి అలా అనకమ్మా !"

"అవును, నన్ను చెప్పనీ. నువ్వెంత సుఖముగా ఉండాలని ప్రయత్నించినా యిదివరకటి నా రాజావి కావని నేను గ్రహించలేదనా నీ ఉద్దేశ్యం?"

"అమ్మా !"

"నువ్వు సుఖపడాలంటే ఒకటే మార్గం. నేను చచ్చిపోవాలి. అది నేను మనసారా కోరుకుంటున్నాను. కాని, భగవంతుడు నన్ను కనికరించటంలేదు. నేనేం చెయ్యను చెప్పు."

"అమ్మా !" బిగ్గరగా అరిచిన రాజా పసిపిల్లాడిలా బావురుమన్నాడు.

"రాజా ! నీ యీ 28 సంవత్సరాల జీవితంలో ఏనాడయినా నువ్విలా కంట తడి పెట్టావా ? ఈ పరిస్థితులన్నీ చూస్తూ బ్రతకటం నా ఖర్మ కాదూ !" ఆయాసం ఎక్కువవటంతో ఆపైన మాట్లాడలేకపోయింది.

రెండు రోజుల తర్వాత ఆవిడ పోయింది. మరో రెండు గంటలకి ప్రాణం పోతుందనగా కొడుకుని దగ్గర కూర్చోపెట్టుకుని అతనివైపే చూడసాగింది. ఆ చూపు చాలా చిత్రంగా ఉంది. జీవితంలో ప్రియాతి ప్రియమైన వస్తువుని శాశ్వతంగా దూరం చేసుకునే ముందు ఆఖరిసారిగా మనసారా చూస్తున్న దిగులు, ఆవేదన, దుఃఖం అన్నీ నిండిన చూపది. ఏంచెయ్యలేని నిస్సహాయతతో రాజా గుండెలు విలవిలలాడుతున్నాయి. చివరికి అలా చూస్తూనే అతని చేతిని రెండు చేతుల్తో గట్టిగా పట్టుకుని ప్రాణం విడిచింది.

డాక్టరు వచ్చి నాడి పరీక్షచేసి రాజా భుజం మీద తట్టి "అయిపోయింది. మీరు లేవండి" అన్నాడు. రాజా చేతులమీద బిగుసుకుపోయిన ఆవిడ చేతుల్ని డాక్టర్ బలంగా విడదీయాల్సి వచ్చింది.

* * *

"డాక్టర్ ! నేనే. నేనే అమ్మని చంపేసాను. భగవంతుడు నన్ను క్షమించడు. నా మూలంగానే ఆవిడ యింత త్వరగా చనిపోయింది. నేను కలిగించిన అశాంతివలనే ఆవిడ ఆరోగ్యం అంత దెబ్బతింది." పసిపిల్లాడిలా విలపిస్తూ హృదయవిదారకంగా ఏడుస్తున్న రాజాని డాక్టర్ దగ్గరగా వచ్చి తలమీద చేయివేసి నిమిరాడు.

"రాజా ! నామాట విను. నేను చెప్పింది నిజం. నీ మూలంగా ఆవిడ చనిపోలేదు"

"లేదు డాక్టర్ లేదు. నామూలంగా కాకపోతే ఆవిడ ఎందుకు చనిపోతుంది ? ఆవిడకి యీ వార్ధక్యంలో నరకం చూపించిన రాక్షసుడిని నేను."

"కాదు బాబూ కాదు. ఈ విషయం నీ కిప్పటికీ తెలియజేయనని మీ అమ్మకి వాగ్దానం చేశాను. కాని నీ ధోరణి చూస్తుంటే చెప్పకుండా ఉండేందుకు ధైర్యం చాలటంలేదు."

"ఏమిటది ?" ముఖం ఎత్తి అడిగాడు. అతని కళ్ళు ఎర్రబడి వాచి ఉన్నాయి.


డాక్టరు క్షణంసేపు తటపటాయించాడు.

"చెప్పండి. ఏమిటది ? ఏదయినా నేను భరించగలను."

"రాజా ! నేను డాక్టర్ని. చచ్చిపోయినవాళ్ల మాటకంటే బ్రతికున్నవాళ్ల ఆరోగ్యం నాకు ముఖ్యం. అడితప్పే మనిషినికాను నేను కాని—"

రాజా లేచివచ్చి ఆయన రెండు చేతులూ పట్టుకుని "దయయుంచి అదేమిటో త్వరగా చెప్పండి. ఆలస్యం చేయకండి" అన్నాడు.

"రాజా ! మీ అమ్మ నీ మూలంగా చనిపోలేదు. ఆవిడకి కాన్సర్ ఉంది అది నేను గుర్తువచ్చేసరికి సమయం మించిపోయింది. వయసు చెల్లటంవల్ల ఆపరేషన్ చేయటానికి కూడా వీల్లేకపోయింది. లాభంలేదు అని తెలుసుకున్నప్పుడు నీతో నేను చెప్తానన్నాను. ఈ వార్త విని చాలాసేపు నిర్ఘాంతపోయినట్టు కూర్చుని పోయిన ఆవిడ నీతో చెప్పటానికి వీల్లేదంది. ఎందుకంటే నువ్వు భరించలేక పిచ్చివాడివి అవుతావని అంది. ఇప్పుడే కాదు, ఆమె కెప్పటికీ యీ విషయం నీకు చెప్పద్దని నా దగ్గర వాగ్దానం తీసుకుంది. కారణం ఏమిటో నాకు తెలి



యదు. ఆవిడ కోరిన ప్రకారం నేను ఆ వాగ్దానం నిలబెట్టుకొనే వాడినే! కాని—నువ్వు యీ దుఃఖంతో పిచ్చివాడివి అవుతావేమోనన్న భయంవల్ల యీ రహస్యము బైటపెట్టక తప్పలేదు నాకు."

రాజా చాలాసేపు ఆయన చెబుతున్న దేమిటో అర్థంగానట్టు గుడ్లప్పగించి చూస్తుండిపోయాడు. త్వరగా, మెల్లిగా తల పట్టుకుని కుర్చీలో కూలబడ్డాడు.

"డాక్టర్ ! అంటే— అంటే" అన్నాడు కాని వాక్యం పూర్తిచేయలేకపోయాడు.

"ఇంకోటి కూడా చెప్తాను. మీ కుటుంబానికి ప్రాణమిత్రుడిని నేను. నువ్వు నాకు కొడుకులాంటి వాడివి రాజా ! మీ భార్యాభర్తల మధ్య అభిప్రాయభేదాలున్నాయని, ఆమె పుట్టింటికి వెళ్లిపోయిందని మీ అమ్మగారి ద్వారా విన్నాను. అందుకే అవసరమో అనవసరమో నాకు తెలియదు. ఈ విషయం కూడా నీకు తెలియజేయాలి నేను."

"ఏమిటది డాక్టర్ ?" నీరసంగా అడిగాడు.

"నేను మీ అమ్మదగ్గరుండగా పోరోజు మధ్యాహ్నము పోస్ట్ వచ్చింది. పోస్ట్‌మన్ యిచ్చిన ఉత్తరం నేనే తీసుకున్నాను. 'ఎవరి దగ్గర నుంచి' గుండె నొప్పితో బాధపడుతున్న మీ అమ్మ అడిగారు.

ఉత్తరం తిప్పిచూసి సుజాత, మీ కోడలు అన్నాను. అంత బాధలోను ఆవిడ మంచంమీదనుంచి లేచి కూర్చుని ఉత్తరం తీసుకొని చించి చదివింది. అందులో ఏముందో నాకు తెలియదు ఆవిడ ముఖం నలుపురంగుకి మారింది. వెంటనే ముక్కలు ముక్కలుగా చించి నా చేతికిచ్చి చెత్తబుట్టలో పారెయ్యమంది. ఏమిటి సంగతి అని అడిగాను. ఆవిడ సమాధానం ఏమీ చెప్పలేదు. ఆ సంఘటన నా మనసులో గాఢంగా హత్తుకుపోయింది.

రాజాకి అంత దుఃఖంలోనూ యిప్పుడిప్పుడు చనిపోయేముందు తల్లి సుజాతని చూడాలని ఎందు కనలేదో, కథల్లో, సినిమాల్లో లాగా క్షమించి నట్టు ఎందుకు మాట్లాడలేదో అర్థం కాసాగింది.

జుట్టులోకి రెండు చేతులూ పోనిచ్చుకుని కూర్చున్న రాజా భుజంమీద ఆప్యాయంగా తడుతూ "ఏది ఏమైనా రాజా! మీ అమ్మ నిన్ను తన ప్రాణం కంటే మిన్నగా పెంచింది. కొంతమంది దృష్టిలో అదొక వెర్రితనంగా కన్పించవచ్చు. కాని ఆవిడని నేను అర్థంచేసుకోగలను. అందరి తల్లుల్లా నువ్వు వివాహం చేసుకోవాలని, భార్యా పిల్లలతో కలకలలాడుతూ తిరగాలని కూడా ఆవిడ ఎందుకు యిష్టపడలేదో నాకు తెలుసు."

"తెలుసు డాక్టర్. నాకు కూడా తెలుసు." బాధగా అన్నాడు రాజా.

ఆవిడ ప్రాణం పోయేముందు కళ్లలో అప్పు డూవస్మైన వస్తువుని పోగొట్టుకుంటున్న ఆబాధ తను జన్మలో మర్చిపోగలడా!

* * *

ఈ వార్త వినగానే అందరితోపాటు విజయ కూడా పరుగెత్తుకొచ్చింది

"బావా! సుజాత యేది?" ఆశ్చర్యంగా అడిగింది.

"లేదు. రాలేదు."

"రాలేదు!?"

"అవును."

"ఎందుకని?"

"నేను ఖబురు చేయలేదు."

"బాగుంది వరస. నీకు పూర్తిగా మతి పోయి నట్టుంది" విజయ అప్పటికప్పుడు అర్జెంట్ టెలిగ్రాం పంపించింది.

* * *

విజయ యిచ్చిన టెలిగ్రాం సుజాత తనే స్వయంగా అందుకుంది.

"అయ్యో! అదేమిటి! పోయి నాలుగురోజు లయిన తర్వాతనా మనకి కబురు!" తల్లి శోకాలు ప్రారంభించింది. టెలిగ్రాం చేత పట్టుకుని అచేతనంగా కూర్చుండిపోయిన సుజాత కళ్లముందు 20 రోజుల క్రితం తను వ్రాసిన ఉత్తరం మెదిలింది.

రాజా!

భగవంతుడి సాక్షిగా నేనా యింటికి తిరిగి రాకూడదనే నిశ్చయించుకున్నాను. కాని, భగవంతుడు చాలా నిర్దయుడు. నీలాగే నావైపు చూసి క్రూరముగా నవ్వాడు. నేను తల్లిని కాబోతున్నాను పుట్టబోయే సంతానానికి 'మా నాన్న యెవరు?' అని ప్రశ్నిస్తే సమాధానం చెప్పలేని స్థితిలో నే నెలా ఉండగలను! అందుకే నోటను విప్పుకొంటున్నాను. నీ యిష్టం వచ్చినప్పుడు వచ్చి తీసుకెళ్లు. నీకు తీరుబడి లేకపోతే నన్నే రమ్మని వ్రాయి. వస్తాను.

ఆ ఉత్తరం పోస్ట్ చేయమని అన్నగారికిస్తే అది ఆయన చదువుకున్న పుస్తకంలో పెట్టి ఎవరికో యిచ్చేసాడని ఆ ఉత్తరం రాజాకి చేరలేదని సుజాతకి తెలియదు. అందుకే టెలిగ్రాం చూసి నిర్లక్ష్యంగా ప్రక్కన పడేసి పూరుకుంది. కాని తల్లి— అన్నగారు మందలించి వెంట తీసుకుని బైలుదేరారు.

* * *

సుజాత వచ్చేసరికి యింటినిండా బంధువులు. స్నేహితులు చాలామంది కిటకిట లాడుతున్నారు. విజయ వాళ్లని చూస్తూనే ఆదుర్దాగా ఎదురొచ్చి సుజాత చేయి పట్టుకుని లోపలికి తీసుకు వెడుతూ "అమ్మయ్య! నువ్వు వచ్చేవరకూ నా ప్రాణం ప్రాణంలో లేదు. నీకు సుస్తీగా ఉందని, హాస్పిటల్లో ఉన్నావని నానా రకాల కథలు కల్పించి వాళ్లందరూ వేసే యక్షప్రశ్నలకి జవాబులు చెప్పలేక నా తలప్రాణం తోకకి వస్తోంది అనుకో. అదేమిటి? నేను సరిగ్గా చూడనేలేదు. నువ్వు నిజంగా సుస్తీపడి లేచిన మనిషిలాగానే ఉన్నావే?" అంది ఆశ్చర్యంగా.

సుజాత నీరసంగా నవ్వింది.

విజయ మళ్లీ వెంటనే "బావని చూస్తుంటే భయం వేస్తోంది. అన్నంలేదు. నీళ్లు లేవు. ఇక నువ్వు వచ్చావు. నా బాధ్యత తీరిపోయింది బాబూ! మా అబ్బాయికి జ్వరం. చెయి దిగటంలేదు."

"ఎక్కడున్నా రాయన?"

"అదుగో! ఆ గదిలో ఉన్నాడు. వెళ్ళు. నేను కాఫీ తెస్తాను." అని వెళ్లిపోయింది.

సుజాత మెల్లగా గదిలోకి వచ్చింది. ఆరోజు తను వెళ్లేటప్పుడు ఏ కుర్చీలో కూర్చున్నాడో యిప్పుడు కూడా సరిగ్గా అదే కుర్చీలో కూర్చున్నాడు. ఆరోజు వెనక్కు వాలి పుస్తకం చూస్తున్నాడు. ఈరోజు ముందుకువాలిపోయి టేబిల్‌మీద చేతు లానించుకుని వాటిల్లో తల దాచుకున్నాడు.

సుజాతకి ఏం మాట్లాడాలో, ఎలా పిలవాలో తెలియలేదు. అడుగుల శబ్దం విని అతనే తలెత్తి చూసాడు. సుజాత గుండెలు పగిలినాయి అతని కళ్లు ఎర్రగా జ్యోతుల్లా ఉన్నాయి గడ్డం మాసింది జుట్టు చెదిరి చిందరవందరగా ముఖం మీద పడ్తోంది.

"సుజా!" అస్పష్టంగా అన్నాడతను.

ఆ పిలుపులో—ఆపేరు పలికే తీరులో ఏదో మంత్రశక్తి ఉంది. ఆ శక్తే సుజాత వెంటనే వెళ్లి అతని తలని దగ్గరకి లాక్కునేలా చేసింది.

"సుజా! నువ్వు—నువ్వు రావనుకున్నాను." అతని కంఠం ఒణికింది. వెంటనే చిన్నపిల్లాడిలా బావురుమంటాడనుకుంది. కాని, అలాటిదేం జరగలేదు జరగకుండా అతను శక్తి అంతా కూడదీసుకుని నిగ్రహించుకున్నట్టు స్పష్టంగా తెలిసింది.

టేబిల్ అనుకుని అలా నిలబడే రెండు చేతులతో అతని తలని దగ్గరకి తీసుకుని చాలాసేపు నిలబడింది. ఇద్దరిలో ఎవరూ మాట్లాడలేదు. మాటలు అనవసరం అన్పించిన క్షణాలు అవి. విజయ కాఫీ తీసుకుని లోపలికి రాబోయి వెనక్కు తగ్గింది.

"ఫర్వాలేదు. రా!" సుజాత పిలిచింది. రాజా లేచే ప్రయత్నం చేయలేదు. విజయ కాఫీ తెచ్చి టేబిల్ పెట్టి వస్తానంది అంటూ వెళ్లిపోయింది.

"కాఫీ తాగుతారా?" మృదువుగా అడిగింది.


రాజా తలెత్తి చూస్తూ "సుజా! ఎంత చిత్రం. అచ్చు అమ్మ ఒళ్లో తల దాచుకున్నంత హాయిగా ఉంది. క్షణం క్రితంవరకూ నాకీ ప్రపంచం శూన్యంగా అన్పించింది. పిచ్చివాడిని అయిపోతానని భయపడ్డాను."

సుజాత కన్నీళ్లు నిండిన చిరునవ్వుతో కాఫీ అందిచ్చింది.

రాజా అది తాగటం పూర్తిచేసి మళ్లీ తలని అలాగే ఆనించుకుంటూ,

"సుజా! అమ్మమీద కోపం పెట్టుకోకు" అన్నాడు.

"లేదు, లేదు. ఆవిడ నాకు కొద్దిగా అవకాశ



ప్రేమ

యివ్వలేదు అన్న బాధ తప్పించి నాకేంలేదు. నాకే దయినా కోపం ఉంటే అది మీమీద కాని, ఆవిడ మీద కాదు"

"నేను మామూలు మనిషిని అన్న సంగతి మర్చిపోయి నన్ను విపరీతంగా ప్రేమించింది అమ్మ. అదే ఆవిడలోని బలహీనత అంతే" తనలో తను అను కుంటున్నట్టు అన్నాడు

ఆ సాయంత్రం క్రిందకి వచ్చి అందరితో మాట్లాడి ఇంట్లో జరగవలసిన ఏర్పాట్లు చూసాడు రాజా

* * *

పన్నెండు రోజులు గడిచిపోయినాయి. రాజా పెద్ద ఎత్తున తల్లి ఖర్మకాండలు ముగించాడు. ఆవిడ పేరిట అతను చేసిన దానాలు చూసి అంతా 'ఆహా! ఆ తల్లికి తగిన కొడుకు" అన్నారు.

"కోడలు కూడా బుద్ధిమంతురాలు. భర్త ఎంత చెప్తే అంత" సుజాతని కూడా మెచ్చుకున్నారు.

"పాపం! దురదృష్టవంతురాలు. కొడుకు కోడలు చిలకా గోరింకల్లా తిరుగుతుంటే చూసి నాలుగు కాలాలపాటు బ్రతికే యోగ్యత లేకపోయింది

ఎవరో సానుభూతి చూపారు.

వచ్చినవాళ్లంతా వెళ్లిపోయారు. సుజాత అన్నగారు— తల్లి కూడా వెళ్లిపోయారు విజయ ఆ సాయంత్రం వెళ్లిపోతుంది.

సుజాత పైన గదిలో కూచుని విజయ కొడుక్కి బట్టలు వేస్తోంది

విజయ హాల్లో అదోలా ఎరధ్యానగా నిలబడిపోయిన రాజాని చూస్తూ

"దిగులుపడకు బావా! రేపు అమ్మాయో అబ్బాయో పుడ్తే పేరు పెట్టుకుందువుగాని. మీ అమ్మ నిన్ను వదిలి ఎక్కడికి వెళ్లదు పిల్లగానో పిల్లాడిగానో యీ యింట్లోనే మళ్లీ పుట్టుంది" అంది నవ్వుతూ.

"నాకు పిల్లలు అవసరంలేదు."

"పుట్టే ఏం చేస్తావు?"

"పుట్టరు. పుట్టకుండా జాగ్రత్తపడ్తాను"

విజయ కొంగు చాటు చేసుకుని నవ్వసాగింది.

"నవ్వుతావెందుకు?"

"పుట్టరని నువ్వంత ధీమాగా చెప్తుంటే— అంటే నీకే విషయం తెలియదన్నమాట."

"ఏ విషయం?"

"నువ్వు మరో ఆర్నెల్లలో తండ్రివి కాబోతున్నావని"

"ఏమిటి!?"

"సుజాతని నువ్వు సరిగ్గా చూడలేదూ?"

"అబద్ధం!" గట్టిగా అరిచాడు.

"అయ్యో రామా! కొట్టావా ఏం? పూరుకో! నీ అరుపులు వింటే ఎవరైనా వచ్చిపోతారు." విజయ అరిందాలా మందలించింది.

విజయనైవ్వు కోసంగా— వెర్రిగా చూస్తున్న రాజా ముఖంలో గబగబా రంగులు మారినాయి. గిరుక్కున వెనక్కు తిరిగి మెరుపులా పైకి పరుగెత్తాడు




అతను వారి సౌందర్యాన్ని ఆరాధిస్తాడు
వారి [illegible] సౌందర్యవంతులు

[illegible]

హేజలైన్ స్నో

[illegible]

బరోస్ వెల్కం & కంపెనీ (ఇండియా) లిమిటెడ్.



సుజాత గదిలో నించి [illegible] చూస్తూ [illegible] పూర్తిగా [illegible]

"సుజా !" [illegible]

[illegible]

"ఏమిటి ?" అంది.

"ఏమీ—ఏమీ—అంద్రచి [illegible] ?"

ప్రేమ

సుజాత చప్పున ముఖం తిప్పుకుంది.

"చెప్పు." దగ్గరగా వచ్చి [illegible]

[illegible]

[illegible] చూస్తూ [illegible] మనసులో అనేక భావాలు కదలాడినాయి.

సుజాత మౌనంగా [illegible]

[illegible] "పిల్లలు."

అన్నాడు.

"ఏమిటి పిల్లలు ?"

"నాకు పిల్లలు అవసరంలేదు."

సుజాత [illegible]

"[illegible]"

[illegible]

[illegible]

"[illegible]"

"డాక్టర్ దగ్గరికి ?"

[illegible]

[illegible]

[illegible]

[illegible]

* * *

[illegible]

[illegible]

"[illegible]"

[illegible]

[illegible]

"[illegible]"

"[illegible] ?"

"[illegible]"

"[illegible] ?"

"[illegible]"

"[illegible]"

[illegible]

[illegible]

"[illegible]"

[illegible]

"[illegible]"

[illegible]

"[illegible]"

[illegible]



"ప్రేమించిచూడు"లో ఒక దృశ్యం.



"తోడూ-నీడా"లో బేబీ షకీలా, జమున

చిత్రలహరి

శకుంతల

లక్ష్మీ ప్రొడక్షన్స్ వారి "శకుంతల" చిత్రం రెండవ షూటింగ్ షెడ్యూలు అడయార్ గోల్ఫ్ క్లబ్ వద్ద అవుట్ డోర్‌లో ఆరంభించారు. పల్లెవాళ్ల సీను అది. అక్కడ మూడు రోజుల పాటు షూటింగు జరిపారు. ఇందులో రేలంగి, నల్లరామ్మూర్తి, సీతారాం ప్రభృతులు పాల్గొన్నారు. మొదటి షెడ్యూల్‌లో మేనక, విశ్వామిత్రుల వర్క్ పూర్తి చేశారు. కమలాకర కామేశ్వరరావు దర్శకత్వంలో కమనీయంగా రూపొందుతున్న ఈ చిత్రానికి నిర్మాతలు: శ్రీధరరావు, లక్ష్మణ్; సహకార దర్శకుడు: గురుదేవ్. ఈ చిత్రంలోని ప్రధాన భూమికలు యన్.టి.రామారావు, బి. సరోజాదేవి పోషిస్తున్నారు.

బ్రహ్మచారి

శక్తి శ్రీ ఫిలిమ్స్‌వారు "బ్రహ్మచారి" చిత్రం తయారు చేస్తున్నారు. దేవిక, శివాజీగణేశన్, చంద్రబాబు, నాగయ్య, పుష్పలత, అశోకన్, బాలాజీ మొదలయినవారు నటించారు. ఉత్సాహపూరితమైన కథ, రసవత్తరమయిన సంభాషణలు, ఇంపైన సంగీతం ఈ చిత్రంలోని ప్రత్యేకతలు. మాటలు, పాటలు: అనిసెట్టి, సంగీతం: టి. శంకర్, నృత్యాలు: రాజ్ కుమార్, ఎడిటింగ్ కె. సత్యనారాయణ, కెమెరా: తంబు, దర్శకత్వం: కె. శంకర్, నిర్మాత: ఎం. సురేందర్ రెడ్డి.

శ్రీకాకుళ ఆంధ్రమహావిష్ణు కథ

యువరాణి సుజాత మందిరం, అజంతా చిత్రాలతో, చక్కని నగిషీలతో అందంగా అలంకరించబడివున్నది. పాలంలోని పూపాన్పు మీద దిండుకు ఆనుకొని సుజాత మౌనంగా విచారగ్రస్తయై కూచున్నది. తండ్రి విశ్వంభరుడు దీర్ఘంగా ఆలోచిస్తూ అటూ, యిటూ తిరుగుతున్నాడు. అతని మొహంలో వేదనతో కూడిన చింత వ్యక్తమవుతున్నది.

తల్లి సుజాత దగ్గరికి చరచరా వస్తూ "మా అమ్మాయ్, ఇప్పటికైనా నీమనసు మార్చుకుంటావా లేదా?" అంటూ అడిగింది. ఆమె వదనంలో విసుగుదల ద్యోతకమవుతున్నది. సుజాత కళ్లెత్తి తల్లి వేపు నిరాశగా చూసి తిరిగి తల దించుకొన్నది.

విశ్వంభరుడు కుమార్తె వంక చూస్తూ మెల్లగా "చూడమ్మా నువ్వు కన్నవదిలే నే చూడగలిగాను నీవు నాకొకతెవి. భాగ్యాలన్నీ నీకు వస్తాయంటారు. ఇంతకాలం నామాటే వింటూనే వున్నావు." అన్నాడు.

సుజాత చటుక్కున ఇకముందు కూడ అలాగే వుంటాను నాన్నా అన్నది.

"అవునమ్మా, అందుకే యిప్పుడు నాగౌరవం కాపాడు! వైరులతో సంబంధమంటే, నాకిక అవమానం తప్ప మరేమి! అది యీ విశ్వంభరుని హోదాకు అతి హీనం కాదమ్మా, చూడవమ్మా ఇప్పటికైనా

...పవమానపటం సీవు ఆపటు, పరమేశా" అన్నాడు కుమార్వామి తన దారికి తీయుకు వచ్చు ప్రయత్నం చేస్తూ.


సుజాతకు తండ్రి మాటలు రుచించలేదు. "నాన్నా ఎందుకు మీరిలా అంటున్నారు? ..అన్నట్టు దేవుని మీరు గౌరవిస్తూనే వున్నారు."

"గౌరవ మంటే తప్పేం వచ్చింది?" అన్నాడు ఆవేశంగా విష్ణుభుడు.

"నాన్నా! మీనాన్నగారి కోసం మా ప్రేమను చంపు కోమంటారా? అంటున్న అన్నతం(డ్రి మీచేతు అతో మీరే నన్ను చంపెయ్యండి" అంటూ, కన్నీరు మున్నీరుగా విలపిస్తూ, తిండులో మొహం దాచు కున్నది సుజాత.

"అమ్మా, ఏమిటిది?" భార్య కేసి చూస్తూ అడిగాడు. విష్ణుభుడు.

కుమార్తె వ్యవహారం చూసి ఆమె అసలే మండి పడుతున్నది. భర్త ప్రశ్నతో నిప్పులు తొక్కిన



"దేవత"లో పద్మనాభం, గీతాంజలి.



'ఆకాశరామన్న'లో వాణిశ్రీ.

దానివలె "ఏముంది? ఇకనైనా నామాట వినండి. దానినడిగేదేమిటి? ఎవడికో ఒకడికిచ్చి పెళ్లి చేసెయ్యండి!.. మాట్లాడరేం?" అన్నది.

"ఏమిటి మాట్లాడేది? దాని మాట నే భరించలేను. నియ్యిష్టం వచ్చినట్టు చేసుకో!" అంటూ తన మందిరంవేపు నడిచాడు విష్ణుభుడు.

రసవత్తర మయిన యీ సన్నివేశం శ్రీ శంభూ ఫిలిమ్స్ వారి "శ్రీకాకుళ ఆంధ్రమహావిష్ణు కథ" చిత్రంలోనిది. సుజాతగా కుమారి జమున, ఆమె తల్లిగా ఛాయాదేవి, విష్ణుభునిగా యస్. వి. రంగారావు నటించి చక్కని హావభావాలను ప్రకటించారు. వల్లభ దేవునిగా యన్.టి. రామారావు నటిస్తున్నారు. రచన: పింగళి నాగేంద్రరావు, సంగీతం: పెండ్యాల, కెమెరా: రాజగోపాల్, దర్శకత్వం ఎ.కె. శేఖర్. ఆయనా, తోట వెంకటేశ్వరరావు కలిసి యీ చిత్రానికి కళాదర్శకత్వం నెరవుతున్నారు. ఇందులోని సెట్టింగులకు ఉపయోగిస్తున్న కాన్వాస్

...స్టీలోను, ఆర్నమెంట్స్, లోను రిచ్‌నెస్ కనిపిస్తున్నది. భారీ ఎత్తున నిర్మింప బడుతున్న యీ చారిత్రాత్మక జానపద చిత్రానికి నిర్మాత శ్రీ దుగ్గిరాల లక్ష్మీనారాయణ చౌదరి.

పరమానందయ్య శిష్యులు కథ


పరమానందయ్య యింట్లోని హాలు. మధ్యగా ఊగుటుయ్యాల— కాస్త యువతలగా శిష్య వర్గంలో ప్రథముడు నంది. బిందెలోని మున్నుండ చేతులోకి తీసుకొని విచారవదనంతో కూచుని వున్నాడు. లోపల్నుంచి మణి నీళ్ల బిందె తీసుకొచ్చాడు. కైలాసం సాయం పట్టి దానికి కిందికి దించి, నందిని చూస్తూ "ఇంక చచ్చిపోరా!" అన్నాడు దీనంగా.

కైలాసం వేపు వోసారి చూసి బావురుమన్నాడు నంది. కళ్లు తుడుచుకుంటూ మెల్లగా పైకి లేచి మణి చేతిని భృంగు చేతిలో పెట్టి "భృంగీ, మణి గాడంటే నాకెంతో ప్రేమ. వాడు అమాయకుడు. ఏమీ తెలీదు. వాణ్ణి జాగ్రత్తగా చూసుకోండిరా!" అన్నాడు నంది అప్పగింతలు పెడుతూ, వల్లమాలిన దుఃఖంతో.

"అలాగే, అలాగే, నే చూసుకుంటాను!" హామీ యిచ్చాడు భృంగు. ఇహ చచ్చి పోయేందు సిద్ధమవుతూ మున్నుండ నోటి దగ్గర పెట్టుకో బోయాడు నంది.



"సింగపూర్ సి. ఐ. డి."లో ఒక దృశ్యం.



సినీనటి కుమారి వాసంతికి స్వస్థలమైన ఒంగోలు తాలూకా తిమ్మ సముద్రంలో పూర్వవిద్యార్థి సంఘంవారు ఇటీవలనే సన్మానం చేశారు. సన్మాన పత్రాన్ని అందుకొంటున్న కుమారి వాసంతి.

చిత్రలహరి

మణి పలుక్కున అతని చేతిని పట్టుకుంటూ "ఒరే నందీ కొంచెం ఆగరా! పక్క వీధిలో మునసబుగారాయన చచ్చిపోయినప్పుడు తులసి తీర్థం నోట్లో పోశారురా!" అన్నాడు

"తులసి తీర్థం కాదురా, విష్ణుతీర్థం. త్వరగా వెళ్ళి తిండితో తినుకురా! లేకపోతే యింత విషం గొంతు దిగదు, వెళ్ళు!" అన్నాడు మణి.

మణి యింట్లోకి పరుగెత్తాడు— ఈసన్నివేశం శ్రీ దేవి ప్రొడక్షన్స్ వారి "పరమానందయ్య శిష్యులు కథ" చిత్రంలోనిది. శిష్యులుగా పద్మనాభం అల్లు రామలింగయ్య, రాజబాబు, మోదుకూరి సత్యం, రామచంద్రరావు, సారథి నటిస్తున్నారు. రచన: సదాశివ బ్రహ్మం, సంగీతం: ఘంటసాల, కళ: వాలి, కెమెరా: సి.నాగేశ్వరరావు, దర్శకత్వం: పి. పుల్లయ్య, నిర్మాత: తోట సుబ్బారావు.



"ఆడ బ్రతుకు"లో దేవిక, రామారావు.

వాసవీ ఫిలిమ్స్

వాసవి ఫిలిమ్స్ వారి రెండవ చిత్రం షూటింగు జూన్ రెండవ తేదీ నుంచి గోల్డెన్ స్టూడియోలో ఆరంభించారు. నాయికా నాయకులుగా కుమారి రాజశ్రీ, జగ్గయ్య నటిస్తున్నారు. రచన: పాలగుమ్మి పద్మరాజు చేశారు. ఆయన వ్రాసిన రెండు గీతాలను నిన్ననే చివరి భాగంతో రికార్డ్ చేశారు. సంగీత దర్శకులు వేణు. రికార్డ్ చేసినవి రెండూ యుగళ గీతాలు. ఒకటి "అడవిని పుట్టా, అడవిలో పెరిగా, అ ఆ ఇ ఈ లెందుకూ", మరొకటి "నీవు లేని నేను చిరు పేదరాలిని" అనేవి. సాహిత్యం అమరినంత చక్కగా సంగీతం అమరలేదు. పద్మరాజుగారి గీతాల్లో చక్కని భావాలు, యువ హృదయాల ముక్కలా తొంగిచూస్తున్నవి. సంగీతం చాల పేలవంగా వుండి సాహిత్యాన్ని దెబ్బతీసింది. ఇక ముందు చేయబోయే గీతాల కంపోజ్ సంగీత దర్శకుడు వరుసలు పలికించటంలోను, వాద్య గోష్ఠి ఉపయోగించటంలోను శ్రద్ధ, శ్రమ తీసుకోవడం అవసరం... మిగిలిన పాత్రధారులను యింకా ఎన్నిక చేయలేదు. కళ: రాజేంద్ర కుమార్, కెమెరా: వెంకట్ వారణాశి, దర్శకత్వం: జి. రామినీడు నిర్వహిస్తున్నారు. నిర్మాత: వెంకటేశ్వరరావు

రాజశక్తి

రాజ దర్బారులో జగదంబను ఆహా పిశ్శి అనుయాయు ప్రమాణము తీసుకొని నిలబెట్టారు సైనికులు. సింహాసనంలో మహారాజా భక్తులతో

జరిపించటం వున్నాడు. [illegible] ధూర్జటి [illegible] వున్నారు. దుర్గాదాసు నిర్వికారంగా నిలుచుని వున్నాడు. మహారాజా [illegible] దుర్గాదాసు నిర్దోషిని [illegible] అందుకే "మరణ దండన విధిస్తున్నాం" అన్నాడు.

మహారాజా తీర్పుకు [illegible] గుండెలు ఆగి పోయినవి. [illegible] "ప్రభూ, ప్రభూ నాకర్త నిర్దోషి. నాయందు నమ్మండి!" అన్నది యువతి.

మహారాజా ధర్మతేజ [illegible] "జగదంబా, నిండు కొలువులో నీభర్త రాజద్రోహిగా నిరూపింపబడ్డాడు. అతను రాజనీతి ప్రకారం శిక్షార్హుడు" అన్నాడు.

ధూర్జటి అదను చూసి పెట్టి, అతను ముందుకు వచ్చి "ప్రభూ, మీ మాటకు అడ్డు వస్తున్నందుకు



'ప్రేమించిచూడు'లో కాంచన.

క్షమించాలి. దుర్గాదాసు [illegible] కాలేదు. [illegible] శిక్ష [illegible] కోరుతున్నాను. యావజ్జీవ కారాగారం విధించమంటాను." మెల్లగా చెప్పాడు.

ధూర్జటి ప్రయత్నం తెలుసుకోలేని రాజు "ధూర్జటీ, నీదెంతటి దయార్ద్ర హృదయం... సరే, నీకోర్కెను మన్నించి మరణ దండనను, యావజ్జీవ కారాగార శిక్షగా మారుస్తున్నాం! [illegible] రాజ్యం నుండి బహిష్కరిస్తున్నాం!" దుర్గాదాసును చేరిస్తూ చూపుతూ.

ఈ సన్నివేశం శివశక్తి మూవీస్ వారి "రాజభక్తి" చిత్రం లోనిది. ధర్మతేజగా ధూళిపాళ, ధూర్జటిగా నాగభూషణం, జగదంబగా ఉదయలక్ష్మి, దుర్గాదాసుగా పి. వి. సుబ్బారావు (జా) చిన్నప్రతాప్‌గా మాస్టర్ శంకర్ పాల్గొన్నారు. యువదర్శకుడు శ్రీ యస్. ఆర్. పుట్టన్న కర్మ దర్శకత్వంలో [illegible]

చిత్ర నిర్మాణం [illegible] స్టూడియోలో [illegible] [illegible] శ్రీ డి. వి. నారాయణ.

శ్రీకృష్ణపాండవీయం

ఇటీవల [illegible] స్టూడియోలో శ్రీయన్. టి. రామారావుపై [illegible]

"[illegible] హిందీయగా" చిత్రం గురించి [illegible] చెప్పారు.

—మోహన్ సర్కార్ ★

వార్తలు - విశేషాలు

'క్లియోపాత్రాకు' మద్రాసులో నాలుగున్నర లక్షలు

మద్రాసులోని 70 యం. యం. థియేటరులో ప్రదర్శింప బడుతున్న ట్వెంటియత్ సెంచరీ ఫాక్స్ వారి 'క్లియో పాట్రా' చిత్రం జూనె 4వతేదీతో 25వ వారంలో ప్రవేశించింది మద్రాసు నగరంలో కొత్తగా ప్రారంభమయిన యీథియేటర్కు తొలి చిత్రమైన'క్లియో పాట్రా' ఇంతటి ప్రజాదరణను పొందటం విశేషం.

23 వారాల్లో యీ చిత్రం ద్వారా వసూలైన డబ్బు వివరాలను 'సెఫైర్' వారు మొన్ననే పత్రికలకు విడుదల చేశారు. మూడు లక్షల మంది ప్రేక్షకులు 23వారాల్లో యీ చిత్రాన్ని చూడగా, నాలుగున్నర లక్షల రూపాయలకు పైగా డబ్బు వసూలయింది. ప్రతి వారం సరాసరిన షుమారు ఇరవై వేల రూపాయలు వసూలు అయ్యాయి.

దీని తరువాతి చిత్రం 'సౌత్ పెసిఫిక్', ఏతేది నుంచి ప్రదర్శించేది యింకా నిర్ణయించలేదు.



కాకినాడ ఎమెచూర్ నాటక సంఘాలన్నీ కలిసి "లేవమనసులు" చిత్రం దర్శకుడు శ్రీ ఆదుర్తి, నిర్మాత శ్రీ సుందరం, నటీనటులను ఇటీవలనే స్థానిక సూర్యకళామందిరంలో సన్మానించారు. శ్రీ ఆదుర్తి సమాధానం చెపుతున్న దృశ్యం ఇది.

పాలకొల్లులో నాటకపోటీలు

మహాత్మా మైత్రి బృదం (పాలకొల్లు)1961 లో గాంధీ తత్వ ప్రచారానికీ, లలిత కళలని ప్రోత్స హించటానికీ స్థాపించ బడింది. ప్రతి ఏటా గాంధీ జయంతికి రెండు రోజుల పాటు ఉత్సవాలు జరుగుతాయి. మొదటి రెండు సంవత్సరాల పోటీల్లో 24, నాటికలు [illegible] సంవత్సరంలో 14నాటకాలు ప్రదర్శింపబడ్డయి. ప్రత్యేక నాటికకు ఏడు సమాజాలవారు పాల్గొన్నారు.

అక్టోబర్ 2నుంచి 7వరకూ వరకూ జరిగే నాటక పోటీలకు దరఖాస్తు ఫారములు 15-7-65 లోగాచేరాలి. ప్రవేశరుసుమురు 10/-లు ఫారములకు, నిబంధనలకు మహాత్మా మైత్రి బృందం, పాలకొల్లుకు వ్రాయాలి.

ఫిలింజర్నలిస్టులకొత్తకార్యవర్గం

ఇటీవల జరిగిన ఆంధ్రా ఫిలిం జర్నలిస్ట్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో 1965—66 కి యీ క్రింది వారు ఎన్నికైనారు. అధ్యక్షుడుః శ్రీ ఇంటూరి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుడుః శ్రీ జి వి జి. కృష్ణ, కార్యదర్శిః శ్రీగాలిబ్, కోశాధికారిః శ్రీ పి వి రమణమూర్తి. శ్రీయుతులు జి వి. రామారావు, బి యస్ భూషణ్, బొమ్మకంటిసుబ్బారావు, గోటేటి శ్రీరామారావు, వి. కుటుంబరావు, శ్రీకృష్ణ, మైత్రిశ్రీలు కార్యనిర్వాహకవర్గ సభ్యులుగా ఎన్నికైనారు.

రాష్ట్రపతి సమక్షంలో కూచిపూడి నృత్యాలు

సంపత్కుమార్ నృత్యబృందం (విజయనగరం) వారు యిటీవల న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవనంలో కూచిపూడి నృత్య ప్రదర్శన నిచ్చారు. శ్రీ రాధాకృష్ణన్తో బాటు తదితర బంధువులు, భవనంలోని ఉన్నతోద్యోగులు హాజరైనారు బృందం కార్యదర్శి శ్రీ గురుజాడ సత్యనారాయణ మూర్తి స్వాగత వచనాలు పలికారు. కుమారి సుశీల, అన్నపూర్ణలు 'పూజ', 'మధురానగరిలో' నృత్యాలు, కుమారి శ్యామల, మహాలక్ష్మిలు. 'జతిస్వరం', కుమారి సుశీల తారంగం, దర్శకుడు సంపత్కుమార్ 'జావలి'కుమారి అన్నపూర్ణ శ్రీయుతులుభాస్కరరావు,అప్పారావులు'కొప్పులంబాడీ' నృత్యాలు ప్రదర్శించి రాష్ట్రపతి అభినందనలను పొందారు. దర్శకుడు రాష్ట్రపతిని పూల మాలా అలంకృతులనుచేసి, కళాకారులను పరిచయం చేశారు. అనంతరం రాష్ట్రపతి యీ బృందానికి రు.500/-లు బహూకరించారు.

ఆంధ్రబాలానంద సంఘం అధ్వర్యాన మద్రాసులో పాఠశాల

మద్రాసులో త్యాగరాయనగర్లోని బర్కిట్ రోడ్ (డోర్ నెం 8) లో చిన్న పిల్ల లందరికి పనికి వచ్చే మాంటెసోరి పాఠశాలను ప్రారంభించటానికి ఆంధ్రబాలానంద సంఘం నిశ్చయించింది. జూనె 14 నుంచి తరగతులు ప్రారంభం అవుతాయనీ, ఇంగ్లీషులోనే బోధన జరుగుతుందనీ, ఉపాధ్యక్షులు శ్రీ డి జి. శర్మ తెలియచేస్తున్నారు. ఇతర వివరాలు 20, రామనాథన్ స్ట్రీట్లో తెలిసికోవచ్చును.



న్యూఢిల్లీలో రాష్ట్రపతి భవనంలో "తరంగం" కూచిపూడి నృత్యప్రదర్శనం ఇచ్చిన నర్తకి కుమారి సుశీల (విజయనగరం)

వార్తలు-విశేషాలు

ఢిల్లీలో నాగయ్యకు సన్మానం

పద్మశ్రీ బిరుదును గ్రహించటానికి ఢిల్లీ విచ్చేసిన శ్రీ వి. నాగయ్యగార్కి దక్షిణ భారత నటీనటి సమాఖ్య వారు యిటీవల న్యూఢిల్లీలో సన్మానం జరిపారు. శ్రీమతి అన్నపూర్ణా మూర్తి ప్రార్థనాగీతంతో సభ ఆరంభమైంది. శ్రీదామోదరం సంజీవయ్య యీసభకు అధ్యక్షత వహించారు.

సమాఖ్య అధ్యక్షురాలు శ్రీమతి టి. వేదకూరి తమ స్వాగతోపన్యాసంలో నాగయ్యగారి త్యాగ నిరతిని, నటనాచాతుర్యాన్ని గురించి చెప్పారు. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం అధ్యాపకులు శ్రీఎం. ఎస్. ప్రకాశరావు, శ్రీకందుకూరి ఈశ్వర దత్తు ప్రసంగించారు. కార్యదర్శి శ్రీజి వి సుబ్రహ్మణ్యం నాగయ్య గారికి సన్మాన పత్రం సమర్పించారు. శ్రీసంజీవయ్య ప్రసంగిస్తూ శ్రీనాగయ్య ఆంధ్ర చలన చిత్రరంగానికి పునాదివేసిన, మహా నటుల తరానికి చెందిన బహుముఖ ప్రజ్ఞాశాలియనీ, నటశేఖరుడనీ ప్రస్తుతించారు. నాగయ్యగారు, కళారంగంలో లక్ష్యసిద్ధి, పట్టుదల గల కళాకారు లందరినీ ప్రభుత్వం ప్రోత్సహించాలని కోరారు. సమాఖ్య తరపున నాగయ్య గారికి కాశ్మీరు శాలువా బహూకరింపబడింది. అనంతరం కార్యదర్శి వందన సమర్పణతో కార్యక్రమం జయప్రదంగా ముగిసింది.

ఎవరెస్టు...

7 వ పేజీ తరువాయి

అక్కడ కొన్ని రోజులు గడిపి ఆవాతావరణానికి అలవాటుపడిన తర్వాత బౌద్ధలామాల ఆశీర్వాదంతో తమ లక్ష్యసాధనకు బయలుదేరారు మార్చి 22న ఖుంబు హిమపాతం చేరుకొని, 17,800 అడుగుల ఎత్తున బేస్ క్యాంప్ ఏర్పరచుకొన్నారు. తర్వాత అక్కడక్కడ మజిలీలు నిర్మించుకుంటూ ఏప్రిల్ 16 నాటికి సౌత్ కోల్ (26,200') చేరుకున్నారు. ఇక్కడ ప్రకృతి ప్రతిఘటించింది. వారి అంచనా ప్రకారం మే 1 వ తేదినాటికి వారి మొదటి జట్టు శిఖరాగ్రంమీద ఉండాలి. కాని వాతావరణం సరిగా లేనందువలన బేస్ క్యాంప్‌కు తిరిగి రావలసి వచ్చింది.

ద్విగుణీకృతోత్సాహంతో మే 15 న బయలుదేరిన వీరు మే 17 న 27,930 అడుగుల ఎత్తున తమ ఆరవ (చివరి) మజిలీని ఏర్పరచుకొన్నారు మే 20 తేది కెప్టెన్ ఎ. ఎస్. ఛీమా, నవాంగ్ గోంబు లిద్దరూ 4 గంటల కఠిన పరిశ్రమ తర్వాత శిఖరాగ్రానికి చేరుకోగలిగారు. ఇదే భారతీయుల ప్రథమ విజయం.

మొదటిజట్టు పొందిన విజయంతో ప్రేరేపితులై సోనామ్‌గ్యాట్సో, సోనామ్ వాంగ్యాల్‌ల రెండవ జట్టు మే 22 న శిఖరాన్నధిరోహించింది.

సి. పి. వోహ్రా, అంగ్‌కామిలతో బయలుదేరిన జట్టు మే 24 న మూడవ విజయాన్ని సాధించి, భారతదేశం అమెరికాతో సరితూగేలా చేసింది.

అంతటితో ఆగకుండా కెప్టెన్ హెచ్ ఎస్. అహ్లూవాలియా, హెచ్. సి. ఎస్. ర్యావత్, సర్దార్ ఫూదోర్జీల నాల్గవ జట్టు మే 29 న నాల్గవ విజయాన్ని సాధించి ప్రపంచ రికార్డును అధిగమించింది.

డి. ఎన్. ★



నైజాం: ఉషా ఫిలిమ్స్, సికింద్రాబాద్: మైసూరు: శారదా మూవీస్, బెంగుళూరు: శాస్త్రి & ఒరిస్సా సరస్వతి పిక్చర్స్, బరంపురం.

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press; 6&7 Thambuchetty Street
Madras-1. Phone: 29766 & 23713. Chief Editor S. Sambhu Prasad.

Regd. No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA.

